RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 297 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, జనవరి, 31, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్..

**హైదరాబాద్, జనవరి,30, తెలంగాణ పత్రిక :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరికి బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో కీలక నిందితు లుగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయంతెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయ డంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు పాత్ర ఉ ందని దర్యాప్తు అధికారులు నిర్ధారిం చారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరిం చింది. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు ఇద్దరు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉ న్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు.

## నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్

- ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ
- విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత..



న్యూఢిల్లీ,జనవరి30: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయసభల ను ఉద్దే శించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తా రు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడ తారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృ త్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్ర మంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజర య్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలప క్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురా నున్నట్లు కేంద్రం తెలి పింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టను న్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పా టుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించిం ది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది.

## కుంభమేళాలలో పలు మార్పులకు శ్రీకారం..

### మరింత పకడ్బందీగా భద్రతా చర్యలు



ప్రయాగరాజ్,జనవరి30 : ప్రపంచం లో అతిపెద్ద మత సంస్కృతి పండుగ అయిన మహా కుంభమేళా 2025 ఉ త్సవం ఈసారి కీలక మార్పులతో జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న ఈ మహా కుంభమేళాలో భక్తుల రద్దీ, రవాణా వ్యవస్థ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో యూపి ప్రభుత్వం మరింత పక్కాగా ఏర్పాట్లు చేసింది. అందుకు అనుగుణంగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఇవి ఉ త్సవం సక్రమంగా నిర్వహించేందుకు తోడ్పడనున్నాయి. ఈ మార్పులు భక్తులు సురక్షితంగా ఆయా ప్రాంతాలను చేరుకోవడానికి సహాయపడతా యి. ఈ మహా కుంభమేళాలో మున్ముందు మళ్లీ విషాదాలు జరక్కుండా ఇలాంటి కీలక మార్పులు తీసుకున్నారు.

## విద్యార్థి వీసాలపై ట్రంప్ దృష్టి

- గడువు ముగిసిన వారి జాబితా సిద్ధం
- 7వేలమంది భారతీయ విద్యార్థులు ఉన్నట్లు గుర్తింపు



వాషింగ్టన్,జనవరి30 : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తాడో తెలియడం లేదు. ఒక్కో నిర్ణయంతో బాధితులు వణుకుతున్నారు. తాజాగా విద్యార్థి వీసాల గడువు ముగిసినా అమెరికాలోనే అక్రమంగా ఉంటున్నవారిపై ఇప్పుడా దేశం దృష్టిపెట్టింది. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది. ఈసం దర్భంగా చట్టసభ సభ్యులు పలు సూచనలు చేశారు. 2023లో వీసా గడువు ముగిసినా.. 7,000 మంది భారతీయ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు చాలాకాలం అమెరికాలోనే ఉ ండిపోయారని సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్‌కు చెందిన జెస్సికా ఎం.వాఘన్ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కనీసం 32 దేశాలకు చెందిన విద్యార్థులు, స్టూడెంట్ ఎక్స్ఛేంజి విజిటర్లలో 20శాతానికి పైగా వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని పేర్కొన్నారు. ఎఫ్, ఎం కేటగిరీల్లో వీసాలు పొందినవారే అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అమెరికా స్కూల్స్, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకొనేందుకు ఎఫ్-1 వీసాలు జారీ చేస్తారు. దీంతోపాటు సెమినార్లు, భాషపై శిక్షణలకు కూడా వాడతారు. ఇక ఎం-1 వీసాలను వృత్తివిద్యా కోర్సులు, నాన్ అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్‌లకు వాడుతుంటారు.

## గులాబీ బ్యాక్ స్టెప్ ఎందుకో..?



హైదరాబాద్, జనవరి,30, తెలంగాణ పత్రిక : ఉద్యమకాలం నుంచి? నేటిదాకా, ఎన్నికలేవైనా, ఉప ఎన్నిక ఏదైనా.. పోటీకి సై అంటూ దూకుడుగా ముందుకొచ్చే గులాబీ పార్టీ.. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత.. ధోరణి మార్చేసినట్టు కనిపిస్తోంది. ఆచితూచి అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే తీవ్రస్థాయిలో పోరాటం చేస్తూ.. మరోసారి శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్న బీఆర్ఎస్ పెద్దలు.. త్వరలో జరగునన్న ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో మాత్రం.. ఎటూ తేల్చలేకపోతున్నారు. ఏ ఎన్నికలైనా సవాల్‌గా తీసుకుని పోరాడే తెలంగాణ భవన్ ఉరఫ్ బీఆర్ఎస్ భవన్.. కీలకమైన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదలైనా కామ్‌గానే ఉంది. పోటీకి దూరమన్న ట్టుగా పార్టీ శ్రేణులకు సంకేతాలు పంపుతోంది.ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై ఇప్పటికే ప్రధాన పార్టీలు దృష్టి పెట్టాయి. అయితే, మొన్నటిదాకా రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఅర్ఎస్ మాత్రం ఈ ఎన్నికలకి దూరంగా ఉండే అవకాశా లు కనబడుతున్నాయి.

## పూణెలో జడలు విప్పలుతున్న అంతుచిక్కని వ్యాధి!

### వాంతులు విరేచనాలతో పెరుగుతున్న రోగుల సంఖ్య - ఆస్పత్రలకు క్యూ కడుతున్న జనాలు

పుణె: పూణెలో అంతుచిక్కని వ్యాధి రోజురోజుకీ జడలు విప్పుకుని వికృతంగా మారుతుంది. వాంతులు, విరుచనాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న రోగులు క్రమంగా పక్షవాతం బారీన పడుతున్నారు. అయితే ఈ వ్యాధి ఎటునుంచి వ్యాపిస్తుందో ఇంత వరకు అధికారులు గుర్తించలేకపోయారు. దీంతో ఇప్పుడు సర్వత్రా ఆందోళన నెలకొంది. కొందరు నీటి ద్వారా అని చెబితే.. మరికొందరు పచ్చి మాంసం ద్వారా అని చెబుతున్నారు.. ఏడాది జనవరి మధ్యలో పూణేలోని కిర్కత్‌వాడి ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల మహిళ పక్షవాతానికి గురై పూణెలోని హాస్పిటల్‌లో చేరింది. పూణేలోని సిన్హాగడ్ రోడ్‌కు సమీపంలోని వారి టౌన్‌షిప్‌లో వారం రోజుల క్రితం డయేరియాతో బాధపడుతున్న మహిళ ఉన్నట్లుండి నడుం కింది భాగంలో తిమ్మిరి, చివరికి పక్షవాతానికి గురైనట్లు బాధిత మహిళ భర్త వైద్యులకు తెలిపాడు. ఆ తర్వాత టౌన్‌షిప్‌లోని మరో ముగ్గురు ఇదే లక్షణాలతో ఆసుపత్రిలో చేరారు. ఈ నలుగురు రోగులకు ఉఃు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొదటి రోగి మల నమూనా పరీక్షలో క్యాంపిలోబాక్టర్ జెజుని అనే వ్యాధికారక బ్యాక్టీరియాను వైద్యులు గుర్తించారు. క్యాంపిలోబాక్టర్ జెజుని అనేది కలుషితమైన నీరు, పచ్చి పాలు, కలుషితమైన మాంసం ద్వారా వ్యాపించే బ్యాక్టీరియా. జనవరి నెలారంభం నుంచి ఇదే నగరంలో 110 గులియన్–బారే సింద్రోమ్ అనుమానిత కేసులు నమోదయ్యాయి. పూణేకు చెందిన రోగి సోలాపూర్‌లో సింద్రోమ్‌కు చికిత్స పొందుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా ఆదివారం మరణించాడు. పూణేలో మరో 13 మంది రోగులు వెంటిలేటర్ సపోర్టుతో చికిత్స పొందుతున్నారు. మొత్తం రోగులలో 20 తొమ్మిదేళ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలు కూడా ఉ న్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ద్వారా స్టూల్ శాంపిల్స్‌ను పరీక్షించిన 44 మంది రోగులలో, ఐదుగురికి క్యాంపిలోబాక్టర్ జెజుని ఇన్‌ఫెక్షన్లు ఉండగా, 14 మందికి నోరోవైరస్ ఉ న్నట్లు కనుగొన్నారు. నోరోవైరస్ ఒక వ్యక్తి నుంచి మరొకరికి ప్రత్యక్షంగా తాకడం, గాలి ద్వారా వ్యాపిస్తుంది. రెండు వ్యాధికారకాలు జ్వరం, కడుపు నొప్పి, విరేచనాలు కలిగిస్తాయి. రెండు మూడు రోజుల తర్వాత ఈ లక్షణాలు తగ్గుతాయి. ఆ తర్వాత మూడు రోజులు లక్షణరహితంగా ఉంటారు. ఇది క్రమంగా తిమ్మిరిగా మారి పక్షవాతానికి దారి జీబీఎస్ వ్యాధిగా అభివృద్ధి చెందుతుందని.. ఇన్‌ఫెక్షియస్ వ్యాధుల నిపుణుడు డాక్టర్ అమిత్ ద్రావిడ్ తెలిపారు. సింద్రోమ్‌లో రోగుల రోగనిరోధక వ్యవస్థ, నరాల కణాలపై దాడి చేస్తుంది.

## భక్తి శ్రద్ధలతో మొదలైన లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

### - స్వామి వారికి తొలిరోజు కలశ పూజలు





జడ్చర్ల : మండలంలోని గంగాపురం లో వెలిసిన కలియుగ దైవం శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి భ్రమహెూత్సవాల గురువారం ఘనంగా మొదలయ్యాయి. దాదాపు పది రోజుల పాటు ఎంతో ఘనంగా జరిగే ఈ ఉస్తావాలలలో భాగంగా స్వామివారికి 108 కలశముల తో స్వామివారికి అభిషేకం చేశారు. స్వామి వారి జాతరలో ముఖ్యగట్టలు అయిన తిరుకల్యాణం వచ్చేనెల 2వ తేదీ పుష్ప రథం 3వ తేదీ నిర్వహించనున్నట్లు ఆలయ పాలక మండలి సభ్యులు జనార్ధన్ రెడ్డి తెలిపారు.
ఇక 4వ తేదీ అతి ముఖ్యమైన ఘట్టం రథోత్సవం రాత్రి 9గంటలకు నిర్వహించ నున్నామని 5వ తేదీ రైతులు భక్తులు ఎంతో సంతోషంగా జరుపుకునే శకతోస్థవం జరుపబడునని అన్నారు. స్వామి వారి జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో దీప్తి రెడ్డి పాలక మండలి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి. మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్. బూరుగుల శేఖర్. మల్లికార్జున్ యాదవ్ కుంభ జంగయ్య. విశ్వంగుప్తా. బి భీమస్వామి. నారాయణ రెడ్డి. చెన్నయ్య యాదవ్. రామచంద్ర యాదవ్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్షన్ కోడ్ అమలు రాజకీయ పార్టీల దిమ్మలకు విగ్రహాలకు ముసుకులు



వెంకటాపురం తెలంగాణ పత్రిక) జనవరి. 30: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమలు గురువారం రాజకీయ పార్టీల దిమ్మలకు. రాజకీయ నేతల విగ్రహాలకు రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు జెండాలు తొలగించి ఎలక్షన్ కోడ్ నిబంధనలను అమలు చేశారు ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యదర్శి. గగ్గూరి ప్రవీణ్,ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది వేపశెట్టి సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహంతో పాటు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న ఇంద్ర గాంధీ విగ్రహానికి ముసుగులు కట్టారు అలాగే బస్టాండ్ ఎదురుగా ఉన్న సిపిఎం పార్టీ దిమ్మకు సైతం ముసుగులు కట్టి పార్టీల ఫ్లెక్సీలు తొలగించారు ఉమ్మడి నల్లగొండ ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి వరంగల్ జిల్లాలో శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా కార్యక్రమంలో ఉన్నంత అధికారులు అంశంపై అమలు చేశారు ప్రదర్శనలు ఎలక్షన్ కమిషన్ నిబంధనలు అమలు చేసేందుకు అధికారులు ముందుగానే ఆయా రాజకీయ పార్టీల నేతలకు సమాచారం ఇచ్చారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన




తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 30)రోడ్డు భద్రతా మాసంలో భాగంగా, మునిపల్లి మండలం బుదేరా లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్ (టీఎస్డబ్ల్యూఆర్ఇఐఎస్ ) కళాశాలలో భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రమాద కారణాలు ముఖ్యమైన రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యత మరియు రోడ్డు భద్రతా హ్యాకథాన్‌లో నమోదు రిజిస్టర్ చేసుకోవడం గురించి జహీరాబాద్ మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ సంగం నరేష్ గారు డెక్కన్ టోల్ ప్లాజా సేఫ్టీ మేనేజర్ నాగరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ మాధవి గారు వారి సిబ్బంది మరియు డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ ఎంపీటీసీ సభ్యుడిని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ జనవరి 30 2025 (తెలంగాణ పత్రిక): మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యుడు ఆరే రాజేందర్ తండ్రి ఇటీవల మృతి చెందగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు రాజేందర్ ను పరామర్శించారు . అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తోట సంతోష్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందగా సంతోష్ ను పరామర్శించారు. అనంతరం మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన మార్కొండ లింగన్న ఇటీవల మరణించగా లింగన్న కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, గందల శివప్రసాద్,నత్తి రమేష్ యదులాపురం మాదం గంగాధర్ గాజుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజాసేవలో నిరంతరం అందుబాటులో ఉంటాను -మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో:బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని శ్రీ మారుతి నగర్, వసంత్ విహార్ ఫేజ్-1, 2, శ్రీకృష్ణ కాలనీ, శ్రీ నిలయం కాలనీ, జనప్రియ కాలనీ ప్రాంతాల మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలియజేశారు.బాలాపూర్ వార్డ్ మెంబర్, బాలాపూర్ సర్పంచిగా, ఆపై 28వ డివిజన్ కార్పొరేటర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన, గత ఐదేళ్లుగా ప్రజాసేవలో తన పాత్రను గుర్తుచేసుకుంటూ, తనను ఈ పదవులకు ఎన్నుకున్న ప్రజలందరికీ, ఓటరు మహాశయులకు, మిత్రులకు, యువకులకు, రాజకీయ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారుమాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి మద్దతుకు ప్రత్యేకంగా, మేయర్ పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, మున్సిపల్ కమిషనర్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలతో ఎప్పుడూ పాటు ఉంటానని, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 28వ డివిజన్‌లో తన సేవలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులోనూ ప్రజా సేవలో నిబద్ధతతో కొనసాగుతానని హామీ ఇచ్చారు.



# శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి

కొత్తగూడెం ఆర్సి జనవరి 30 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల పరిధిలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ భద్రాద్రి కొత్తగూడెం వారు కుష్టు వ్యాధి నిర్మూలన ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వైద్య బృందం, పంచాయతీ సెక్రటరీ సంజీవిని గ్రామ పెద్దలు పాల్గొని మహాత్మ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి మెడికల్ సూపర్వైజర్ చిట్టెమ్మ మాట్లాడుతూ కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదని అలాంటి వారు ఎవరైనా ఉంటే చిన్నచూపు చూడవద్దని మీలో ఎవరి ఒంటిపైన తెల్ల మచ్చలు, దద్దుర్లు వచ్చినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని అశ్రద్ధ చేయవద్దని కుష్టి వ్యాధి నిర్మూలనకు గాంధీ గారు ఎంతో కృషి చేశారని అలాంటి వారిని హక్కును చేర్చుకొని వారికి దగ్గరుండి వైద్య సేవలు అందించి వ్యాధి నిర్మూలనకు చాలా కృషి చేశారని మాట్లాడుతూ మీలో ఎవరికైనా అలాంటి మచ్చలు ఉంటే మొహమాట పడకుండా భయపడకుండా వైద్యలను సంప్రదించగలరని తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా గ్రామ సెక్రటరీ సంజీవిని మాట్లాడుతూ మహాత్మా గాంధీ 1948లో నాదురామ్ గాడ్సే చేత హత్య చేయబడిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి జనవరి 30, బాపు అని పిలుచుకునే మహాత్మా గాంధీ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు అతను వివిధ శాంతియుత ఉద్యమాల ద్వారా అహింస ఉద్యమాల శక్తిని ప్రదర్శించారు జీవహింస చేయరాదని, ఒక చెంప కొడితే రెండో



చెంప చూయించమని ఓర్పు, సహనం మనం పాటిస్తే సమస్యలు వాటంతట అవే పరిష్కరించ బడతాయని తెలియజేస్తూ ఈరోజు 30.1.25 ఉదయం కరెక్ట్ గా 11 గంటల సమయానికి రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ అలాగే కుష్టు వ్యాధి నిర్మూలనకు సహకరిస్తామని, ఈ విషయాలను మరికొంతమందికి తెలియచేస్తామని, కుష్టివ్యాధి బారిన పడిన వారిని మాలో మనిషిగా చూసుకుంటామని వారిని బాధ పెట్టమని, గాంధీ గారి అడుగుజాడల్లో నడుస్తామని ప్రమాణం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో వైద్య బృందం నుండి సూపర్వైజర్ చిట్టమ్మ, %మీనా% లత జ్ఞానేశ్వరి ,స్టాఫ్ నర్స్ మౌనిక, ఆశ వర్కర్ దేవి, మరియు గ్రామ పంచాయతీ సెక్రటరీ సంజీవిని, మాజీ సర్పంచ్ కిషన్, మాజీ కో ఆప్షన్ కరిష రత్నకుమారి, మాజీ వార్డ్ నెంబర్ శాంతి, ధర్మ, అంబే ద్కర్, రామ స్వామి, కోటయ్య, లక్ష్మమ్మ, బుజ్జమ్మ, సునీత,మీనాక్షి, రాజమణి, మంగమ్మ, రజిత, బయమ్మ, తదితరులు పాల్గొన్నారు

## నాకు న్యాయం చేయండి

# ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు

### జీతం అడిగితే పని నుండి తొలగించారు:బాధితురాలు శివమాల

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 30 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఒక నిరుపేద కుటుంబీకురాలు శివమాల మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సురక్ష, ఏజెన్సీ ద్వారా 18 నెలలుగా పనిచేస్తుంది ఆమె భర్త మరణించాడు ఈమెకు ఇద్దరు ఆడపిల్లలు వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో 2023 జూన్ లో సురక్ష ఏజెన్సీ నుండి స్వీపర్గా, కేజీ టు పీజీ ఆవరణలో ఉన్న గ్రంథాలయంలో పనిచేస్తుంది. ఆమెకు 18 నెలలుగా జీతం రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ఇట్టి విషయంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఎంక్వైరీ చేయించి న్యాయం చేస్తానని చెప్పాగా నాలుగైదు రోజుల తర్వాత గ్రంథాలయం సంబంధించిన అధికారి వచ్చి, పనికి మీరు వద్దని, గంభీరావుపేట గ్రంథాలయం గులాంనబి చెప్పారు, ఎందుకు అనగా, కలెక్టర్ ఫిర్యాదు చేశారట, మాకు అధికారి చెప్పాడు అని చెప్పాడు ఫిర్యాదు చేసిన తనను సంప్రదించకుండానే, వీరు గ్రంథాలయంలో పనిచేయటం లేదని, నివేదిక సమర్పించారు. ఇట్టి విషయాన్ని శివమల ఇదెక్కడి న్యాయం అంటూ నేను 18 నెలలుగా పనిచేస్తున్నట్టు, కేజీ టు పీజీ ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు పుటే జి చూడమని, అక్కడ పని చేస్తున్నటువంటి, వాచ్మెన్ కృష్ణ మహేందర్ , మిను, ఉదయం వాకింగ్ కు వచ్చే ప్రతి ఒక్క వాళ్ళని అడగమని కలెక్టర్ కు చెప్పాను. 18 నెలలుగా అందరూ పనిచేస్తుంటే మేము చేయటం లేదని ఎలా నివేదిక సమర్పిస్తారు



అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మరి అందులో ఎవరు ఏం పని చేస్తున్నారు. వాళ్లకు ఇష్టం వచ్చినట్టు గ్రంథాలయ నిర్వాహకులు ఫిర్యాదు దారులని, సంప్రదించకుండా, గంథాల నిర్వాహకులు వాళ్ళకి ఇష్టం వచ్చినట్టు నివేదిక సమర్పించారు వారికి డబ్బులు ఎవరు ఇస్తున్నారు. నాకు తెలియదు. నేను మాత్రం అందులో పని చేశాను. నాకు డబ్బులు ఇవ్వండి అంటూ, కలెక్టర్ ను ప్రజావాణిలో బోరున విలపించింది. నా కుటుంబం నిరుపేద కుటుంబం నాకు న్యాయం చేయమంటూ ఇకనైనా నిజం తెలుసుకొని నాకు న్యాయం చేయగలరని, నాకు ఇద్దరు కూతుళ్లు నా భర్త చనిపోయాడు. నాకు తగిన న్యాయం చేయాలని, వేడుకుంటుంది.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి, నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 30: తెలంగాణలోని అమాయక ప్రజలను 420 బూటకపు హామీలతో మోసం చేసి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు పూర్తయినందున ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఈ పాలకులకు బుద్ధిని ప్రసాదించు మహాత్మ అంటూ పట్టణ పార్టీ బీఆర్ఎస్ నాయకులు హామీలు అమలు చేయనందుకు ఈరోజు మహాత్మా గాంధీ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,తదనంతరం ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్ధానం చేసి నేడు మాటతప్పారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు,గడిచినా కూడా తెలంగాణ ప్రజలకు అందని 420 హామీలు, ఆరు గ్యారంటీలు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను రైతులను పెన్షన్ దారులను మోసం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.ఈనెల వచ్చే నెల అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజలను మభ్యపెట్టే విధంగా చేస్తున్నాడు నేటికీ 420 రోజులు అయ్యింది కానీ 420 హామీలు అమలు చేయలేదని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం 420 హామీలను ఇవ్వడం లేదనీ ఆ మహనీయుడు మహాత్మా గాంధీ గారికి విన్నపించుకోవడం జరిగింది. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ కి మహాత్మా గాంధీ కలలోకి వచ్చి ఈ 420 హామీలను అమలు చేయమని చెప్పమని, వెంటనే ప్రజలకు అందే విధంగా చేయాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను చేపేట్టేటట్టు సీఎం గారి కి చెప్పాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో.బీఆర్ఎస్ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు,మాజీ మార్కెట్ చైర్మన్ నాగెండ్ల శ్రీధర్,రాపోలు నవీన్ కుమార్,ఇంజమూరి రాజేష్,హుస్సేన్,ఇంజమూరి రాములు,చిట్యాల శ్రీను.జెట్టి వెంకన్న,ఇనపాల పిచ్చిరెడ్డి కాశీనాథ్,కొణతం సత్యనారాయణ రెడ్డి,భరత్,రాంరెడ్డి,వినాయక రావు,బొడ్డుపల్లి సుందరయ్య,శ్రీను నాయక్,శ్రీను,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి, నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

పెబ్బేరు వనపర్తి జిల్లా,జనవరి30 (తెలంగాణ పత్రిక):స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిదని పెబ్బేరు పట్టణ,మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ నాయకులు మార్కెట్ చైర్మన్ ప్రమోదీని రెడ్డి మాట్లాడుతూ... అహింసా మార్గంలో భా రత దేశానికి స్వాతంత్ర్యం సా ధించి పెట్టిన మహనీయులు గాంధీజీ అని ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,యుగం ధర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,రైతు కిసాన్ సెల్ జగదీశ్వర్ రెడ్డి,వెంకట,సత్యనారాయణ, బూరమోని రాములు యాదవ్,మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు,రామన్ గౌడ్,కురు మూర్తి, వెంకటన్న గౌడ్, వినయ్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



గజ్వేల్ ప్రతినిధి, జనవరి 30 (తెలంగాణ పత్రిక):రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ దిశానిర్దేశం చేశారు. మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ ను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గురువారం కలిశారు. గజ్వేల్ పట్టణ బీజేపీ నూతన అధ్యక్షులుగా ఇటీవలే రాష్ట్ర, జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రకటించడం జరిగింది. ఎంపీ ఈటల రాజేందర్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ కలిశారు. అనంతరం మనోహర్ యాదవ్ ను ఎంపీ ఈటల రాజేందర్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, పెద్ద ఎత్తున చేరికలపై దృష్టి పెట్టాలని, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బీజేపీ నాయకులు మాడ్గురి నరసింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మంద వెంకట్ ముదిరాజ్, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుతోనే మందమర్రిలో ఎన్నికలు:ఎమ్మెల్యే వివేక్



మందమర్రి టౌన్ జనవరి 30 (తెలంగాణ పత్రిక):మందమర్రిలో ఎన్నికలు జరగాలంటే హైకోర్టు తీర్పుతోనే సాధ్యమవుతుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు పట్టణంలోని దీపక్ నగర్ లోని అడ్వకేట్ కస్తూరి శ్రీనాథ్ ఇంటి వద్ద మందమర్రి స్థానిక సంస్థల ఎన్నికల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు జేఏసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం తరువాత మందమర్రికి సంబంధించిన పూర్తిస్థాయి షెడ్యూల్ ఏరియా మ్యాప్ ను ఎమ్మెల్యేకు వివరించి మందమర్రిలో ఎన్నికల నిర్వహించాలని జేఏసీ సభ్యులు కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సుప్రీంకోర్టు నిబంధన మేరకు జేఏసీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ కు సంబంధించి మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమా ర్ పూర్తి వివరాలతో హైకోర్ట్ లో జేఏసీ పిటీషన్ కు కౌంటర్ దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. హైకోర్టు తీర్పు వెల్లడించిన తర్వాత మందమర్రిలో ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు గుడికందుల రమేష్ కార్యదర్శి మేసినేని అరుణ్ కుమార్, న్యాయవాది శ్రీనాథ్ చారి, ఉపాధ్యక్షుడు మాయా శ్రీనివాస్ , సభ్యులు రామంచ తిరుపతి,బీమ్ సేన్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు

## రామన్నగూడెం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి. గ్రామ శాఖ అధ్యక్షులుగా జి.మధు



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 30: మండలంలోని రామన్న గూడెం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ని మండల అధ్యక్షులు తూల్ల వెంకన్న అధ్యక్షతన గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా గూడెల్లి మధు, ఉపాధ్యక్షులు మేరుగు మహేష్,చందపాక అనిల్,ప్రధాన కార్యదర్శి చందపాక వీరయ్య, అధికార ప్రతినిధి ఆర్ దేవేందర్, కోశాధికారి సిహెచ్ యాలాద్రి, కార్యదర్శి ఎం చిన్న బిక్షం,ఎం మహేందర్, సాంస్కృతిక సారథిఎం వీరస్వామి, కార్యవర్గ స భ్యులు ఎం వీరన్న,ఎం వీరస్వామి,జి అశోక్,సిహెచ్ రవి, సిహెచ్ బన్నీ బిరాజు, ముఖ్య సలహాదారులు సిహెచ్ ఆటోవెంకన్న,ఎం వెంకటస్వామి లను ఎంపిక చేసుకున్నారు.కార్యక్రమంలో కులసంఘం నాయకులు,కులస్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర దేవస్థానంలో రెండవ నెల స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం ప్రత్యేక పూజలు

కొడిమ్యాల : జనవరి 30. (తెలంగాణ పత్రిక)జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని గోపూజ, తులసి దలాలచే ప్రత్యేక పూజ అర్చన, స్వామి పల్లకి సేవ అనంతరం అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం అర్చకులు నాగరాజు రమేష్, ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో దాతలు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.స్వామివారి అనేక అనేక మంగళశాసనములు.



# సంపాదకీయం

## సిరిసిల్ల జిల్లాలో లావణి పట్టాల "భూ భాగోతం"

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గంలో తంగళ్ళపల్లి మండలంలోని ప్రభుత్వ భూములను స్థానిక బిఆర్ఎస్ శాసనసభ్యుని ముఖ్య అనుచరులు కొందరు ప్రభుత్వ భూమిని అప్పనంగా లావని పట్టాలు పొందినారు. గత అధికార పార్టీ శాసనసభ్యుడు శాసనసభ్యులు మరియు ప్రభుత్వంలో కీలక మంత్రి వ్యవహరించిన నాయకుడి కనుసన్నల్లో మెదిలిన అధికారుల అండదండలతో ఆయన అనుచరులు అక్రమాలకు తెరతీశారు . వీరు లావణ్య పట్టాల పేరు మీద భూమి పొందడమే కాకుండా అట్టి భూములకు రైతుబంధు కూడా తీసుకున్నారు . జిల్లా కలెక్టర్ పోయిన ప్రభుత్వ కాలంలో జరిగిన ప్రభుత్వ భూమి లావాదేవీలను వెలికి తీస్తున్నారు. అంతేగాకుండా అట్టి నాయకుల పైన రెవెన్యూ చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ చర్యలకు స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ అనుచరులు చేసిన అనేక అక్రమాలను వెనుక తీసుకొచ్చారు, అంతేకాకుండా ఒకానొక దశలో కలెక్టర్ సీట్లో.... కూర్చున్నాడని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ను అసభ్యకరంగా తూలనాడాడు. శాసనసభ్యుడి నడవడికకు ప్రతిస్పందనగా జిల్లా కలెక్టర్పై చేసిన ఆరోపణలకు ఇక్కడి ప్రజలు నాయకులు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. విపరీతమైన అహంతో అసహనంతో ఈ విధంగా మాట్లాడడం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది .కేటీఆర్ ప్రవర్తన తీరుతో విలువలకు మంగళం పాడినట్టు అయినది

దాదాపు వెయ్యికోట్ల విలువ కలిగిన భూమిని సిరిసిల్ల నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు శాసనసభ్యుని యొక్క ఆశీస్సులు అండదండలు ఉన్న సన్నిహితులు ప్రభుత్వ భూమిని అక్రమంగా పొందారాని నిపుణులు చెప్తున్నారు.

భూమిని పొందిన లబ్ధిదారుల ఖాతాల్లోకి 10 కోట్ల వరకు రైతుబంధు పేరున ఆర్థిక సహాయం పొందారని సంబంధిత వర్గాల ద్వారా ప్రజలకు తెలుస్తున్నది . రెవెన్యూ అధికారులు ఇట్టి లబ్ధిదారుల నుంచి రైతుబంధు తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నారు .

2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ అధినాయకత్వం భూములపై తన పట్టు బిగించాలని చూసింది . రాష్ట్రం ఏర్పడిన తర్వాత విస్తృతస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో క్యాబినెట్ సమావేశంలో మంత్రులకు తెలంగాణ ప్రజలకు మనం కడుపు కట్టుకొని పనిచేయాలి సేవ చేయాలని ఆ పార్టీ అధినాయకుడు కొన్ని ఇలాంటి వాక్యాలు హితబోధ చేశారని ఆ పార్టీ అధినాయకులు చెప్పుకునేవారు. కానీ తెలంగాణ రాష్ట్ర లోని కుటుంబ సభ్యులు అడ్డగోలుగా వెనకేసుకుంటున్న తీరును గమనించారు., అనంతరం పార్టీలోని మిగతా నాయకులు తమ తమ స్థాయిలో వీలైన మార్గాల నుంచి డబ్బు, భూమి ఎవరికి అందినంత వారు ఆస్తిపాస్తులను సంపాదించడం మొదలు పెట్టారు.. వారిని నమ్మిన బంట్లు కొందరు ఇప్పటికే భూమి కలిగి ఉన్న వారు లావని పట్టాల పొందే భూమిలేని వారుగా పొందారు . రైతుబంధు పథకంలో భాగంగా ఆర్థికంగా అందుకున్న వారు ఉన్నారు.

సిరిసిల్ల నియోజకవర్గం కేంద్రంగా జరిగిన లావని పట్టాల భాగోతంలో ఉన్న స్థానిక శాసనసభ్యుని వర్గానికి చెందిన వారు ముఖ్యులు కొందరు ఇప్పటికే చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నారు . ఇంకా ఈ నియోజకవర్గంలోని వివిధ మండలాలలో జరిగిన ప్రభుత్వ భూమిని కాజే పొందిన నాయకుల చిట్టాను ఒక్కటిటొక్కటిగా రెవెన్యూ అధికారులు వెలుగులోకి తెస్తున్నారు . అందులో ముఖ్యమైన ఘటన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుని పైన, ఆయన భార్య పైన సిరిసిల్ల పట్టణ కేంద్రం యొక్క రగుడు, వెంకటాపూర్ బైపాస్ రోడ్డులోని ప్రైమ్ ప్లేస్ లో ప్రభుత్వ భూమిని లావని పట్టాలు తీసుకున్నారనే సమాచారం ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇట్టి విషయం ఇప్పటికే సామాజిక ప్రింట్ మీడియా మాధ్యమాల ద్వారా విశ్వసనీయంగా బయటకు వచ్చింది.

ఇదిలా ఉండగా రెవెన్యూ చట్టం ప్రకారం భూమి లేని నిరుపేదలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీలకు ప్రభుత్వ భూమి ప్రాధాన్యత క్రమంలో ఇవ్వాలని ఉండగా భూమి ఉన్న వారే ప్రభుత్వ భూమిని లావని పట్టాల పేరుతో పొందారు

ఇప్పటి వరకు సుమారు 240 ఎకరాల లావని పట్టా భూములను పొందిన వారు జిల్లా కలెక్టర్లకు తిరిగి అప్పగించారు.

అయితే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించ వలసిన విషయం ప్రత్యేకంగా ఉంది. లావని పట్టాల సిరిసిల్ల నియోజకవర్గానికి పరిమితమైనదా లేక మిగతా అన్ని జిల్లాలకు అక్రమ భూముల సంతర్పణ పాకిందో సంపూర్ణ సమగ్ర విచారణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. బిఆర్ఎస్ ప్రభుత్వం లోని ముఖ్య నాయకుల యొక్క నియోజకవర్గాలలో ప్రభుత్వంలోని ఉన్నత రెవెన్యూ శాఖ అధికారులు సంబంధిత శాఖ మంత్రి వర్యులు శ్రద్ధ వహించి ఈ దిశగా చర్యలు తీసుకోవాలి ఈ విషయం పైన ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భావించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2014 నుండి 2023 డిసెంబర్ వరకు అక్రమంగా పంపిణీ జరిగిన లావని పట్టాల పైన విచారణ జరిపించాలి.

వివిధ జిల్లాలలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైన తీరుతేన్నులపై సమూలంగా తేల్చాల్సిన అవసరం ఉన్నది అసలైన నిందితుల పైన గట్టి చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టబోయే వివిధ పనుల కోసం ప్రభుత్వ భూములు అందుబాటులో లేకుండా ఉన్నాయి. . ప్రభుత్వ భూములు అర్హులైన పేదలకు పంపిణీ చేయడానికి మరియు ప్రభుత్వ పథకాలకు భూములను కేటాయించాలన్న అందుబాటులో భూమి లేకపోవడం గమనించవలసిన విషయం. ఇట్టి భూములను ఆయా జిల్లా కలెక్టర్లు స్వాధీనం చేసుకోవడమే కాకుండా భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించి తగిన సమాచారం బోర్డులో ఉంచాలి. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా భూమాత నమోదు చేయాల్సిన అవసరం ఉన్నది. ఏం మాత్రం తాత్సారం చేయ కుండా భవిష్యత్తులో ఇటువంటి దందాలు జరగకుండా సంబం ధిత అధికారులపైన నాయకుల మీద చట్టపరమైన కఠిన చర్యలు ప్రజాప్రయోజనాల దృష్ట్యా తీసుకోవాల్సి ఉన్నది.



జూకంటి జగన్నాథం,
కవి ,రచయిత

# గాంధీ వర్ధంతి సందర్భంగా

## ఘన నివాళులర్పించిన ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది

పినపాక ఆర్ సి,, జనవరి 30,,తెలంగాణ పత్రిక :సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ అని ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో మహత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. పినపాక మండల సెక్రెటరీలతో కలిసి మౌనం పాటించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో సూర్యడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప వ్యక్తి గాంధీజీ అన్నారు. భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహెూన్నతుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరని, తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారని,



భారతదేశంపై చెరగని ముద్ర వేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీనివాసరావు, ఆఫీస్ సభార్డినేట్ బాలు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

ఊరుకొండ జనవరి 30 (తెలంగాణ పత్రిక ): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామంలో గురువారం 20 మంది రైతులకు మంజూరైన స్పింక్లర్ పైపులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రైతులపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగేలా చేస్తుంది అన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతు లందరికీ రుణమాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోని అభివృద్ధి చెందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాష మోని రామాం జనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, నాయకులు పాతర్ల తిరుపయ్య,సల్వాది శేఖర్, యూత్ కాంగ్రెస్



మండల అధ్యక్షులు ఆదినారాయణ, ఆర్టికల్చర్ అధికారి మహేశ్వరి, జైన్ కంపెనీ డీలర్ అబ్దుల్ రెహమాన్, నాయకులు ఆఫీస్ బాలకృష్ణ,శ్యామ్, గోరింక నర్సింహ్మా, గంజి యాదయ్య,పాతర్ల చంద్రశేఖర్, బండార్ లాలయ్య,గోరింక శివ, పాతర్ల యాదగిరి, పాతర్ల నర్సింహా,జిడ్డు సహదేవ్, జిడ్డు వెంకటయ్య, జిడ్డు చిన్న జంగయ్య, జిడ్డు కృష్ణయ్య,రమేష్, నర్సింహా, మరియు ముక్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిపాకలోగ్రామంలో. మహిళా సంఘాల నిధులను దుర్వినియోగం చేసిన వి బి కే పై చర్య తీసుకోవాలి

## సభ్యులకుపై అధికారులు వెంటనే న్యాయం చేయాలి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 30:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని. మొగిలిపాక గ్రామంలో మహిళా సంఘులు,నాగలక్ష్మి సంగం, సంతోష్ మాత సంఘం,వారు వి బి కే, నీ నమ్మి, ప్రతి నెల మహిళా సంఘాల నుండి నెలనెలా డబ్బులు వసూలు చేసి బ్యాంకులో డిపాజిట్ చేసేది, ఒకరోజు మేము మహిళా సంఘం సభ్యులము బ్యాంకుకు వెళ్లి తెలుసుకుంటే, ప్రతినెల మీరు వసూలు చేసిన డబ్బులు మా బ్యాంకుకు వచ్చి ఎవరు కట్టలేదని, మీ గ్రామంలో వసూలు చేసిన ఏబీకే ను అడగాలని మహిళా సంఘాల సభ్యులతో చెప్పినారు ,. , మీడియా ద్వారా గ్రామ పెద్దలు మద్దసాని కిరణ్ రెడ్డి, మహిళా సం



ఘాల సభ్యులు మాట్లాడుతూ, దాదాపు 22 లక్షల వరకు దుర్వినియోగం జరిగిందని ,మహిళా సంఘాలకు జరిగిన అన్యాయాన్ని పై అధికారులకు కంప్లైంట్ ఇచ్చినమని, న్యాయం చేయాలని లేనిపక్షంలో కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లి అక్కడ నిరసన తెలుపుతామని, పై అధికారులు స్పందించాలని, కోరినారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యురాలు, సునీత, ఉపేంద్ర,వీరమ్మ, పద్మ, జక్కుల,వెంకమ్మ పూలమ్మ,లావణ్య, అజిత్, బుచ్చయ్య, రమేష్ మచ్చేందర్ మల్లేశం కుమార్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ నేతలకు పాలాభిషేకం..

## వోడితల ప్రణవ్ బాబు కి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.



హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక):గురువారం రోజు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో స్థానిక జమ్మికుంట లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొ న్నం ప్రభాకర్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితెల ప్రణవ్ బాబు కి పాలాభిషేకం చేసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ రెండో విడత నిధుల విషయంలో ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయుట పట్ల హర్షం వ్యక్తం చేశారు అలాగే హుజురాబాద్ లో దళిత బంధు ప్రారంభం నుండి పలు శాఖల మంత్రులకు కలసి వినతి పత్రాలు ఇస్తూ రెండో విడత వచ్చేంతవరకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ముందు వరుసలో ఉండి సాధించుకోవడం జరిగినది అలాగే రెండో విడత మంజూరు విషయంలో ప్రత్యేక చొరవ చూపిన హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ మైసా సాంబయ్య జిల్లా ఉపాధ్యక్షులు పులాల నరేష్ ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాచపల్లి సాగర్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు మడిపల్లి చక్రపాణి సీనియర్ నాయకులు పాతకాల సంపత్, మొలుగూరి రాజేందర్, కొడపాక రక్షిత్, కవ్వంపల్లి నవీన్, మోరే వెంకటేష్, మొలుగూరి సురేందర్, ఆరెపల్లి శీను, రాచపల్లి రాజు రాచపల్లి గణేష్, రాచపల్లి రజిని, కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు పరచాలి

## టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 30: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి పట్టణ అధ్యక్షులు అప్రోజుమండల నాయకుల సమక్షంలో. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. తుమ్మల వెంకటరెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, మీడియా ద్వారా మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత,మాట తప్పిన పార్టీ కాంగ్రెస్ పార్టీఅని, తెలంగాణలో సంక్షేమ పథకాలు, ఉచిత కరెంటు, ఫ్రీ బస్సు తప్ప,ఇంకా ఎలాంటి సంక్షేమ పథకాలు పూర్తి చేయలేని,



కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక ఎలక్షన్లలో ప్రజలు ఓడించి సరైన బుద్ధి చెప్తారని, ఇచ్చిన హామీలు ఇప్పటికైనా నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, మీడియా ద్వారా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మారయ్య, రాజు, రామచందర్, శీను, నాగిల్లయాదగిరి,నరేష్ రెడ్డి,మల్ల నరేష్,బూడిద స్వామి,బాలకృష్ణ,పాల్గొన్నారు.

# సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి దయాకర్ రెడ్డి సత్కారం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 30) ఖమ్మం : కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ గా నియమితులైన యరబోలు సూర్యనారాయణ రెడ్డిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కారించారు. నూతన కౌన్సిల్ బాధ్యులు దయాకర్ రెడ్డిని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణతో పాటు కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సూచనల మేరకు చక్కెర కార్మాగార అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.లి

# కేటీఆర్ పిలుపుమేరకు



మందమరి టౌన్ జనవరి 30 (తెలంగాణ పత్రిక):బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె ,రవీందర్ ఆధ్వర్యంలో ఈ రోజు మందమర్రి పట్టణంలోనీ పాత బస్టాండ్ ఏరియాలోని శివాలయం గుడి దగ్గర ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు 420 హామీలు ఇచ్చి 420 రోజులు దాటిన హామీలు నెరవేర్చడంలో విఫలమైనారని వినతి పత్రం సమర్పించి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టిబి జీకే స్ యూనియన్, ఏరియా, సెంట్రల్ ,నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్, విద్యార్థి, సోషల్ మీడియా, నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు - తాసిల్దార్ అద్దంకి నరేష్



పినపాక ఆర్ సి,, జనవరి 30,,తెలంగాణ పత్రిక :ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ను ఉల్లంఘించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. గురువారం పినపాక మండల పరిషత్ కార్యాలయంలో సెక్రెటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఘర్షణ వాతావరణం లేకుండా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మార్చ్ నెల 3న కౌంటింగ్ అయిన తరువాత కూడా గ్రామాల్లో ఎటువంటి సమావేశాలు, సభలు, ర్యాలీలు ఏర్పాటు చేయరాదన్నారు. అలా ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఆర్ఐ రమేష్, సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి -ఎంఈఓ నాగయ్య

పినపాక ఆర్ సి,, జనవరి 30,,తెలంగాణ పత్రిక :ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని , మధ్యాహ్న భోజన విషయంలో మెనూ పాటించాలని ఎంఈఓ కొమరం నాగయ్య సూచించారు . గురువారం పినపాక మండలంలో వివిధ పాఠశాలలను తనిఖీ చేశారు. మండల పరిధిలోని కొత్తూరు, అడవిరామవరం, రెడ్డిగూడెం, దుగినేపల్లి ప్రాధమిక పాఠశాలలను, భీమవరం, చెగర్శల, ముకుందాపురం, భూపతిరావుపేట ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా పాఠశాలలోని పిల్లల వర్క్ షీట్లను తరగతి వారీగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన వర్కర్లకు మెనూ ప్రకారం వడ్డించాలని సూచించారు. పాఠశాలలోని పిల్లల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు , సీఆర్పీలు దుబ్బ ముకేష్, కొమరం పాపారావు పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తాం

## వన దేవతలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) జనవరి30 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: దట్టమైన అటవీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతాలలో గల ఐలాపూర్, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండాయి గ్రామంలో సమ్మక్క సారక్క వనదేవతలను కలెక్టర్ దర్శించుకున్నారు. అమ్మవార్ల పూజారి కాక వెంకటేశ్వర్లు గిరిజన సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా ప్రత్యేక అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సత్వర వైద్య సేవలను అందించడానికి స్థానికంగా ఉండే వారితో విధులను నిర్వహిస్తామని, గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యలు ఒకేసారి పరిష్కరించడానికి సాధ్యపడదని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సమస్యను పరిష్కరించడానికి కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ఈ నెల 12 నుండి కొండాయి గ్రామంలో జరిగే మినీ మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని వివరించారు. గ్రామాలలోని సమస్యలను ప్రజలు సమిష్టిగా పెట్టించుకుని ఆయా సమస్యల పరిష్కారం కోసం కలసికట్టుగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యలను పరిష్కరించడం కోసమే గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను మధ్యాహ్నం భోజనం అందిస్తున్న దానిపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కొండపర్తి సందర్శన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తిని సందర్శించారు. సంబంధిత అధికారులకు సూచనలు చూపించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ఆయా శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్



మందమర్రి టౌన్ జనవరి 30 (తెలంగాణ పత్రిక): సింగరేణి ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో స్కూల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం నజీర్ సౌండ్ సిస్టం ఆర్గనైజింగ్ అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ వారి స్పాన్సర్స్ స్కూల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఇందుకుగాను చీఫ్ గెస్ట్ గా మందమర్రి సింగరేణి ఏరియా జిఎం దేవేందర్ మందమర్రి ఎమ్మార్వో సతీష్ మందమర్రి ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ మందమర్రి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పెరిక శ్రీకాంత్ .సమీర్ చంటి. గుల్షన్. ప్రసాద్. అభికాలే. సమీర్ నంది పాల్గొన్నారు

## వరి పొలాలు పరిశీలించిన అధికారులు



మునగాల – ప్రతినిధి, జనవరి 30, (తెలంగాణ పత్రిక): మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో వరి పొలం నాటు పెట్టిన కొద్ది రోజుల్లోనే ఈనడం కంకులు రావడం వంటి సమస్యలు ఉన్నందున గురువారం జిల్లా అధికారులు వరి పొలాలను పరిశీలించారు. చైతన్య, జీనేక్స్, అంకూర్, గడ్డిపల్లి నుంచి తీసుకొచ్చిన విత్తనాలు, ఇంకా కొన్ని ఇతర ప్రైవేటు కంపెనీలకు సంబంధించిన సన్న రకం వరి విత్తనాలు డిసెంబర్ 10 తారీకు లోపల నాట్లు వేయడం వలన చల్లుకోవడం వల్ల తల్లి కర్ర, పిల్ల కర్ర ఈని, కంకులు వస్తున్నాయి. మునగాల మండలంలోని తాడ్వాయి గ్రామంకి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య తో పాటు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్ ఆదర్శ్ వరి పోలాలను పరిశీలించారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యూనివర్సిటీ సిఫారసు మేరకు ఒక బస్తా యూరియా ను వేసి, మరొక 7 నుండి 10 రోజుల వ్యవధిలో మరొక్క సారి ఇంకో బస్తా యూరియా చొప్పున వేసుకున్నట్లయితే నష్టాన్ని అధిగమించడానికి అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు వ్యవసాయ విస్తరణ అధికారి భవాని రైతులు శివకృష్ణ ఉపేందర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



వేములవాడ (తెలంగాణ పత్రిక, జనవరి, 30)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నెహ్రూ యువ కేంద్ర మైభారత్ మరియు శివసేన యూత్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ ఉమెన్స్ కళాశాలలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించి మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి యువజన సంఘం నాయకులు మంద రాజేందర్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో పాలుపంచుకున్న ఎంతోమంది నాయకుల్లో ప్రప్రతముడు గాంధీజీ అని అహింసే మార్గంగా దేశానికి స్వాతంత్రం తేవడంలో ఆయన పాత్ర మరువలేనిదని విద్యతోపాటు మహనీయుల చరిత్రను తెలుసుకొని ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు...అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ ఆనాటి మహానుభావుల పోరాట ఫలితమే నేటి భారతదేశ స్వాతంత్రం అని గాంధీజీ లాంటి మహాత్ములను స్మరించుకోవడం మన బాధ్యత అని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా దేశం పై ప్రేమను కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర మాజీ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్, శివసేన యూత్ అధ్యక్షులు దొగ్గలి గంగరాజు, పూసాల సంతోష్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమ అమరవీరులకు ఘన నివాళులు




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సారథ్యంలో సంస్మరణ దినోత్సవం నిర్వహిం చారు. అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రో ద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి..

### ఘన నివాళులు అర్పించిన జమ్మికుంట వాసవి క్లబ్.



హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక గాంధీ చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు .అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి లో పేషెంట్లకు అరటి పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో మహాత్ముని సేవలు మరువలేనివి అని అన్నారు. అధ్యక్షుడు వి ఎన్ కేసీజీఫ్ అయితు రమేష్,ప్రధాన కార్యదర్శి వి ఎన్ కేసీజీఫ్ గుడివాడ వెంకట,సతీష్ కోశాధికారి వి ఎన్ కేసీజీఫ్ రేణికుంట రాజు, జిల్లా బాధ్యులు వి ఎన్ కేసీజీఫ్ వ్యాంసాని రమేష్ వి ఎన్ కేసీజీఫ్ గందే ప్రవీణ్ రావికంటి నీలకంఠం వి ఎన్ కేసీజీఫ్ అయిత సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులు వి ఎన్ ఎలిమెల్ల రాజేంద్రప్రసాద్, వి ఎన్ కే ఆర్ వి నర్సయ్య,వి ఎన్ శ్యామ్ కిషోర్, వి ఎన్ భూపతి సంతోష్, వి ఎన్ కాస నగేష్, వి ఎన్ చిదురల శ్రీనివాస్, మరియు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు



పినపాక ఆర్ సి,, జనవరి 30,,తెలంగాణ పత్రిక : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు ఎమ్మెల్యే పాయం ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఫిబ్రవరి 3 తారీకున పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ 2024 -25 క్రికెట్ టోర్నమెంట్ కీ ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని ఆహ్వానించిన పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మణుగూరు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి గద్దెనెక్కి 420 రోజులైనా ఇచ్చిన 420 హామీలు అమలు పర్చనందున నిరసన తెలియజేసిన డాక్టర్ గాదరి కిషోర్ కుమార్



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : జనవరి 30. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కారు గద్దెనెక్కి 420 రోజులైనా ఇచ్చిన 420 హామీలు అమలు పర్చనందున నిరసనగా ఈ రోజు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి, వినతిపత్రం సమర్పించిన డా.గాదరి కిశోర్ కుమార్ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీఛైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, జిల్లా రైతు బంధు సమితి మాజీ చైర్మన్ ఎస్ఏ. రజాక్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పటీసీ లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు బంధు సమితి సభ్యులు,పిఏసిఎస్ డైరెక్టర్లు మరియు బిఆర్ఎస్వి , బిఆర్ఎస్ వై , నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నేతలుఅవగాహన రాహిత్యంతో మాట్లాడడం సరికాదు



మల్లాపూర్ జనవరి 30 2025 (తెలంగాణ పత్రిక): మొగిలిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు గ్రామమాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజుపై చేసిన ఆరోపణల్లో నిజం లేదని కనీస అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మొగిలిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేసిన అభివృద్ధి పనులపై ప్రభుత్వాన్ని నిలదీయడానికి గ్రామ సభకు వెళితే కాంగ్రెస్ నాయకులు ఎందుకు ఉలిక్కిపడుతున్నారో తెలుపాలన్నారు. ప్రజా సమస్యలపై కనీస అవగాహన లేని మీరు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలపై గ్రామ సభలో ప్రశ్నించడానికి వచ్చిన మాజీ సర్పంచ్ నాగరాజును మాట్లాడనివ్వకుండా అడ్డు కొన్న తీరును ప్రజలు గమనించారు అని అన్నారు. మాజీ సర్పంచ్ ను కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గారు సర్పంచుల ఆర్థిక పరిస్థితి గురించి వివరిస్తే ఎమ్మెల్యేను తెలుసుకొని మాట్లాడాలనడం సబబు కాదన్నారు. కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడు అయిన గోల్కొండ రమేష్ అనే వ్యక్తికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గురించి మాట్లాడే స్థాయికాదని మండిపడ్డారు. గ్రామ మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు మాట్లాడుతూ నాకు 40 వేల రూపాయల రుణమాఫీ గురించి మాట్లాడిన గోల్కొండ రమేష్ కాంగ్రెస్ పార్టీ చేసింది అని గొప్పలు చెప్తున్నాడని నాకు మాఫీ అయిన 40 వేల రూపాయలను మహాదేవాలయం అభివృద్ధికి కేటాయిస్తానని దమ్ము ధైర్యం ఉంటే టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండంగా వచ్చిన ట్రాక్టర్ సబ్సిడీ డబ్బులు రైతుబంధు డబ్బులు ఆలయ అభివృద్ధికి ఇవ్వగలవా అని సవాల్ చేశారు. కెసిఆర్ హయాంలో లక్షలాది రూపాయలు రైతుబంధు పథకం ద్వారా లబ్ధి పొందిన మీరు దళిత బందు బీసీ బందు వచ్చిన పేద వర్గాలకు ఏ సంక్షేమ పథకాలు అందినా ఓర్వలేక కళ్ళల్లో నిప్పులు పోసుకొని కడుపులో విషం దాచుకొని పేదల అభివృద్ధిని ఓర్వలేని తత్వాన్ని బయట పెట్టుకున్నాడని విమర్శించారు. నేను ఇల్లు నిర్మించుకున్నానని కారులో తిరుగుతున్నానని అనడం చూస్తుంటే ఆయనకు కూడా కారు బంగ్లా భూములు ఉన్నాయన్న విషయం మర్చిపోయి ఆయన వక్రబుద్ధిని బయట పెట్టుకున్నాడు అని అన్నారు. నేను పదవీకాలంలో ఉండగా ఏ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని సర్పంచి ఎన్నికల కోసమే కిరోసిన్ పోసుకున్నాడని మాజీ ఎంపీటీసీ ఏలేటి జలపతి రెడ్డి మాట్లాడడం ఆయన స్థాయిని తగ్గించిందని నేను సర్పంచ్ గా ఉండగా ఏ ఒక్క రేషన్ కార్డు ఇప్పించలేనని నిరూపిస్తే గ్రామపంచాయతీ వద్ద ముక్కు నేలకు రాసి జీవితంలో రాజకీయం చేయనని నేను రేషన్ కార్డులు ఇప్పించింది వాస్తవమే అయితే జలపతి రెడ్డి ముక్కు నేలకు రాస్తారా అని సవాల్ చేశారు.నేను ఏ పదవిలో లేకుండానే వందలాది కుటుంబాలకు రేషన్ కార్డులు ఇప్పించానని వందలాది మందికి పెన్షన్స్ ఇప్పిచ్చిన చరిత్ర నాదని ఇది మొగిలిపేట గ్రామ ప్రజలకు అందరికీ తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ మిట్టపల్లి మోహన్ రెడ్డి దండవేణి వెంకటరెడ్డి దేవ మల్లయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ దూలూరి సుధాకర్ రెడ్డి ఓస రాజరెడ్డి ఎదులాపురం రాజారెడ్డి గాండ్ల బక్కన్న తరికాసిం రేపని మోహన్ పూజారి సాయిలు ముద్దం శరత్ బండి లింగస్వామి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బి బి ఏ విద్యార్థుల కు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక )బి బి ఏ విద్యార్థులతో ఎల్ ఎఫ్ డి సి లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, డీ ఎల్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ మొదలైన వాటి వల్ల కలిగే పరిణామాల గురించి వారి కుటుంబ సభ్యులకు వారి తల్లిదండ్రులకు వివరించాల్సిన వాటి గురించి వివరించారు. అదే.కార్యక్రమంలో నోబుల్ 1 శ్రీనివాసరావు, ఎస్హెచ్ఓ లక్ష్మీమాధవి, ఇన్స్పెక్టర్ బేబ్యా నాయక్, ఆర్ఐ మల్లేష్, ఎస్ఐ ప్రభాకర్, ఏఎస్ఐ భారతి, సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లాపూర్ ప్రీమియర్ 3వ లీగ్ లో పాల్గొన్నా శాసనసభ్యులు కలవకుంట్ల సంజయ్ కుమార్ ...

మల్లాపూర్ జనవరి 27 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రం లో జరిగే (ఎంపీఎల్వా 3) మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ – 3వ సీజన్ కు ముఖ్య అతిధిగా హాజరైనా కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ మ్యాచ్లో తలపడుతున్న ఇరుజట్లను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం జెర్సీ లను ఆవిష్కరణ చేయడం జరిగింది. వీరు మాట్లాడుతూ ఎంపీఏ నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులకు ప్రతేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.యువకులలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి ఒక మంచి అవకాశం అని .దీనిని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజులలో పెద్ద ప్లాట్ ఫామ్ లో పెద్ద గేమ్స్ లో ఆడాలని ఇలాగే ముందుకు కొనసాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో మల్లాపూర్ ప్రీమియం లీగ్ ఆర్గనైజషన్ సభ్యులు మరియు మండల ప్రజా ప్రతినిధులు మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ సరోజన ఆదిరెడ్డి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాస్ మరియు కార్యకర్తలు యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీల్ చైర్ ప్రధానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ డివిజన్లోని ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ నివాసి శ్రీనివాస్ అమ్మ నర్సమ్మ కు పక్షవాతం రావడం వల్ల వారికి అవసరం నిమిత్తం ఎం.వి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ మారినేని ఫణిందర్ వీల్ చైర్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎమ్వి ఆర్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నివేషణ స్థలాల కొరకు జమ్మికుంట తహసిల్దార్ కు పాత్రికేయుల వినతి...



హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న మాకు నిలువ నీడ లేక అద్దె ఇళ్లలో నానా ఇబ్బందులు పడుతున్నామని, ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై సంపూర్ణమైన నమ్మకం ఉందని, గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు.వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు అందించాలని తహసిల్దార్ ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో రమేష్ బాబు వారి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్, హుజురాబాద్ డివిజన్ కార్యదర్శి ఏబూషి సంపత్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, రవికృష్ణ రచ్చ, నాగపురి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు నాళాలు రోడ్లను కబ్జా చేస్తే జైలుకే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక )చర్లపల్లి ఇందిరమ్మ గృహకల్పలో ఆక్రమణలను కూల్చేసిన తహసిల్దార్ సుచరిత ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు జరిపితే సహించేది లేదని కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కాప్రా మండల తాసిల్దార్ సుచరిత హెచ్చరించారు. చర్లపల్లి ఇందిరమ్మ గృహకల్ప కాలనీలో సెప్టిక్ ట్యాంకులను చెరబట్టి రాత్రికి రాత్రే నిర్మాణాలు జరుపుతున్నారని చర్యలు చేపట్టాలంటూ రెండు రోజుల క్రితం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కు చర్లపల్లి కాలనీల సమాఖ్య సి సి ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. చర్లపల్లి ఇందిరమ్మ గృహకల్ప కాలనీలోని ఆక్రమణలపై తీవ్రంగా స్పందించిన తాసిల్దార్ సుచరిత గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి కట్టడాలను కూల్చి నేలమట్టం చేశారు. ఇందిరమ్మ గృహకల్ప పరిసరాలలో కబ్జాదారుల గుపిట ఉన్న స్థలాలను స్థానికులతో కలిసి ఆమె పరిశీలించారు. వారం రోజుల్లో దుకాణం సదురుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సుచరిత కబ్జాదారులను తీవ్రంగా హెచ్చరించారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 30.మీడియా ద్వారా మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత,మాట తప్పిన పార్టీ కాంగ్రెస్ పార్టీఅని , తెలంగాణలో సంక్షేమ పథకాలు, ఉచిత కరెంటు, ఫ్రీ బస్సు తప్ప,ఇంకా ఎలాంటి సంక్షేమ పథకాలు పూర్తి చేయలేదని, కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక ఎలక్షన్లలో ప్రజలు ఓడించి సరైన బుద్ధి చెప్తారని, ప్రజా పాలన గ్రామసభలో కూడా అసలు అర్హత ఉన్న వారి పేర్లు లిస్ట్ లో రాలేదని, అధికారుల సర్వే లోపం గ్రామ సభలో కనిపించిందని, నిరుపేదలకు ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అదే విధంగా అధికారులు,నాయకులు,చర్య తీసుకోవాలని. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ,మీడియా ద్వారా మాట్లాడినారు.



# పాత్రికేయుల సంక్షేమమే టీడబ్ల్యూజెఎఫ్ లక్ష్యం:బసవ పున్నయ్య

**- జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం - అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి - అక్రిడేషన్ల కోసం పోరాడాల్సిన అవసరం ఉంది - కాప్రా సర్కిల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు ఆమోదం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక):ఉప్పల్ నియోజకవర్గం లో పనిచేస్తున్న పాత్రికేయుల సంక్షేమం కోసం టీ డబ్ల్యూ జె ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య అన్నారు.గురువారం ఉప్పల్ నియోజకవర్గ టి డబ్ల్యూ జె ఎఫ్ సమావేశాన్ని భవాని నగర్ లో నియోజకవర్గ అధ్యక్షుడు గంగి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతర పోరాటంకొనసాగిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలు వాటి పరిష్కారం పై నిరంతరం పాటుపడుతున్న పాత్రికేయులకు ప్రభుత్వం నుంచి సరైన సహాయ సహకారాలు లేవని,సంక్షేమ పథకాలు అందడం లేదని,పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో అక్రిడేషన్ కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ కాప్రా సర్కిల్ ప్రెస్ క్లబ్ లో అన్యాయానికి గురైన తోటి మిత్రులకు టీ డబ్ల్యూ జె ఎఫ్ అండగా నిలవాలని కోరారు. మాటలకు, చేతులకు పొంతన లేని కాప్రా ప్రెస్ క్లబ్ తీరును ఎండగడుతూ కాప్రా సర్కిల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.మిత్రునికి మిత్రుడు శత్రువు అన్నట్టుగా కాప్రా ప్రెస్ క్లబ్ పనితీరు ఉందని,ప్రక్షాళన అంటూ ఎజెండా,తీర్మానాల అమలుకు నీతి,నిజాయితీ,నిబద్ధత లేకుండా కొందరు వ్యక్తుల స్వార్థానికి తోటి పాత్రికేయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సీనియర్లకు ప్రాధాన్యత లేదని ప్రక్షాళన పేరుతో ఆరు బయట వేసుకున్న కమిటీ పనితీరు హాస్యాస్పదంగా ఉందని,ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రక్షాళనకు గురి కావాల్సిన వ్యక్తులకే పదవులు అంటగట్టి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒక వ్యక్తికి ఒక ప్రెస్ క్లబ్ లోనే మెంబర్ షిప్ ఉండాలని,స్థానికంగా ఐదేళ్ల కాలం పాటు పని చేసి ఉండాలన్న ఎజెండా,తీర్మానాలు కాప్రా ప్రెస్ క్లబ్ అమలు చేసిన పాపాన పోలేదన్నారు.జిల్లా ప్రెస్ క్లబ్ లో మెంబర్ షిప్ ఉన్న వాళ్లకి కాప్రా ప్రెస్ క్లబ్ లో మెంబర్ షిప్ ఎలా ఇస్తారని వారు నిలదీశారు.కాప్రా ప్రెస్ క్లబ్ ఐదేళ్ల క్రితం ఏర్పాటైనప్పుడు అందులో ఉన్న ప్రతి సభ్యుడికి అర్హత ఉంటుందని అలాంటప్పుడు మెంబర్ షిప్ రెన్యువల్ ను ఎలా తిరస్కరిస్తారని వారు నిలదీశారు. ప్రస్తుత సభ్యులందరికీ స్థానికంగా అక్రిడేషన్,వారి పత్రికలకు ఎం పానల్ మెంట్,ఆర్ ఎన్ ఐ,పేపర్ ప్రింటింగ్ ఉందా అని ప్రశ్నించారు. ముద్ర తో పాటు పలు పత్రికలు ఈ కోవకే వస్తాయి కదా అలాంటి వారికి సభ్యత్వం ఇవ్వడం ఎంతవరకు సబబు అన్నారు. కాప్రా లో అన్యాయానికి గురైన పాత్రికేయులకు టి డబ్ల్యూ జె ఎఫ్ అండగా నిలవాలని వారు కోరారు.సర్కిల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి వారందరికీ మేమున్నామంటూ రాష్ట్ర,జిల్లా నాయకులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపల్లి పద్మా రెడ్డి, జి హరి ప్రసాద్, పటేల్ నరసింహ, యాపపురం రవి, బెలిదే అశోక్, రామచంద్ర మూర్తి, కిరణ్, నరేష్, డి శ్రీనివాస్ రావు, జి రోజా రాణి, వాణి, గాయత్రి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**- గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విమర్శించడం సరికాదు-వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి**





వెల్దుర్తి మండలం జనవరి30 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలు, 420 రోజులు పూర్తయిన అమలు చేయడం లేదంటూ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి ఆరు గ్యారంటీ పథకాల అమలుపై వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని, నేడు అన్ని వర్గాలను మోసం చేసిందని నాయకులు మండిపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేర్చాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు సరైనవి కావని వెల్దుర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. పదవుల కోసం పార్టీ మారుతున్నారంటూ ఎమ్మెల్యేను విమర్శించిన కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి కోసం పార్టీ మారలేదా అని ప్రశ్నించారు. ఎలాంటి ఉద్యమంలో పాల్గొనకుండా తెలంగాణకు సీఎం అయ్యారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ వెల్దుర్తి మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైట్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్, తోట నరసింహులు, రమేష్ చందర్, శ్రీనివాస్ రెడ్డి, బబ్రు సత్యనారాయణ గౌడ్, చిన్నింగి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు


## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన దుద్దెడ బిఆర్ఎస్ అధ్యక్షులు చిలుమల రామ్మోహన్



కొండపాక, జనవరి 30, (తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల పిలుపుమేరకు కొండపాక మండలం దుద్దెడ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి, కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ గురువారం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి నేటికీ 400 రోజులు గడిచిన ఇంతవరకు హామీల అమలు కోసం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీకి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని అన్నారు. ఇకనైనా 6 గ్యారంటీల హామీలు అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి పర్యటన ఎక్కడ ఉన్నా కచ్చితంగా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు బాలాజీ, దోమల ఎల్లం, పిఎసిఎస్ డైరెక్టర్ మిద్దె షంబయ్య, నాయకులు గోనె శ్రీనివాస్, మిద్దె చంద్రమౌళి, పబ్బోజు భాస్కర్, సలేంద్ర రమేష్ చందర్, ఎండీ హాఫీస్, జైపాల్, ప్రసాద్, యూత్ అధ్యక్షులు చిక్కుడు బాను, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, ఎండి నవీదూ, చిట్యాల నర్సింలు, నవీన్ చందు, ఎండి. మగ్దుమ్, గుర్రాల రాజు, కుసుంబ కృష్ణ, రోడ్డ ప్రవీణ్, మెరుగు శివ, కెమ్మసారం సంతోష్, ఎర్రబోయిన కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లి, కారూర్ లో ఉచిత వైద్య శిబిరం.



(తెలంగాణ పత్రిక): నవాబ్ పేట.. మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామ సమీపంలో ఉన్న షేమ్ సోలార్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో షేర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గురువారం మల్లారెడ్డి పల్లి కారూర్ గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జనరల్ మెడిసిన్ డాక్టర్లతో పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటూరు గ్రామంతో పాటుచుట్టుపక్కల గ్రామాలైన ఇప్పటూర్ చౌటపల్లి గోవోన్పల్లి మల్లారెడ్డిపల్లి చెన్నారెడ్డిపల్లి కారూరు లోకి రేవు కూచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుంది అని సూచించారు.పై గ్రామాలలో నాలుగు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు ఉచిత వైద్య శిబిరాన్ని పలు రోగాలతో బాధపడుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సోలార్ యాజమాన్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో జయరాం నాయక్ హాజరై ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ సేమ్ సోలార్ ఇప్పటూర్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో షేర్ కార్పొరేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ మల్లికార్జున రెడ్డికి ఘన సత్కారం



కుకునూరుపల్లి, జనవరి 30,(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న మల్లికార్జునరెడ్డి బదిలీపై వెళ్తుండడంతో ఆయనను వివిధ పార్టీల నాయకులు, కుకునూరుపల్లి మండల ప్రజలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సహజమేనని, విధి నిర్వహనలో ఆ అధికారి ప్రజలకు చేసిన సేవలు ఎప్పుడు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని సమావేశంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ పనిచేసినన్ని రోజులు సహకరించిన మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ షేక్ లతీఫ్, ఎస్ఐ శ్రీనివాస్, నూతన తహసీల్దార్ సుజాత, ఎంఈవో సత్తయ్య, విద్యుత్ శాఖ ఏఈ రాజేంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్, మాజీ సర్పంచ్ లు కిరణ్ చారి, బచ్చలి మహిపాల్, ఐలయ్య, సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్, సంతోష్ రెడ్డి, బోయిని కనకయ్య, రాజలింగం, మల్లం లక్ష్మణ్, గోవిందు యాదగిరి, వివిధ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, పాత్రికేయులు, మిత్రులు పాల్గొన్న ఈ కార్యక్రమం అందరిని ఆకర్శించింది.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

గరిడేపల్లి జనవరి 30 (తెలంగాణ పత్రిక ):పేకాట రాయల అరెస్ట్ చేసిన సంఘటన గరిడేపల్లి మండల కేంద్రంలోని కొత్తగూడెం గ్రామంలో జరిగింది ఎస్సై చలి కంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం గ్రామంలో తెల్లవారుజామున పేకాట ఆడుతున్నట్టుగా నమ్మదగిన సమాచారం మేరకు అట్టి స్థలం పై దాడి చేయగా పేకాట ఆడుతున్నటువంటి కత్తి సోమయ్య, నకిరేకంటి నాగరాజు, నకిరేకంటి రమేష్, నకిరేకంటి ప్రసాద్, నకిరేకంటి అంజయ్య లు పట్టుబడ్డారు వారి నుండి 15,100/- నగదు మూడు బైకులు 3 మొబైల్ ఫోన్లను 52 పేకాట ముక్కలను వారి నుండి సీజ్ చేసి అందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై చలికిటి నరేష్ తెలిపారు

## కౌన్సిల్ లో ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా, కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక) గ్రేటర్ కౌన్సిల్ సమావేశంలో పాలన చేతగాని ప్రభుత్వం ను ప్రశ్నించిన తమను దౌర్జన్యంగా అరెస్ట్ చేశారని టిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ కార్పోరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆరోపించారు. జీహెచ్ఎంసీ సమావేశంలో తమ గొంతు నొక్కారని ఆరోపించారు. కౌన్సిల్ సమావేశం నుంచి తమను బలవంతంగా రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం దారుణమన్నారు.

# ఫిబ్రవరి 4,5 తేదీల్లో భద్రాచలంలో జరుగు పి.డి.ఎస్.యు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

### - ఎర్ర అఖిల్ కుమార్ పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి.



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 30: ఫిబ్రవరి 4 ,5 తేదీల్లో భద్రాచలంలో జరుగు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పిడిఎస్యు)తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ కోరారు.ఈ రోజు నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యరంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 7500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో లక్షలాదిమంది పేద విద్యార్థులు ఆర్థికపరమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, యుజిసి అధికారులు రాష్ట్ర యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించకుండా దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. హాస్టల్స్ లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో సమగ్రంగా చర్చించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ ప్రారంభిస్తారని," మతోన్మోద ఫాసిజం -విద్యార్థులపై దాని ప్రభావం" అనే అంశాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధిస్తారని, "జాతీయ ఉద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర" అనే అంశాన్ని పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అ శోక్ బోధిస్తారని తెలిపారు. విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు మాతంగి విజయ్, అరుణ్,చక్రవర్తి,శివ,సంతోష్, వెన్నెల, శ్వేత,శృతి, నవ్య, అఖిల, వినయ్, సంజయ్,బన్నీ,సాయి, నవీన్, సల్మాన్, భాను తదితరులు పాల్గొన్నారు.

# బుసలు కొడుతున్న కులదురంహకారం



పి.శంకర్-జాతీయ కార్యదర్శి
దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్)-9441131181

దేశమంతా జనవరి 26ఆదివారం నాడు 76వ గణతంత్ర వేడుకలలో మునిగిపోగా పోరాటాల కేంద్రమైన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన కుల దురంహర పరువు హత్యతో దళితుడి రక్తంతో తడిసి మద్ద యినది.ఇబ్రహీంపట్నం రాయపోల్ నాగమణి రక్తం తడి అరక ముందే ప్రణయ్ ని హత్య చెసిన పోరాటాల ఖిల్లాలోనే ...సమసమాజ నిర్మాణానికి త్యాగాలు చెసిన నల్గొండ గడ్డ మీదనే మళ్ళి మరో పరువు హత్య జరిగినది. తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ...చైతన్యానికి మారు పేరు. దొపిడి పిడన అసమానతలు అన్యాయలకు వ్యతిరేకంగా బరిగిరిసి నిలబడ్డ తెలంగాణలో కుల దురంహర హత్యల పరంపర కొనసాగు తున్నాయి.ఈ పరువు పేరుతో జరుగుతున్న కుల దురంహకార హత్యలను పరిశీలిస్తే తెలంగాణ సమాజం చైతన్య వంతమైన సమాజం కాదాని అనుమానం రాక తప్పదు.కొంత మంది దళిత, వామపక్ష మేధావులు తెలంగాణ గడ్డపై జరిగిన నక్సలైట్ పోరాటాలంతా సమానత్వం కొసం జరిగిన దళిత పోరాటమెనని సూత్రీకరిస్తారు.చర్చలు,వాదనలు చెస్తారు.మరి సమానత్వ పోరాట స్ఫూర్తి ఎటు పొయినట్లు అనె ప్రశ్నలు తలెత్తుత్తున్నాయి. చైతన్య వంతమైన, ప్రగతిశీల బావాజాలం కలిగిన తెలంగాణలో ఉ త్తరాది రాష్టాలాగా కులం పంజా విసురుతుంది.ఇంకా సనాతనమైన దురం హర పూరితంగా మాన వత్వానికి విరుద్దంగా తెలంగాణ సమాజం కుల విషపు నాగు కాట్లు వెస్తునేవుంది.నిండనై జివితాలను గడపక ముందె నవయవ్వన యువకులకు తమ కులం కొరలతో నూరెళ్ళు నింపుతు న్నారు.ప్రణయ్, మంథని మధుకర్, భువనగిరి నరష్, ఇబ్రహీంపట్నం మహిళా కానిస్టేబుల్ నాగమణి రక్తం తడి అరక ముందే సమాత్వానికి ప్రతికగా జరుపునె గణతంత్ర వేడుకల నాడెసూర్యాపేట కృష్ణ కుల దురంహకార హత్యకు గురయ్యాడు.తరతరాలుగా అంటరానితనం, అసమాన తలకు, అన్యాయాలకు బలైన దళితులను భారత రాజ్యాంగం మనిషిగా చూడాలని గౌరవించాలని బోధిస్తుంది.75 ఏళ్ళ భారత రాజ్యాంగం అమలు తర్వాత కూడ తెలంగాణ సమాజం తమ శ్రమ ద్వారా సర్వసంపదలకు కారణమౌతున్న దళితులను తమ ఇండ్లలలో పెంచుకునె మూగ జీవులైన కుక్కలకు, పిల్లులకు ఇచ్చె గౌరవం కూడ ఇవ్వకపొవడం చూస్తుంటే ఇది పౌర సమాజమని చెప్పడానికి సిగ్గనిపిస్తుంది.ఇక కృష్ణ హత్యను పరిశీలిద్దాం.సూర్యాపేట జిల్లా కేంద్రంలో దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి(32)కుల దురంహకార(పరువు)హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ముందు డిమాండ్ చెద్దాం.సూర్యపేట జిల్లా కేంద్రంలోని మామిండ్ల గడ్డ ప్రాంతంలో నివసిస్తున్న రియల్ ఎస్టెట్ వ్యాపారి దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి(32) సూర్యపేట తాళ్ళగడ్డకు చెందిన గౌడ కులానికి చెందిన తన స్నేహితుడి సొదరి బార్గవిని గత 5 నెలల కింద నకిరేకల్ లో ప్రేమ వివాహం చెసుకున్నాడన్నారు.విరి ప్రేమ వివాహం చెసుకుంటారనె సమాచారంతో బార్గవి తండ్రి సైదులు, సొదరులు నవిన్ లు కులాంతర వివాహన్ని అడ్డు కోవడానికి ఒ కానిస్టేబుల్ తో పెండ్లి నిచ్చయానికి యత్నింగా బార్గవి తన ఇంటి నుండి వచ్చి కృష్ణను పెండ్లి చెసుకున్నాదని,నాటి నుండి కృష్ణ ను హత్య చేయడానికి ప్రయత్నం చెసి 2025 జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు సాయం త్రం పధకం ప్రకారం తన స్నేహితుడైన బర్ల మహెష్ తో పొన్ చేయించ డం తో నమ్మి వెళ్ళిన కృష్ణను బార్గవి సొదరుడు నవిన్ తన మిత్రులతో కలిసి ఒ ఇంట్లో బంధించి కండ్లలలో పొడిచి హింసించి ఉరి వెసి హత్య చెశారన్నారు.మృత దేహన్ని సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామ కెసి కెనాల్ కట్ట పై పడెశారని మృతుడు తండ్రి పిర్యాదు మేరకు పొలీసులు ఎఫ్ఐఆర్ నెంబర్ 30/2025, బి.ఎన్.ఎస్, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరొధక చట్టం కింద కేసులు నమోదు చేసినందున నిందితులందరిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.అదేవిధంగా ఇటివల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో దళిత యువకుడు శ్రీకాంత్ ను కులాంతర వివాహం చేసుకున్న మహిళ కానిస్టేబుల్ ను తన తమ్ముడు అత్యంత దారుణం గా హత్య చేశాడని గుర్తు చేశారు. వరుసగా జరుగుతున్న కులదురంహకార హత్యలను ఆరికట్టాలని, కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, రాష్ట్రంలో కుల వివక్షతను నిర్మూలించెందకు ప్రణాళికబద్ధంగా ప్రతినెల చివరన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగహన కల్పించాలి.కులవి వక్షను ప్రతిఘటించేందుకు బుద్ధి జివులు సిద్ధం కావాలి.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

### పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తాజా మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్



రేపటి జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 30జాతిపిత మహాత్మా గాంధీ శాంతి, సత్యాగ్రహం పద్దతులలో దేశ ప్రజలను ఏకంచేసి స్వాతంత్ర్య పోరాటాన్ని నడిపించి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చారని తాజా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాలతో మహాత్మాగాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా ఎంజి రోడ్ లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి కక్కిరేణి శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకుని దేశప్రజలలో చైతన్యం నింపి మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలకుల నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చారని అన్నారు. గాంధిజి భోదించిన సత్యం, ధర్మం, గ్రామ స్వరాజ్యం నేటి తరానికి ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, చివ్వెంల మండల పార్టీ అధ్య ధరావత్ వీరన్న నాయక్, తాజా మాజీ కౌన్సిలర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, బచ్చలకూరి శ్రీనివాస్, నాగుల వాసు, ఇఫ్రార్ అహ్మద్, కుందమళ్ల శేఖర్, రాంరెడ్డి, చంద్రారెడ్డి, దామోదర్ రెడ్డి, కొరివి వెంకన్న, ఆలేటి మాణిక్యం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శోభాయాత్ర సంకీర్తన సమావేశం వికాస తరంగిని

### మానసిక వికాసానికి కలల అవసరం: చిన జీయర్ స్వామి పిలుపు





నర్సంపేట జనవరి 30 (తెలంగాణ పత్రిక): హనంకొండ ఆర్ట్స్ కళాశాల లో ఏర్పాటు చేసిన వికాస తరంగిని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బచ్చు. రాధాకృష్ణ ఆధ్వర్యంలో సంకీర్తన మండలి సభ సదస్సు ఘనంగా జరిగింది శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో రోజు ఉదయం 9 గంటలకు పబ్లిక్ గార్డెన్ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు ప్రధాన రహదారుల మధ్య సంకీర్తన శోభా యాత్ర వివిధ గ్రామాలనుండి సభ్యులు మహిళలు కళాకారులు కోలాతాలు, భజన బృంధాలు, చీడుత, లంబాడీ ఇత్యాధి గంగిరెం దులు, చిన్నారులు నృత్యాలు అన్ని కులాల వారు యాత్రలో ఆర్ట్స్ కళాశాల సభ వేదికకు చేరుకున్నారు ఆనంతరం వారి వారి కళానైపుణ్యం సభా వేదికపై స్వామి వారి పర్యవేక్షణ లో కనుల పండువగా గా ఘనంగా జరిగింది, సుమారు 10 వేల మంది హాజరయ్యారు, పద్మవిభూషన్ అవార్డు గ్రహిత శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకులు త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారు మాట్లాడుతు సుదినం ఓరుగల్లు పేరు నిలబెట్టారని సాంస్కృతిక కళలను అభివృద్ధి చెయ్యాలనీ పాల్గొన్న వారికి మానసిక వికాసము మెరుగవుతుందని భగవంతుణ్ణి పొందాలన్న మనకి కళలు పై పట్టు ఉండాలని వచ్చిన సమస్త జనులకు అందరికి మంగళాశశానాలు తెలిపారు కార్యక్రమం లో శ్రీశ్రీశ్రీ దేవనాద జీయర్ స్వామి పాల్గొన్నారు, వికాస తరంగిని నర్సంపేట బాధ్యులు డివిజన్ శాఖల వారు వాలంటీర్లు ఆచార్య సేవగా చేసి కార్యక్రమం సుసంపన్నం చేశారు..

# గద్దర్ పై అనుచిత వాఖ్యాలు చేసిన బండి సంజయ్‌ని పదవినుండి తొలగించాలి

### -డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 30, (తెలంగాణ పత్రిక):ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై అసంబద్ధ, అనుచిత వ్యాఖ్యాలు చేసిన బండి సంజయ్ ని కేంద్ర హోంశాఖ సహయమంత్రి పదవి నుండి తొలగించాలని గురువారం గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ జయంతోత్సవ వాల్ పోస్టర్ విడుదల సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గద్దర్ బీజేపీ కార్యకర్తలను చంపాడని బండి సంజయ్ రాజ్యాంగబద్ధ మంత్రి పదవిలో ఉండి రాజ్యాంగానికి విరుద్దంగా వీధి రౌడిలా మాట్లాడుతున్నాడని మండి పడ్డారు. ప్రధాని మోడి గద్దర్ సేవలను పొగిడితే ప్రధాని మాటలకు విరుద్దంగా బండి సంజయ్ మాట్లాడటం చూస్తుంటే సంజయ్ కు మానసిక పరిస్థితి బాగలేనట్లుందని వెంటనే ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేరాలని సూచించారు. శుక్రవారం హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగే గద్దరన్న జయంతి సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, మండల అద్యక్షుడు దారాఊశి చంద్రం, మల్లేశం, యాదగిరి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును దుర్భాషలాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### -ఊరుకొండ మండల జర్నలిస్టు సభ్యులు



ఊరుకొండ జనవరి 30 (తెలంగాణ పత్రిక):నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో రిపోర్టర్ పై దుర్భాషలాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఊరుకొండ మండల జర్నలిస్టు సభ్యులు అన్నారు.గురువారం మండల స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊర్కొండపేట గ్రామానికి చెందిన ఆరేడ్ల అశోక్ రెడ్డి ఆంధ్రప్రభ రిపోర్టర్ ను ఫోన్ చేసి తిట్టడం జరిగిందని .మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఆంజనేయ స్వామి రథోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికారు అంటూ ఆంధ్రప్రభ పత్రికల్లో రాయడం జరిగింది. అందుకు ఉద్దేశపూర్వకంగా పత్రిక విలేకరి అయిన అశోక్ రెడ్డినీ స్వామి మాల ధరించి ఉన్నా కూడా అదే గ్రామానికి చెందిన ముచ్చర్ల నర్సిరెడ్డి దుర్భాషలాడుతూ పత్రికలలో రాయలేని భాషలో ఫోన్లో దుర్భాషలాడారని .అతను గతంలో ఆలయం చైర్మన్ గా విధులు నిర్వహించిన వ్యక్తి, రిపోర్టర్ పై దుర్భాషలాడటాన్ని మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నామని అతనిపై వెంటనే చర్య తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు అబ్దుల్ జబ్బార్, సందీప్ కుమార్, భాస్కర్, జంగయ్య, జహంగీర్, అమీర్, యూసుఫ్, జంగయ్య, వెంకటేష్,జహంగీర్ పాష తదితరులు పాల్గొన్నారు. అతనిపై చర్య తీసుకోవాలి : శివ స్వాములుస్వామి మాలపై ఉన్న వ్యక్తిపై అసభ్యంగా ప్రవర్తించిన ఉర్కొండపేటకు చెందిన ముచ్చర్ల నర్సిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని శివ స్వాములు పోలీస్ స్టేషన్ ఎదురుగా నిరసన తెలియజేసి స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మాల ధరించిన వ్యక్తికి క్షమాపణ చెప్పే వరకు దశలవారీగా శివమాలదారులము ఉద్యమాన్ని నడుపుతామని శివమాల స్వాములు తెలిపారు.

# చేబర్తిలో మహాత్మా గాంధీకి ఘననివాళి

### - మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు-మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 30, (తెలంగాణ పత్రిక): మహాత్మా గాంధీ చిరస్మరణీయుదు అని వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తిలో గ్రామపంచాయతీ తాజా మాజీ పాలకవర్గం, సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన ని వాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, ఎమ్మార్ పీస్ రాష్ట్ర నాయకుడు జాలని యాదగిరి, సిద్దిపేట జిల్లా స్వేరోస్ నెట్వర్క్ అధ్యక్షులు చిన్ని కృష్ణ మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి తదితరులు మాట్లాడుతూ భారత దేశానికి శాంతియుత మార్గంగా స్వాతంత్రం రావడానికి ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సిద్దేశ్వర్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నర్సింలు, మాజీ కో అప్షన్ సభ్యుడు నయిం షరీఫ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములుగౌడ్, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ సంజీవ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు గ్యార మల్లేశం, జయరాం, తోట బాలకృష్ణ, గంధమల్ల తిరుపతి, తోట ఆంజనేయులు, సత్యం, నరేష్, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు సరైనవి కావు

### - సింగబోయిన మల్లేశం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 30:తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు సరైన కావని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల అధికార ప్రతినిధి సింగబోయిన మల్లేశం అన్నారు. బుధవారం జరిగిన రాష్ట్ర కమిటీ సర్వ సభ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని విద్యాధికారులకు వినతి పత్రాలు సమర్పించడం కోసం ఆదేశాలు చేయడం జరిగింది.ఆదేశాల మేరకు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇంటర్ బోర్డు 15 రోజుల పరీక్షల ముందు ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరం ముందస్తుగా ఇలాంటి ఏర్పాట్లు చేస్తే స్వాగతిస్తామని అన్నారు. ఇలా ముందస్తు కెమెరాల ఏర్పాటుతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోనై అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈ విషయంలో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ స్పందించి ఈ విషయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు జూనియర్ కళాశాలలు ప్రాక్టికల్, థీయిరీ సెంటర్లకు అనుమతి ఇవ్వమని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు తిరిగి ఆలోచించాలని కోరారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి బత్తుల శంకర్, జాయింట్ సెక్రటరీ మదిర మల్లెశం,దరిపల్లి ప్రవీణ్,జంగయ్య,శ్రీనివాస్, శ్రీనివాస్,మల్లేశం, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరులో జాతిపిత వర్ధంతి వేడుకలు



నంగునూరు, జనవరి 30 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెలను అభివృద్ధి చేసే దిశగా పలు పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. దేశానికి పల్లెలు పట్టుగొమ్మలని పల్లెలు అభివృద్ధి చెందితే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్నారని తెలిపారు. గాంధీజీ ఆశయాల సాధన దిశగా సిఎం రేవంత్ రెడ్డి పథకాలను అమలు పరిచే విధంగా పాలన కొనసాగుతోందని చెప్పారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్, నాయకులు నాగరాజు, చెలికాని యాదగిరి, శివ గౌడ్, వెంకట్ రెడ్డి, పవన్ కుమార్, ఇమ్రాన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఎంపీఓలతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్

జనవరి 30 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజిల్లాలోనీ ఆయా మండలాల వారీగా హౌస్ టాక్స్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే మండలాల్లోని గ్రామాల వారీగా ఏ గ్రామంలో చెత్త సేకరణకు ట్రాక్టర్లు తిరుగుతున్నాయి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో హౌస్ టాక్స్ వందశాతం పూర్తి చేయాలని కావున పంచాయతీ సెక్రెటరీ కారోబార్లు క్షేత్రస్థాయిలో హౌస్ టాక్స్ పూర్తిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అలాగే ప్రతి గ్రామంలో ఉదయం 6, గంటల నుండి చెత్త ట్రాక్టర్లు క్షేత్రస్థాయిలో తిరిగి చెత్త సేకరించాలని ఎంపీఓ లకు ఆదేశించారు.అలాగే ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిందని రాబోయే మూడు రోజుల్లో ప్రభుత్వ ఆఫీసులో ప్రవేట్ ప్లేసులో ఫ్లెక్సీలు హోర్డింగ్లు గోడ పైన రాసి వున్నవి పూర్తి స్థాయిలో తొలగించాలని. గోడలపై కలర్ వేయించాలని అధికారులకు ఆదేశించారు. మరియు ఎమ్మెల్సీ ఎలక్షన్ తో పాటు ప్రభుత్వం స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లయితే స్థానిక ఎలక్షన్లకు కూడా అధికారులందరూ మీ




పరిధిలో ఉన్న సిబ్బందిని గాని పోలీస్ స్టేషన్లో ముఖ్యంగా ఓటర్ లిస్ట్ ను సిద్ధం చేసుకోని ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, డిపిఓ మధన్ మోహన్ డిఆర్డిఓ రఘువరుణ్ ఎంపీడీవోలు ఎంపీఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నీ హెచ్చరిస్తున్న బాబా సాహెబ్ అంబేద్కర్ వారసులు

మల్లాపూర్ జనవరి 30 2025 (తెలంగాణ పత్రిక ) ప్రజా యుద్దానౌక గద్ధార్ పై అనుచిత వాక్యాలు మాట్లాడిన బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి అని నడికూడా గ్రామంలో మాల మహనీయుల సంఘం అధ్యక్షులు తూర్పు రాజన్న డిమాండ్ చేసారు లేదంటే ఉద్యమనికి పిలుపునిస్తాం అని అన్నారు ఈ క్రమంలో తల్వార్ ఫ్రేమ్ మాధమేక్కి మాట్లాడుతున్న బండి సంజయ్ గద్ధార్ గురించి మాట్లాడే స్థాయి నీకు ఉందా బండి సంజయ్ గద్దర్ ఎన్ని హత్యలు చేసారో మాకు మా తెలంగాణ ప్రజలకు వివరణ ఇవ్వాలి అలానే మతం మత్తులో ఉండే వానికి మానవతా భావజాలం ఎలా అర్థం అవుతాది నీకు రాబోయే కాలంలో రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తలారి వినీత్, రాము,రాజేశ్వర్, రాజు కుమార్, ప్రశాంత్, ప్రసాద్,



మోహన్ , రాజేశ్వర్, లద్దు,నరేష్ లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమర యోధులకు ఘన నివాళి

**-మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు.**

**-మౌనం పాటించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల, జనవరి30,(తెలంగాణ పత్రిక)జాతిపిత, స్వాతంత్ర్య సమర యోధుడు మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం స్వాతంత్ర్య సమర యోధులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా శాఖల ఉన్నతాధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నివాళి అర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం వారు పోరాడిన తీరు, సేవలను కొనియాడారు.



కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో గ్రానైట్ లారీ బీభత్సం

వేములవాడ జనవరి 30 తెలంగాణ దినపత్రికవేములవాడలో బుధవారం రాత్రి గ్రానైట్ లారీ బీభత్సం సృష్టించింది. పట్టణంలోని మొదటి బైపాస్లోని కరెంట్ స్తంభాన్ని గ్రానైట్ లారీ వేగంగా ఢీకొట్టింది. ఆ స్తంభం లారీకి వెనుక భాగంలో తగిలి తిప్పాపూర్ లోని గీతా భవన్ హోటల్ ఆవరణలోని ఇళ్లల్లోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో వాహనాలు, షెడ్లు, సామగ్రి ధ్వంసం అయ్యాయి. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.మొదటి బైపాస్ రోడ్డు నుండి వస్తు మహాలక్ష్మి వీధిలోని విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి మరి లాక్కొచ్చిన లారీఆగకుండా ములవాగుబిడ్జి పై సైతం డివైడర్లను ఢీకొట్టిన లారీ.రాత్రి ఎక్కువ కావడంతో రహదారిపై ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు సంఘటనా స్థలానికి చేరుకొని డ్రైవరును అదుపులోకి తీసుకొన్న పోలీసులు



# కాంగ్రెస్ ప్రభుత్వం 6 హామీలను నెరవేర్చాలి ..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 30:కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్? గుప్తా డిమాండ్ చేశారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిగాల మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్? ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తయ్యిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 అబద్ధపు హామీలను ఇప్పటికైనా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ నీతూ కిరణ్, నుడా మాజీ ఛైర్మన్? ప్రభాకర్, బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.



# గద్దర్ ను విమర్శించేస్థాయి బండి సంజయ్ కి లేదు

**- తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ దే కీలక పాత్ర**

**- కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అకినపల్లి శ్రీకాంత్**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( జనవరి 30 ) ప్రజా యుద్ధ నౌక గద్దర్ ని అవమానించేలా కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ అనుచిత వాఖ్యలు చేయడం సరైనది కాదని కమలాపూర్ యువజన కాంగ్రెస్ నాయకులు అకినపెల్లి శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సాహిత్య రూపకల్పం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్యపరుస్తూ పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. బీజేపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డు ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షి గా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. గద్దర్ బీజేపీ వాళ్లని ఎవరినైతే



చంపినారో వాళ్ళ పేర్లు కూడా చెప్పాలని బిజెపి చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. గాంధీని చంపిన గాడ్సేది బిజెపి ఆర్ఎస్ఎస్ కాదా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. బీజేపిది హత్య రాజకీయల చరిత్ర అని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలో హిందుత్వం పేరుతో అనగారిన వర్గాల ప్రజలను గుజరాత్ ,ఉత్తర ప్రదేశ్ ,రాష్ట్రాలలో మారణహోమం చేసిన బీజేపీ ఈ దేశానికి ప్రమాదమని ఆయన అన్నారు. దేశం లో జరిగిన ఏ పోరాటంలో బీజేపీ పాత్ర లేకున్నా చరిత్రను వక్రీకరించడంలో బిజెపి నీచ రాజకీయలు చేస్తుందని అన్నారు. బండి సంజయ్ బహిరంగగా తన మాటలను వెనక్కి తీసుకోవాలని , లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారని ఆయన అన్నారు.

# బిజెపి లో చేరిన కెనడా నివాసి నిర్మలదేవి..

సూర్యాపేట,జనవరి 30,(తెలంగాణపత్రిక) సూర్యాపేట జిల్లాకు చెందిన ప్రవాస భారతీయలు తన్నీరు నిర్మలదేవి భారత దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి దిశలో బాటలు వేయిస్తున్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ,దేశాన్ని పాలిస్తున్న బిజెపి పార్టీ పట్ల నమ్మకంతో ఆకర్షతులైనా రు.తాను కూడా సేవ చేయాలనీ,తెలంగాణ రాష్ట్ర నికి వచ్చి బీజేపీ రాష్ట్ర నాయకులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో పార్టీ చేరారు.పార్టీ లో చేరిక సహకరించిన రాష్ట్ర నాయకులు బూర మాల్సూర్ గౌడ్,తుక్కని మన్మధరెడ్డి లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు



# మహాత్మా గాంధీకి వినతి పత్రాలు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 30)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటితో 420,రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో.. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బోయినిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేయడం జరిగింది..ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని 420 రోజులైనా అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా.. ఈరోజు బోయినిపల్లి మండలంలోని నిలోజిపల్లి గ్రామ బస్టాండులో గల గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బీఆర్ఎస్ నాయకులు మాజీ వైయస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, వర్ధవెల్లి మాజీ సర్పంచ్, లు అరపల్లి రాజు, చింధం రమేష్, గీత మల్లారెడ్డి, బిఆర్ఎస్ సోషల్ మీడియా



కమల్ గౌడ్, అనుముల రాంరెడ్డి యూత్ నాయకులు,గూడ బాలకిషన్,కొనుకటి కమలాకర్, కొనుకటి అంజన్ కుమార్,కట్ట లింగయ్య, బి సి సెల్ గురజాల కోటి, గోగిరి తిరుపతి రెడ్డి, బుర్ర పూర్ణచందు, ముదాం కమలాకర్ దయ్యాల రాయమల్లు

# మృతుడు బిచ్చ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మాలోత్ కవిత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, మచ్చర్ల గ్రామం, రేగడి తండతెలంగాణ ఉద్యమకారులు, బి ఆర్ ఎస్. రాష్ట్ర సీనియర్ నాయకుడు బానోత్ రవికుమార్ తండ్రి బిచ్యా నాయక్ (86) అనారోగ్యంతో మృతిచెందగా, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రవికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన, మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత. ఈ కార్యక్రమంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, మహబూబ్ పాషా, మురళీధర్ రెడ్డి, జలగం సంపత్ రావు , నూకల సురేందర్ యాదవ్, చీదూరు వెంకన్న, ఎడ్ల రమేష్ ,భూక్యా సురేష్ , నాగరాజు, సంజీవ, గోపి నాయక్,



ప్రభాకర్, యాదగిరి, అశోక్, చీదురు అనిల్, రాంబాబు , ప్రభాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

మల్లాపూర్ జనవరి 30 2025 (తెలంగాణ పత్రిక) స్థానిక మండల కేంద్రంలో నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ తెలంగాణ పత్రిక క్యాలెండను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం మా విజన్ అనే నినాదంతో స్థాపించిన సంవత్సరం నుండి ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ఉంటూ అన్ని కార్యక్రమాలను ఎప్పటికప్పుడు రోజువారి జరిగే అనేక అంశాలను, వాస్తవిక దృక్పదాలను ప్రజలకు చేరవేస్తూ ఒక వంతెన లాగా మంచి చెడులను విశ్లేషిస్తూ ఎల్లప్పుడూ ప్రజలను చైతన్య పరుస్తూ పత్రిక



రంగంలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న తెలంగాణ పత్రిక రంగాన్ని ఆయన అభినందించారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కాటి పెల్లి సరోజన ఆదిరెడ్డి. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తోటశ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రమేష్, నరేష్,దశరెడ్డి,రాజారెడ్డి, మండల బీఆర్ఎస్ కార్యకర్తలు, పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

-420 రోజులు అయిన హామీలు నెరవేర్చరా

ముస్తాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక) మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి వినమ్ర అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేంద్ర మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి గురువారం రోజు కి 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో. గురువారం రోజున మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా...ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు , మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, ఉమ్మడి జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,ముస్తాబాద్ మాజీ సర్పంచ్లు గాండ్ల సుమతి, నల్ల నర్సయ్య, మాజీ కో అప్షన్ మెంబర్ అన్వర్,మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్, ముస్తాబాద్ యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, మహిళ నాయకురాలు దబ్బేడా రేణుక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల రాజు, దొరగొల్ల బాలయ్య, పల్లె సత్యం గౌడ్, కోడె శ్రీనివాస్,కంచం నర్సింలు పుల్లూరి శ్రీనివాస్,గుణశేఖర్,వంగూరి దిలీప్,బద్ద వెంకటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 30దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు.అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,



అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**-నుడా చైర్మన్ కేశవ్ వేణు**

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 30 ఈ రోజు భారత జాతిపిత మహాత్మా గాంధీ గారి 77వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంతో కీలకమని,శాంతియుతంగా ప్రేమను అందిస్తూనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని ఆయన అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి దేశ పౌరులకు ఆదర్శంగా నిలిచిన మహాత్మా గాంధీ జీవిత చరిత్రను కనుమరుగు చేసే విధంగా ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం చూస్తుందని, పిల్లలు చదువుకునే పుస్తకాల నుండి మహాత్మా గాంధీ జీవిత చరిత్ర ను తీసేసి ప్రయత్నం చేస్తున్నారని కానీ మహాత్మా గాంధీ జీవితం పిల్లలు ఎంతో స్ఫూర్తిదాయకం అని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ బావజాలాలు కలిగిన గాడ్సే మహాత్మా గాంధీ ని చంపితే అదే ఆర్ఎస్ఎస్ భావజాలాలను కలిగిన బిజెపి గాడ్సేను గొప్ప వ్యక్తిగా చిత్రీకరిస్తూ మహాత్మా గాంధీ కీర్తిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని కానీ ఆకాశం పై ఉమ్మివేస్తే అది వారిపైనే పడుతుంది అని బిజెపి నాయకులు గుర్తుంచుకోవాలని, మహాత్మా గాంధీ ఆలోచనలు సేవలు ఆయన చేసిన మంచి పనులు ఎన్నటికీ



దేశ ప్రజలు మరిచిపోరని దేశ యువకులు మహాత్మా గాంధీ ఆలోచనలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని, మహాత్మా గాంధీ కి మరొకసారి కేశవ వేణు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా సేవదళ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్టీ అధ్యక్షులు జాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిలు, అవీన్,మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, గాజుల సుజాత, మలైకా బేగం, లవంగ ప్రమోద్, ఆకుల మహేందర్,కోనేరు విజయలక్ష్మి, ఆశబీ, ఆడే ప్రవీణ్ కుమార్,అపర్ణ,విజయ రాణి, ముశ్న పటేల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# 2 నిమిషాలు మౌనం పాటించిన అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ ( అడ్మిన్ )

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 30 నిజామాబాద్ ఇంచార్జి పోలీస్ కమిషనర్ సి.హెచ్.సింధు శర్మ, ఐ,పీ,ఎస్., ఆదేశానుసారంగా నేడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉదయం 11 గంటల సమయంలో అదనపు డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) జి.బస్వా రెడ్డి ఆధ్వర్యంలో 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు డిప్యూటి కమీషనర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మహనియులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ,పోరాడి ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం కోసం స్మరించుకొనుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు నేడు వారికి 2 నిమిషాల మౌనం పాటించడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆఫీస్ సూపరింటెండెంటులు, శంకర్ , అమీద్ అబ్దుల్ బషీర్ , వనజ రాణి ,పోలీస్ కార్యాలయం సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, సి.సి.ఆర్.బి, సి.ఐ. మరియు ఎస్.ఐ,సిబ్బంది, రిజర్వ్ ఇన్స్పెక్టర్,



స్పెషల్ పార్టీ, మరియు మహిళా సిబ్బంది, హొమ్ గార్డ్ సిబ్బంది , హాజరు అయినారు. అని తెలిపిన కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్.

# మహాత్మా గాంధీకి వినతి పత్రం అందజేత

బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలోపెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జనవరి 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో మహాత్మా గాంధీ కి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 420 హామీలను ఇస్తామని హామీ ఇచ్చి, 420 రోజులు పూర్తయిన, ఈరోజు వరకు అమలు పరచలేని ఈ ప్రభుత్వానికి నిరసనగా, ఈరోజు మహాత్మా గాంధీ విగ్రహానికి భారత రాష్ట్ర సమితి గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో, వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఛీదురు వెంకన్న, మండల ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్, ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, బత్తుల యాదగిరి, ఎడ్ల రమేష్, సంపంగి రాములు, మండల కుమార్, నూకల అశోక్,



మద్రిమిట్ట ఉపసర్పంచ్ వల్లపు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లుగారి నర్సాగౌడ్ కు సన్మానం..

**-గౌడ సంఘం అధ్యక్షులు సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో**

తెలంగాణ పత్రిక గంభీరావుపేట జనవరి 30 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గీతా పారిశ్రామిక సహకార సంఘం నెంబర్ (1 ) సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రోజున తెలుగు వెలుగు నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ కు సన్మానం చేశారు నర్సా గౌడ్ సుదీర్ఘకాలంగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయస్థాయి నంది అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. దీంతో మా అభాగ్యుల వృద్ధుల ఆశ్రమంలో నర్సాగౌడ్ కు గౌడ సంఘం అధ్యక్షులు సుమన్ గౌడ్, నాయకులు నారాయణ గారి కిష్టాగౌడ్, గడ్డపురం బిక్షపతి గౌడ్, ఆశయ గారి రమేష్ గౌడ్, పాపగారి రాజు గౌడ్, గడ్డపురం శంకర్ గౌడ్ లు శాలువా కప్పి




సన్మానం చేశారు అనంతరం మా అభాగ్యుల వృద్ధులకు బిస్కెట్లు పంపిణీ చేశారు

# మహాత్మాగాంధీ కి ఘన నివాళి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 30 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజున మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు మహాత్మా గాంధీ అమరహే అంటూ నినాదాలు చేశారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా శంకర్. ఏఎంసి డైరెక్టర్ భూక్యావిటల్. సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్, గోపయ్య గారి లక్ష్మీనారాయణ గౌడ్, అక్కపెల్లి బాలయ్య,జంగం రాజులు, ఎల్ల బాలకృష్ణ, జంగా కాశీ రాములు, చంద్రం యాదవ్, యండి యదుల్లా,దెశెట్టి రాజశేఖర్ తోపాటు పార్టీ శ్రేణులు గ్రామ



ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# 420 హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం.

**-బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు జంపన్న.**

ఏటూరునాగారం(గోవిందరావుపేట) జనవరి30 తెలంగాణ పత్రిక ములుగి జిల్లా స్టాపర్ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, ములుగు జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ఆదేశం తో గోవిందరావుపేట మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు లకావత్ నరసింహ మరియు గోవిందరావుపేట మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పాలనా- 420 హామీలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన బిబి. ఆర్. ఎస్. ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న మండల కమిటీ నాయకులతో కలిసి గాంధీ చిత్రపటంతో అయ్యా గాంధీ ప్రజలకు బుటకపు హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి వంద రోజులల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తా అని చెప్పి ఇప్పుడేమో పూటకో మాట గడియకో చేష్టలు చేస్తున్న రేవంత్ రెడ్డి ఎలాగూ ప్రజల గోడు పట్టించుకోవడం లేదు.కావున గాంధీ కుటుంబానికి సన్నిహితులు ఐనా మీరు రేవంత్ రెడ్డి కి మేల్కొలపే విధంగా చేసి ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చవిధంగా చెయ్యాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీ పుస్తకాన్ని మండల నాయకులతో కలిసి భూక్య జంపన్న ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోమాజీ .



ఎంపీటీసీ స్వరూప ,మాజీ ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు,మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య , మాజీ సర్పంచ్ భూక్యా దేవా మాని హేమాద్రి మాజీ ఎంపీటీసీ చందులాల్ గారు, రెడ్ల శ్రీనివాస్ ,ఉద్యమ నాయకులు ఊట్ల మోహన్ ఎండి ఫకృద్దీన్ ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్ , కె ఇంద్రా రెడ్డి , తాటికొండ శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి , అజ్మీర బిక్కు, మాలోత్ గాంధీ , జి. వెంకన్న, రాజాలు, సీనియర్ నాయకులు కొండి రమేష్ , హనుము, వెంకన్నగారు, గట్టు ధర్మయ్య , నిమ్మగడ్డ శ్యామల్, పూర్ణ చందర్ , జన్ను సుధాకర్ , కంపాటి కృష్ణ , ఎండి బాబర్ , పోరిక ఫణి కుమార్, వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ , కన్నెబోయిన విక్రమ్ ,ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు..

# కుష్టు వ్యాధి నిర్మూలన మనందరి బాధ్యత..

**-మెడికలాఫీసర్ డా.సురేష్.**

తెలంగాణ పత్రిక,ఇనుగుర్తి జనవరి 30: లెప్రసీ వ్యాధిపై అవగాహన కల్పిస్తామని,కుష్టి వ్యాధి గ్రస్తులను ఆప్యాయతతో వ్యవహరిస్తూ చికిత్స అందిస్తామని స్థానిక పీహెచ్సీ మెడికలాఫీసర్ డా.సురేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గురువారం ప్రతిజ్ఞ చేశారు. ఓపి పేషెంట్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా.సురేష్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ వర్ధంతి రోజు అవగాహన,కుష్టు పై ప్రతిజ్ఞకార్యక్రమం ఉంటుందన్నారు,ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి దేశం నుంచి లెప్రసీ నిర్మూలనకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో హెచ్ బి కృష్ణకుమారి, స్టాఫ్ నర్స్ సంధ్య,ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు,108 సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకుడికి నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్,జనవరి 30 (తెలంగాణపత్రిక)నూతనకల్ మండలం పెదనేమిల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు వేముల రాము తండ్రి వేముల శివయ్య అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం జరిగింది. తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిదర్ రెడ్డీ వారికీ నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్,నియోజకవర్గం యూత్ నాయకులు మూడ్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బంది

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 30:- గాంధీజి వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపీఎస్ సూచనలతో జిల్లా అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి గాంధీజి దేశానికి చేసిన సేవలు స్మరించుకుంటూ రెండు నిమిషాలు జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ తో పాటు డిపిఓ, ఏ.ఒ ఏండి యూనిస్ అలి, ఆర్ఐ, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ, డిపిఓ, ఐటీ కోర్, డి.సి.ఆర్బి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 30:- సోన్ మండలం సిద్దుల కుంట గ్రామంలోని సిద్దుల కుంట ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి రామారావు గురువారం సందర్శించారు. ఉదయం పదవ తరగతికి నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను గురించి విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ప్రార్థన ముగిసిన అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి రికార్డులను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి తగిన ప్రణాలికతో ముందుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందజేశారు. మధ్యాహ్న భోజనంలో పరిశుభ్రతతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కడారి దశరథ్, చంద్రశేఖర్ రావు టి నరేందర్, బి నరేందర్, భూమా రెడ్డి ముర్తూజాఖాన్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికురాలిని ఢీకొట్టిన ఒకరికి రెండు రోజుల జైలు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 30 మున్సిపల్ కార్మికురాలిని ఢీకొట్టిన ఆటో డ్రైవర్?కు కోర్టు రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు నాలుగో టౌన్ ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. నగరంలోని బ్యాంకు కాలనీ వద్ద గల ఉప్పల మల్లయ్య పెట్రోల్ పంపు వద్ద రోడ్డుపై మున్సిపల్ కార్మికురాలు పనిచేస్తుండగా.. ఆటో డ్రైవర్ మాజీద్ మద్యం మత్తులో ఢీకొట్టాడు. పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా.. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

## గెలుపోటములు సహజం

**-సందీప్ కుమార్**

ఊరుకొండ జనవరి 30 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా ఊరుకొండ క్రికెట్ ప్రీమియం లీగ్-4 నిర్వహించడం జరిగింది, ఈ టోర్నమెంట్ లో విజయం సాధించిన జెట్టులకు నవభారతి డిఫెన్స్ కి కంఠం శ్రీశైలం 15116/-బండి వారియర్స్ సందీప్ కుమార్(మున్న) 7116/-రూపాయలతో పాటు షీల్డ్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ క్రీడల నిర్వహణలో ప్రతి ఊరుకొండ మండలంలో ప్రతి గ్రామంలో క్రీడాకారులను మట్టిలో ఉన్న మాణిక్యాలను వెలికి తీయడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. క్రీడలకు మరియు సహకరించిన మేనేజ్మెంట్ క్రీడాకారులకు గెలుపొందిన క్రీడాకారులకు గ్రామా పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవ భారతి డిఫెన్స్ జట్టు, బండి వారియర్స్ జట్టు, విఎస్ఆర్ జట్టు, ఏవి జట్టు, క్రీడాకరులు మరియు గ్రామ పెద్దలు జిల్లా మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు రోజుల పాటు రైల్వేగేట్ మూసివేత..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 30:రైల్వే మరమ్మతుల నిమిత్తం నిజామాబాద్? శివారులోని మామిడిపల్లి రైల్వేగేట్?ను వారం రోజుల పాటు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 2 నుంచి 8వ తేదీ వరకు రైల్వేగేట్? మూసి ఉంటుందని.. వాహనదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యక్తి అనుమానాస్పద సంచారం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 30
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న హాస్టల్లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరించడాన్ని వైద్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నాలుగో అంతస్తులోకి వెళ్లినట్లు వైద్యులు ఫిర్యాదు చేశారు.

## పొలం దున్నుతుండగా ట్రాక్టర్ బోల్తాపడి యువ రైతు మృతి



రాయికల్ మండల రామాజీపేట గ్రామానికి చెందిన ఇద్దం నవీన్ రెడ్డి (33)పొలం దున్నుతుండగా ట్రాక్టర్ బోల్తాపడి మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఇద్దం నవీన్ రెడ్డి తన కెజివిల్ ట్రాక్టరును తీసుకెల్లి రామాజీపేట్, కుమ్మరి పల్లి గ్రామాల మధ్య గల తన స్వంత వ్యవసాయ భూమిలో వరి నాట్ల కోసం పొలం దున్నుతుండగా ట్రాక్టర్ బురదలో దిగబడింది. ట్రాక్టర్ నుండి కెజివిల్ తొలగించే క్రమంలో ట్రాక్టర్ బోల్తాపడి నవీన్ మీద పడింది. దాంతో బురదలో కూరుకుపోయి నవీన్ ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందాడు. నవీన్ కు భార్య, నాలుగేళ్ల కూతురు, ఏడాదిన్నర కుమారుడు ఉన్నారు. ఏడాది క్రితం నవీన్ తండ్రి మృతిచెందడంతో అప్పటినుండి ఇంటికి పెద్ద దిక్కుగా కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ఇప్పుడు ఆయన కూడా మృతిచెందడంతో ఆ కుటుంబంలో మరియు గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడి తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

# గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేసిన మంగపేట మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు

### -420 హామీలు - నేటికీ 420 రోజులు -కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

మంగపేట,జనవరి,30 (తెలంగాణ పత్రిక)మండల అధ్యక్షులు కుదుముల మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. బీ ఆర్ ఎ స్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. 2021 లోనే మా ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి. ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారు. గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షట్టణంలో 75 వేలు నుంచి 2.50 లక్షలకు పెంచారు. మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచడం జరిగింది. కుటుంబానికి 20 కేజీలు ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇచ్చాము. 2.5 ఎకరాలు ఉన్న మాగాణి భూమిని 3.5 ఎకరాలకు పెంచాము. 5 ఎకరాలు ఉన్న చెలక భూమిని 7.5 ఎకరాలకు పెంచాము. ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశాము. రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదు. కానీ రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.

బాండ్ పేపర్లు, అఫిడవిట్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారు.. గోబెల్ సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారు. అశోక్ నగర్ లో తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు. ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాము. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ ని, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు, మోసపోయిన ప్రజల తరుపున మా బిఆర్ఎస్ పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశావు. మేము అధికారంలో ఉన్నప్పుడు కరోనా నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని మా కెసిఆర్ 28,275 కోట్ల రుణమాఫీ చేసింది. రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి అంటున్నావు. రైతు కూలీలకు 12 వేలు అన్నది భూటకం. అప్పుడు రైతు బంధు 10 వేలు బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదు. రైతు బంధు సంవత్సరానికి రెండు విడుతలుగా క్రమం తప్పకుండ ఎకరాకు 10 వేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసిన ఘనత మా కెసిఆర్ ప్రభుత్వానిది. మీ అబద్దపు హామీలను నమ్మినా ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకొచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మా కెసిఆర్ ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ. చెనేతలకు ఉపాధి కల్పించి వారికీ ఆర్థిక సహాయం అందించేవారు. ఇ ప్పు డ ు ఆడపడుచులకు బతుకమ్మ చీరలు లేవు, చేనేతలకు ఉపాధి కూడా లేదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో 30 మందికి పైగా చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారు



గ్రామ సభలల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారుఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బిఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నారు. అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ , జిల్లా నాయకులు తాటి కృష్ణ,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కుర్బన్ ఆలీ, జిల్లా మహిళ నాయకురాలు కొమరం ధనలక్ష్మి,మహిళ మండల అధ్యక్షురాలు, గోస్కుల లక్ష్మి, మహిళలు, కాటూరి సుగుణ, అనురాధ పిఎసిఎస్ డైరెక్టర్లు, అచ్చ సత్యనారాయణ, సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, సింగారిబోయిన నర్సయ్య ,పార్టీ నాయకులు గాదె శ్రీనివాస్ చారి, పబ్బోజు సత్యనారాయణ చారి,ఇదునూరి రవీందర్, చల్లగురుగుల తిరుపతి,మార్పుల వెంకట్ రెడ్డి, మాలికంఠ శంకర్, నిమ్మగడ్డ ప్రవీణ్, హుస్సేన్, ,అయూబ్,బుట్టో, అన్వర్,, పంజాల సత్యం,పంజాల సత్యనారాయణ, గుడిసేవ నాగేశ్వరావు,కర్రీ శ్రీను , బత్తుల వెంకన్న, కొంకతి బిక్షపతి, మాటూరి సోమయ్య, కుంజ వెంకటేశ్వర్లు, గంగుల శ్రీను ,గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ,చంద్రరావు,పండా శ్రీనివాస్, పుల్లారావు ,మునిగాల సాంబులు, పొదేం రాంబాబు, పగడాల వెంకట్ రెడ్డి ,యూత్ నాయకులు ముప్పారాపు సందీప్, సుంకోజు ప్రశాంత్ ,బొడ ప్రసాద్, లంజపల్లి సారయ్య ,ఆది, సోషల్ మీడియా వారియర్స్ బీస సాంబయ్య,గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్,మునిగాల నరేష్, బియ్యని శ్రీను తదితరులు పులుగోన్నారు

# సామాజిక -మానసిక భావోద్వేగాల అదుపు- విద్యార్థుల భవిషత్ కి బంగారు బాట

చిగురుమామిడి,జనవరి30 (తెలంగాణ పత్రిక):పిల్లల సమగ్ర సామాజిక -మానసిక భావోద్వేగాల పైన ఇప్పుడు ప్రపంచమంతా చర్చలు మొదలుపెట్టారు ఎందుకు అంటే పిల్లల మానసిక భావోద్వేగాలు అదుపులో ఉంటె వారి చదువులో కానీ వారి జీవితం లో కానీ మంచి నిర్ణయాలు తీసుకోవటం లో ఏ ఎస్ ఈ ఎల్ అనేది ఎంతో కీలకం వారి విద్యా నైపుణ్యాలు పెంచుకోవటం లో కూడా కీలకం అని పరిశోధనలు మనకి తెలియజేస్తున్నాయి అందుకే తెలంగాణ ప్రభుత్వం విద్యా శాఖ వారు ఇటీవల మీటింగ్ లో ఢిల్లీ తరహా లో పిల్లల మానసిక బావోద్వేగాలలో చైతన్యం తీసుకురావాలని ప్రణాళికలు రచిస్తున్నారు అన్ని కుదిరితే ఎంపిక చేసిన పాఠశాలల్లో ఏ రకమైన చైతన్యం చేయటానికి అధికారులు సిద్ధంగా ఉన్నారు ..అయితే అసలు ఈ సామాజిక మానసిక భావోద్వేగాలు అంటే ఏమిటి ఇవి పిల్లలలో ఎలా వారి విద్యా జీవితానికి మంచి దారులు ఎలా వేస్తాయి తెలుసుకుందాం ..
సామాజిక-భావోద్వేగ అభ్యాసం అనేది స్వీయ-అవగాహన, స్వీయ-నిర్వహణ, సామాజిక అవగాహన, సంబంధాల నైపుణ్యాలు బాధ్యతాయుతమైన నిర్ణయం తీసుకోవడానికి సంబంధించిన నైపుణ్యాలను పొందే ప్రక్రియ. ఇది 5-17 ఏళ్ల పిల్లలకు కీలకం, ఎందుకంటే ఇది భావోద్వేగ శ్రేయస్సును ప్రోత్సహిస్తుంది, సామాజిక నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది విద్యా పనితీరును మెరుగుపరుస్తుంది, జీవితంలోని వివిధ అంశాలలో విజయం సాధించడానికి వారిని ఏర్పాటు చేస్తుంది. అంతే కాకుండా%ొ
%సాంఘిక-భావోద్వేగ అభ్యాసం (ఎస్ ఈ ఎల్) అనేది పిల్లల సమగ్ర అభివృద్ధి, విద్యాపరమైన విజయానికి మించిన నైపుణ్యాలు సామర్థ్యాలను పెంపొందించడంలో కీలకమైన అంశం. 5 మరియు 17 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు కౌమారదశకు, వారి మానసిక శ్రేయస్సు, సామాజిక పరస్పర చర్యలు వృద్ధిని రూపొందించడంలో ఎస్ ఈ ఎల్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఈ ఆర్టికల్ ద్వారా మేము ఈ వయస్సు వారికి ఎస్ ఈ ఎల్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ దాని ప్రధాన సామర్థ్యాలను , పాఠశాల ఇంటి వాతావరణం లో ఎస్ ఈ ఎల్ ప్రోగ్రాం అమలు చేయడానికి సమర్థవంతమైన వ్యూహాలను ఇక్కడ తేలుతున్నాం, 5-17 పరిధిలోని వివిధ వయస్సుల సమూహాల ప్రత్యేక అవసరాలను పరిష్కరిస్తాము, దీని సవాళ్లు , ఎస్ ఈ ఎల్ ప్రోగ్రామ్ల ప్రభావాన్ని అంచనా వేయడానికి పద్ధతులను కూడా ఇక్కడ తెలపటం జరిగింది ఎస్ ఈ ఎల్ ని అర్థం చేసుకోవడం ప్రోత్సహించడం ద్వారా, జీవితంలోని



సంక్లిష్టతలను సులభతరం చేయడానికి వ్యక్తిగతంగా, విద్యాపరంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలను మన పిల్లలకి ఏ ఎస్ ఈ ఎల్ ప్రోగ్రాం ద్వారా అందించవచ్చు .అసలు ఈ సామాజిక-భావోద్వేగ అభ్యాసం అంటే ఏమిటి?సామాజిక-భావోద్వేగ అభ్యాసం, లేదా ఎస్ ఈ ఎల్, ఒక చక్కటి విద్యకు రహస్య పదార్థం వంటిది. ఇది విద్యావేత్తలకు మించిన అవసరమైన జీవిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుంది. ఎస్ ఈ ఎల్ పిల్లలు యుక్తవయస్కులకు వారి భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి నిర్వహించడానికి, సానుభూతిని పెంపొందించడానికి సానుకూల సంబంధాలను ఏర్పరచుకోవడానికి సహాయపడుతుంది. ఇది పాఠశాలలో, మానవ సంబంధాలలో తరువాత వారి కెరీర్లో విజయం సాధించడానికి అవసరమైన సాధనాలతో యువ మనస్సులను సన్నద్ధం చేయడం గురించి ఇది తెలుపుతుంది. 5-17 ఏళ్ల పిల్లలకు ఎస్ ఈ ఎల్ ప్రయోజనాలు చూసినట్లయితే%ొా%.1 విద్య లో వారి పనితీరు మెరుగుదల ఉంటుంది .మీ కోసం ఇక్కడ ఆశ్చర్యకరమైన గణిత సమీకరణం ఉంది: ఎస్ ఈ ఎల్ ం విద్య = మెరుగైన గ్రేడ్లు. పిల్లలు యుక్తవయస్కులు ఎమోషనల్ ఇంటెలిజెన్స్లో బలమైన పునాదిని కలిగి ఉన్నప్పుడు, వారు తమ చదువులపై బాగా దృష్టి పెట్టగలుగుతారు, వారి సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు మరియు పాఠశాల జీవితంలోని హెచ్చు తగ్గులను నిర్వహించగలుగుతారు. వాస్తవానికి, ఎస్ ఈ ఎల్ మెరుగైన విద్యా పనితీరు అధిక పరీక్ష స్కోర్లకు దారితీస్తుందని అధ్యయనాలు చూపించాయి. కాబట్టి, తదుపరిసారి మీరు గమ్మత్తైన బీజగణిత సమస్యతో పోరాడుతున్నప్పుడు, కొద్దిగా భావోద్వేగ మేధస్సు మాత్రమే పరిష్కారం కావచ్చని గుర్తుంచుకోండి. 2 మెరుగైన భావోద్వేగ శ్రేయస్సు పెంపొందించుటకు :..ముఖ్యంగా ఆ యుక్తవయసులో జీవితం భావోద్వేగాలతో ఉంటుంది. కానీ భయపడవద్దు, ఎందుకంటే భావోద్వేగ స్థిరత్వం మద్దతును అందించడానికి ఎస్ ఇ ఎల్ అనే ఒక గొప్ప ప్రోగ్రాం ఉంది. యువకులకు వారి భావోద్వేగాలను ఆరోగ్యకరమైన రీతిలో ఎలా అర్థం చేసుకోవాలో వ్యక్తీకరించాలో నేర్పడం ద్వారా, ఈ ఎస్ ఈ ఎల్ ఒత్తిడి, ఆందోళన నిరాశను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మీలో వ్యక్తిగత భావోద్వేగ కోచ్ని కలిగి ఉండటం, జీవితంలోని హెచ్చు తగ్గుల ద్వారా మిమ్మల్ని ఉత్సాహపరిచేలా ఉంటుంది. 3 మెరుగైన సామాజిక నైపుణ్యాలు మానవ సంబంధాలు:..ఎప్పుడూ చెప్పడానికి సరైన విషయం తెలిసిన స్నేహితుడిని లేదా విభేదాలను పరిష్కరించడంలో మాస్టర్ అయిన క్లాస్మేట్ను గుర్తుంచుకోవాలా? అయితే వారు ఎస్ ఈ ఎల్ యొక్క మాస్టర్స్ కూడా కావచ్చు. సానుభూతి పొందడం, సమర్థవంతంగా కమ్యూనికేట్ చేయడం ఆరోగ్యకరమైన సంబంధాలను ఎలా పెంచుకోవాలో నేర్చుకోవడం ద్వారా, ఎస్ ఇ ఎల్ పిల్లలు యుక్తవయస్కులు సామాజిక సూపర్ స్టార్లుగా మారడంలో సహాయపడుతుంది. ఇది జీవిత ఆటకు ఒక దీక్షచి వంటిది, ఇక్కడ అర్థవంతమైన కనెక్షన్లను ఏర్పరుచుకోవడం బలమైన స్నేహాలను నిర్మించడం రెండవ స్వభావం అవుతుంది.

# సదాశివపేట లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సంగారెడ్డి గౌరవ శాసనసభ్యులు చింతా ప్రభాకర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 30)జాతిపిత మహాత్మాగాంధీ గారికి.. శిరస్సు వంచి పాదాభివందనాలు..ఓ మహాత్మా... ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు.. ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించు..ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు..ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు..ఓ మహాత్మా. మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం.. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం..
అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించిఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, %్రూజూ% చైర్మన్ రత్నాకర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, చీల మల్లన్న, పట్టణ పార్టీ కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కోడూరు ం ్ ఎ ే ం ష ్ , స ్ ం దీ , ం ్ రెడ్డి,మాజీవైస్చైర్మన్శ్రీధర్రెడ్డి,ఎంపిటిసిలుసత్యనారాయణ,భాస్కర్,



సుధాకర్, మాధవరెడ్డి, అహ్మద్, మాజీ కౌన్సిలర్లు సాతాన్ని శ్రీశైలం, ఆకుల శివకుమార్,ఇంద్రమోహన్ గౌడ్,విద్యాసాగర్ రెడ్డి,మోబిన్,షఫీ, నసీర్,కోడూరు అంజన్న, తాజా మాజీ సర్పంచ్లు మునిగే నవీన్,లక్ష్మారెడ్డి, నరేష్ గౌడ్,హనుమంత్ రెడ్డి, సలావుద్దీన్,తదితర మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించిన బిఆర్ఎస్ నాయకులు



హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక) మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ లోని కన్యకా పరమేశ్వరి ఆలయం ముందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక మహాత్ముని సేవలు కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మహనీయునికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అపరాజ ముత్యంరాజు, ప్రతాప్, తిరుమల్ రెడ్డి, తాళ్ల పెల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, రమాదేవి, సుశీల ,ఇమ్రాన్ ,డిష్ కుమార్, భాష బైన కుమార్, ఉమామహేశ్వర్, ప్రతాప మంజుల, కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు చింత శ్రీనివాస్, పంజాల శ్రీధర్, మోరే మధు, డిష్ రమేష్, అన్నయ్య, లింగం, దిల్ శీను, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



భీమారం జనవరి 30(తెలంగాణ పత్రిక ): మండల కేంద్రంలో గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు "సాయిని శ్రీకాంత్" జన్మదినం సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ... ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయు ఉండాలని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కాసిపేట రవి, గౌరవ అధ్యక్షులు పోగుల మల్లేష్, కోశాధికారి నంది శివ, జనరల్ సెక్రెటరీ గొల్లపల్లి మహేష్, జాయింట్ సెక్రెటరీ నూతి నాగరాజు , కార్యవర్గ సభ్యులు మంత్రి గజానంద్, నాంపల్లి చంద్రశేఖర్, కృష్ణమూర్తి, తదితరులు సభ్యులు పాల్గొన్నారు...

## గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



రాయికోడ్ తెలంగాణ పత్రిక జనవరి 30 ఆరు గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మరియు వంద రోజులలో పూర్తి చేస్తన్న హామీలు జనవరి 30 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతుంది. ఇచ్చిన 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది కావున నిరసనగా మండల కేంద్రంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి 12000 వేలకు కుదించి మండలానికి ఒక్క గ్రామానికి ఇచ్చి చేతులు దులుపుకుందని రైతులను పూర్తిగా మోసం చేసిందని ఆరోపించారు. అదే కాకుండా మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా అందిస్తామని చెబుతుంది.మరొసారి ఎన్నికల కోసమే ఇలాంటి జిమ్మిక్కులను పలుకుతుందని వాఖ్యలు చేశారు. ప్రజా పాలన కార్యక్రమాల చెప్పి ప్రజలను జిరాక్స్ సెంటర్లకు ఆఫీసులకు తింపడం తప్ప ప్రజలకు వాటితో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్ఠల్ వరం వైస్ చైర్మన్ తుకారం మండల యూత్ అధ్యక్షుడు అంజి గ్రామ అధ్యక్షుడు మల్లేశం శంసన్ దేవదానం బిచ్చప్ప సిద్ధప్ప తుంకుల విట్టల్ ఆర్ విట్ఠల్ సందీప్ స్వామి సంగమేశ్వర్ సుక్కుఈరప్ప రవి రాములు సంగమేశ్వర్ బేతయ్య ధర్మారెడ్డి రాజు ఆరిఫ్ రమేష్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం...

నర్సంపేట జనవరి 30 (తెలంగాణ పత్రిక) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం.నర్సంపేట బిఆర్ ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చి రేవంత్ సర్కారుకు కనువిప్పు కలిగే విధంగా చూడాలని ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజి ఎంపిపి నల్ల మనోహర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అన్ని హామీలు అమలు పూర్తి చేస్తామని చెప్పి నేటికీ 420 రోజులు పూర్తయిన ఇచ్చిన 420 హామీలు అమలు కాలేదని అన్నారు.గాంధీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో , సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో మహాత్మక కార్యక్రమాలు కేసీఆర్ నాయకత్వంలో చేపట్టారు .అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా జనవరి 30న నేటికి 420 రోజులు పూర్తిచేసుకుంటోంది.మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం



వెళ్లదీస్తున్నారు.ఇప్పటికైనా హామీలన్నీ హామలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి బండి రమేష్, మాజీ కౌన్సిలర్లు ఎండి పాషా, మండల శ్రీనివాస్, దేవోజు సదానందం, నాగిశెట్టి ప్రసాద్, రామసాయం సుధాకర్ రెడ్డి, బాణాల రాంబాబు, యువజన సంఘం పట్టణ కార్యదర్శి నాయని వేణు చందు, పైసా ప్రవీణ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరీ స్వామి, వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, సంపంగి సాలయ్య, మద్దెల సాంబయ్య, రచ్చ రఘు, చుక్క అనిల్, మంద ప్రసాద్, పెండెం వెంకటేశ్వర్లు, విద్యార్థి విభాగము అధ్యక్షుడు దేవోజు హేమంత్ నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం

**- ప్రభుత్వ పాఠశాలలో దుప్పట్లు, జంతికలు, ఆటబొమ్మలు, పంపిణీ**


వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జనవరి.30ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు వేటూరునాగారం మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ, ఖమ్మం వారు వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం, పాత్రపురం, ఉప్పెడు, వీరాపురం, వి.ఆర్.కె పురం ,వెంకటాపురం, మరి కాల కొత్తూరు, రామకృష్ణాపురం గ్రామాలలోనీ 1000 మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి వెంకటాపురం మండల పరిషత్ పాఠశాలలోనీరు పెద విద్యార్థిని విద్యార్థులకు, దుప్పట్లు, జంతికలు, ఆటబొమ్మలు, తినుబండలు వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్కొప్పుల



తిరుపతి రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూభవిష్యత్తులో మంచి విద్యావంతులై ఉన్నత శిఖరాలకు వెళ్ళలనీ మధ్యలో ఏమాత్రం చదువుని మానేయ వద్దని చలికాలంలో పిల్లలను ఉద్దేశించి నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సమస్త నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది , మురళీధర్ రెడ్డి , సతిష్ పాఠశాల ఉపాధ్యాయురాలు, జీవన జ్యోతి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముర్రం రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# చిన్న ముప్పారం మున్నూరు కాపు కమిటీ...

**- నూతన అధ్యక్షులుగా'ఆది చందు'**



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 30: మండలంలోని చిన్న ముప్పారం మున్నూరు కాపు గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఆది చందు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నీలం శ్రీనివాస్,చందా గోపి సమక్షంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శి కామినేని హరికృష్ణ,కోశాధికారి దాసరి ఉప్పలయ్య,ఉపాఅధ్యక్షులు పాశం యాకాంబ్రం,రాయిలి శ్రీనివాస్,సహాయ కార్యదర్శులు రాయిలి హనుమంతు,కమటం ఉపేందర్,కొక్కు ప్రభాకర్, గౌ.సలహాదారులు కామినేని బాలరాజు, రాయిలి సామయ్య,సోషల్ మీడియా కన్వీనర్ పాశం సతీష్,యూత్ అధ్యక్షుడిగా బొల్లం మధు లు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు చందు మాట్లాడుతూ..మున్నూరు కాపుల సమస్యలపై అందరి సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకం ఉంచి తన పదవికి సహకరించిన సంఘం నాయకులకు,కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ మండలాల,గ్రామ నాయకులు కులస్తులు పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా మండల గ్రామాల నాయకులు రాయల ఉప్పలయ్య,పింగిలి శ్రీనివాస్, శ్రీనివాస్,బాలరాజు,



చంద్రయ్య,ఉప్పలయ్య,వీరయ్య, మలిశెట్టి శోభన్, రవి,గంగాధర్, కామినేని సురేష్,వేణు,సోమయ్య, చంద్రావుశ్రీనివాస్,శోభన్,నరేందర్,ప్రవీణ్,శివ పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదం, మతతత్వంపై పోరాడిన గాంధీజీ...

సామ్రాజ్యవాదం, మతతత్వంపై జీవిత కాలమంతా పోరాడిన గాంధీజీ ఓ మతోన్మాది చేతిలో 77 సంవత్సరాల క్రితం బలి అయ్యాడు. విదేశీ బంధనాల నుండి దేశాన్ని విముక్తి చేయాలని, మత సామరస్యాన్ని కాపాడుకోవాలని దృఢంగా నిర్ణయించుకున్న మహనీయుడాయన. జాతీయోద్యమంలో మతోన్మాదాన్ని పెంచి పోషించింది సామ్రాజ్యవాదం, ఆ సామ్రాజ్యవాదాన్ని చివరి వరకు బలపరచింది మతోన్మాదం. ఈ రెండూ పరస్పర పోషకాలుగా బలపడుతూ వచ్చాయి. వీటికి వ్యతిరేకంగా జాతీయ కాంగ్రెస్, కమ్యూనిస్టులు, సంఘ సంస్కరణవాదులు, పూలే- అంబేద్కరిస్టులు పోరాడుతూ వచ్చారు. నాడు సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో నాటిన మత విద్వేష విష బీజాలు నేడు మహావృక్షాలుగా దేశమంతటా విస్తరించి, సామ్రాజ్యవాద అనుకూల కార్పొరేట్ ఆర్థిక విధానాలతో, మతోన్మాద విచ్ఛిన్నకర చర్యలతో కోట్ల మంది ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నాయి. జాతీయోద్యమంలో ప్రజల ఐక్యతను చీల్చడానికి, నేడు ప్రజా పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి మతోన్మాదాన్ని ఒక పదునైన ఆయుధంగా వాడుకుంది పెట్టుబడిదారీ వ్యవస్థ. నాడు స్వాతంత్ర్యం కోసం, నేడు ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం, నాడు మత సామరస్యం కోసం, నేడు లౌకికతత్వ కోసం%ౌ% కార్పొరేట్ శక్తులకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే గాంధీజీకి నిజమైన నివాళి.గాంధీజీ రాజకీయాల్లో అత్యుత్తమ నైతిక విలువలను పాటించాడు. అత్యంత నిరాడంబర జీవితాన్ని గడిపిన ఆదర్శమూర్తి. రైతు, కార్మిక సమస్యలపై ప్రత్యక్షంగా ఉద్యమాలు నడిపి అనుభవం నుండి నేర్చుకున్న ఆచరణవాది. జాతీయోద్యమంలో ప్రజల పాత్రను గుర్తించి అందుకు అనుగుణంగా పిలుపులను ఇచ్చిన ప్రజా నాయకుడు. తనకు తాను నిత్యం మార్పు చెందుతూ మహాత్ముడిగా ఎదిగాడు. పౌర హక్కుల రక్షణ పట్ల ఆయన అకుంఠిత దీక్షతో కృషి చేశాడు. కుల వివక్షను, మత విద్వేషాలను తనదైన అవగాహనతో నిష్కపటంగా వ్యతిరేకిస్తూ అందులో ప్రజలను భాగస్వాములను చేయగలిగిన భారతీయుడు. మతాన్ని విశ్వసిస్తూనే, సర్వ మత సమానత్వాన్ని చాటి చెప్పిన మానవతా వాది. మతతత్వం ఏ రూపంలో వున్నా అది ప్రజల ఐక్యతకు, దేశ భద్రతకు పెద్ద ప్రమాదం అని గాంధీజీ దేశ ప్రజలను హెచ్చరించాడు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న సామ్రాజ్య వాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తున్న మతోన్మాదాన్ని గుర్తించి ఈ రెండూ పరస్పర పోషకాలని, మతం రాజకీయాల్లోకి జొరబడకూడదని భావించాడు. ఆయనలో వున్న పరిమితులకు ఆయన వర్గ దృక్పథం కారణమేకానీ వ్యక్తిగా మహోన్నతుడే.1905 బెంగాల్ విభజన మత విభజనకు తోడ్పడుతుందని బ్రిటీష్ సామ్రాజ్యవాదం భావించింది. కానీ అందుకు భిన్నంగా బెంగాల్ ఐక్యత కోసం మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పెద్ద ఉద్యమం దేశమంతటా సాగింది. అనేక నిర్బంధ చర్యలు చేపట్టినా బ్రిటీష్ వారు అనుకున్నట్లు బెంగాల్ విభజన చేయలేకపోయారు. పెరుగుతున్న స్వాతంత్ర్య పోరాటాన్ని కేవలం నిర్బంధ చర్యలతోనే అణచివేయలేమని పాలకులు గుర్తించారు. హిందూ, ముస్లింల మధ్య విభజన తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. అందుకోసం ముస్లింలకు ఒక రాజకీయ సంస్థ వుండాలని కాంగ్రెస్‌కు పోటీగా 1906 డిసెంబరులో ముస్లిం లీగును ఏర్పాటు చేశారు. మింటో-మార్లే సంస్కరణల పేరుతో మొట్టమొదట ి సారి ముస్లింలకు మత ప్రాతిపదికన నియోజక వర్గాల ప్రతిపాదన తెచ్చారు. జాతీయ కాంగ్రెస్‌లో మదన్ మోహన్ మాలవీయ, లాలా లజపతిరారు, స్వామి శ్రద్ధానంద, డాఎఎ మూంజే వంటి వారు హిందువులను ప్రత్యేకంగా మత ప్రాతిపదికన సంఘటితపరచాలన్న వైఖరిని చేపట్టారు. ఇది 1913లో హిందూ మహాసభ 1925లో ఆరెస్సెస్ ఏర్పడడానికి కారణమైంది. హిందూ, ముస్లిం మత సంస్థల పట్ల బ్రిటీష్ ప్రభుత్వం అవకాశవాదంతో వ్యవహరించి ప్రజల మధ్య ఐక్యతను చీల్చే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మోతీలాల్ నెహ్రూ హిందూ వ్యతిరేకి అని, ఇస్లాం అభిమాని అని, ఆవు మాంసం తింటాడని హిందూ మహాసభ సభ్యులు ఒకవైపు నిందా ప్రచారం చేయగా, మరోవైపు హిందువుల రాజ్యం స్థాపించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని, ముస్లింలను అణచివేస్తుందని ముస్లింలీగు నాయకులు ప్రచారం చేశారు. ఇవి చేసిన దుష్ప్రచారాలు, రెచ్చగొట్టే ఉపన్యాసాలు, పుకార్లతో 192-27 మధ్య కాలంలో ఉత్తర భారత దేశంలోని 112 పెద్ద మత ఘర్షణలు జరిగాయి. ఈ పరిస్థితుల్లో రష్యాలో సోషలిస్టు వ్యవస్థ ఏర్పడడం జాతీయోద్యమానికి కొత్త ఊపునిచ్చింది. కమ్యూనిస్టు పార్టీ కార్మికుల, ప్రజల రోజువారీ సమస్యలు, సామాజిక అణచివేత, వెట్టిచాకిరి, భూస్వామ్య దోపిడీ పద్ధతులకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాలు మతతత్వాన్ని వెనక్కు నెట్టగలిగాయి.గాంధీ రాజకీయ ప్రవేశ గాంధీ 1869 అక్టోబరు 2వ తేదీన గుజరాత్ లోని పోర్‌బందర్‌లో జన్మించాడు. సముద్ర ప్రయాణం చేయరాదనే కుల కట్టుబాట్లను ధిక్కరించి 1888లో బొంబాయి నుండి ఇంగ్లాండు వెళ్లి చదువుకున్నాడు. టాల్‌స్టారు రచనలతో ప్రేరేపితుడయ్యాడు. బారిష్టరు పూర్తి చేసిన తర్వాత ఓ కేసు వాదించడం కోసం దక్షిణాఫ్రికా వెళ్లి అక్కడి జాతి వివక్షకు గురయి, భారతీయులు, నల్లజాతి పౌరులు పడుతున్న బాధలకు చలించి ఆందోళనల్లో పాల్గొన్నాడు. సత్యాగ్రహం అనే కొత్త తరహా ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. 'దక్షిణాఫ్రికాలో అనేక విషయాలు నేర్చుకున్నాను. సత్యం అనేది మహా వృక్షం. మనం దాన్ని ఎంతగా పోషిస్తే అది అంతగా ఫలాలు అందిస్తుంది' అని 'జనంతో ఏమైనా పని చేయించాలంటే ముందు మనకు ఎంతో ఓర్పు, సహనం ఉండాలి' అనే నాయకత్వ లక్షణాన్ని సంతరించుకున్నాడు.గోపాలకృష్ణ గోఖలే ద్వారా గాంధీ భారత రాజకీయాలను, సమస్యలను అర్థం చేసుకునే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రజల నుండి నేర్చుకోవడానికి ప్రజల దగ్గరకే వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. బీహార్‌లోని అత్యంత వెనుకబడిన చంపారన్ జిల్లాలో బ్రిటీష్ వారి ఒత్తిడి కారణంగా నీలిమందు వంటి వాణిజ్య పంటలు పండించే రైతుల పక్షాన 1917లో సత్యాగ్రహం చేసి అరెస్టయ్యాడు. 1918లో అహమ్మదాబాద్‌లో మిల్లు కార్మికులకు, యజమానులకు మధ్య ఏర్పడిన వేతన పెంపు తగాదాలో 21 రోజుల సమ్మెలో పాల్గొన్నాడు. ఇలా ఆయన రైతు, కార్మిక ఉద్యమాల నుండి అనుభవాలు నేర్చుకున్నాడు. 1921లో తాను ధరించే వస్త్రాలను వదిలి సాధారణ రైతులాగా మారి జీవితాంతం అదే ఆచరించాడు. ఆహార నియమాలు మార్చుకున్నాడు. సామాన్య ప్రజల జీవితాలతో తన జీవితాన్ని, జీవన సరళిని మమేకం చేసి జాతీయ నాయకుడిగా గాంధీ ఎదిగాడు. వస్త్రాలంకరణ కోసం కోట్లు ఖర్చు చేస్తున్న నేటి దేశ పాలకులకు, మహాత్ముడికి పోలికెక్కడి 'గాంధీ పేరు మారు మూల గ్రామాలలో కూడా ప్రచారం పొందడం ఆశ్చర్యంగా వుంది.

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 30 నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ లో అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మృతి చెందింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సిఐ సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ. పోచమ్మ అనే మహిళ గత ఆరు నెలల క్రితం ఓయ్ ఇంట్లో ఉంటుందన్నారు. గత ఐదు రోజులుగా మహిళల బయటకు రావడం లేదు. డోరు తెరిచి చూడగా మహిళా మృతి చెంది ఉందన్నారు దర్యాప్తు తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

## ఘనంగా జాతీపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, అహింసే ఆయుధంగా శాంతి మార్గంలో పోరాడి, కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రం అందించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి, పూలతో ఘన నివాళులు అర్పించిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గరికపాటి వెంకటరత్నమ్మ దశదినకర్మకు హాజరైన రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి



(తెలంగాణా పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 30):-ఖమ్మం నగర ప్రముఖులు శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు మరియు వి.ఏ డవలపర్స్ చైర్మన్ గరికపాటి ఆంజనేయ ప్రసాద్ గార్ల మాతృమూర్తి గరికపాటి వెంకట రత్నమ్మ దశదిన కర్మలకు హాజరైన రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. దుక్కాక్రాంతులైన ఉన్న వారి కుటుంబానికి ఊరటనిచ్చారు

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నిజామాబాద్( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 30మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్ఎస్ లో చేరారు. నగరంలోని 35వ డివిజన్ నాయకుడు తాటికొండ నరేశ్ తో కలిసి పలువురు కార్యకర్తలు గురువారం పార్టీ కార్యాలయంలో బిగాల గణేశ్ గుప్తాను కలిశారు. ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి....

- బీసీలను విస్మరిస్తే మరో ఉద్యమ పోరాటమే
- బీసీలను చిన్నచూపు చూస్తే పోరాటమే.
- బీసీలు ఓటర్ లే కాదు... అనగదొక్కితే షూటర్ లు కూడా...
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి



ముస్తాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక)ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలని గురువారం రోజున ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనతో పాటు ప్రకటించిన ఇతర సంక్షేమ, అభివృద్ధి అంశాలపై నిర్ణయం తీసుకోవాలని, ఆనాడు ఎన్నికలకు వచ్చే ముందు ఇచ్చిన హామీలు మొదటి అసెంబ్లీ సెషన్స్ లోనే బీసీ సబ్ ప్లాన్ కు నిధులు మంజూరు చేస్తామని, బీసీ సంక్షేమానికి లక్ష కోట్లు కేటాయిస్థామని, బీసీ ప్రెస్ క్లబ్ లు, ఐక్యతా భవనాలు, స్టడీ సర్కిల్లు, క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని, బీసీలకు కొత్త గురుకులాలు ఏర్పాటు చేస్తామని, నవోదయ పాఠశాలలాగే బీసీలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేస్తామని, వృత్తి బజార్లు ఏర్పాటు, తెలంగాణ బీసీ సంఘం కుల వృత్తుల కార్పొరేషన్లకు విరివిగా నిధులు ఇచ్చి, పాలక మండల్లను నియమించడంతదితర ఎన్నో అంశాలను కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ పొందుపరచి వాటి ఊసే మరచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధంగా బీసీలపై చిన్న చూపు చూస్తే బీసీ మేధావులను, ఉద్యోగులను, నిరుద్యోగులను, రైతులను, కార్మికులను, కర్షకులను కలుపుకొని పెద్ద మొత్తంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, కంచం నర్సింలు, పుల్లూరి శ్రీనివాస్, కోడె శ్రీనివాస్, పర్శరాములు, శేఖర్ చారి, బాలేల్లు, రాజు, మహేష్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తూ-ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి

**-పి.ఓ.డబ్ల్యూ, టి.యు.సి.ఐ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 30:- జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని గురువారం ప్రగతిశీల ప్రజాస్వామ్య మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా (టి.యు.సి.ఐ) సంఘాల ఆధ్వర్యంలో సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా వైద్యాధికారి రాజేందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల లక్ష్మి మాట్లాడుతూ.. ప్రజల సంపూర్ణ ఆరోగ్య రక్షణ అనేది ప్రభుత్వాల నైతిక బాధ్యత అని అన్నారు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో దీనికి విరుద్ధంగా ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమం అన్నట్లు ఉందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయినా కూడా ఇంకా జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లిన రోగులకు ప్రభుత్వ వైద్యులు స్కానింగ్, సిటీ స్కాన్, ఎక్స్ రే లాంటి పరీక్షల కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నారని తెలిపారు. ఇక జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే, మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందని అన్నారు. వెంటనే



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి కట్ల రాజన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు వత్తాసు పలుకుతున్నాయని అలాగే ఎక్కడ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవం ఉన్న అక్కడ ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యఅతిథిగా వెళ్లడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమాయక ప్రజల నుండి




ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఎందుకు అడ్డుకట్ట వేయడం లేదని మరియు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఎంతో ఫీజు వసూలు చేయాలో ప్రభుత్వం ఎందుకు నిర్ణయించడం లేదని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల మీద చర్యలు తీసుకుని వాటిని సరైన పద్ధతిలో పెట్టాల్సిన అవసరం ప్రభుత్వానిదేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు లక్ష్మి,విజయ, గంగామని, కవిత, కమల, టి.యు.సి.ఐ జిల్లా అధ్యక్షులు బక్కన్న, నాయకులు గంగన్న, సాయన్న తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి-స్వంత స్థలం లేని నిరుపేదలకు ఇళ్లను ఎలా కేటాయిస్తారు

- ఎలక్షన్ కోడ్ సాకుతో రైతు భరోసా నిలిపివస్తే సహించేది లేదు
- అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలి
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 30:- అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు అందజేయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లాలో ఇల్లు లేని పేదలు 1లక్ష 90వేల దరఖాస్తులు వస్తే నియోజకవర్గం నుండి సుమారు 70 వేలకు పైగా దరఖాస్తులు వస్తే కేవలం 3500 ఇల్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. అర్హులను ఎలా గుర్తిస్తారు, దానికి సంబంధించిన పూర్తి ప్రణాళికను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది, రేషన్ కార్డు జారీలపై కూడా స్పష్టత ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం...

కరీంనగర్.తెలంగాణ పత్రిక.జనవరి 30. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఉగిలే సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ స్థానిక 40 వ డివిజన్ లో డి మార్ట్ సమీపంలో , బిజెపి కార్యకర్తలతో కలసి ఎంపీ కేంద్ర హెూం మంత్రి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉగిలే సుధాకర్ పటేల్ మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కౌంటర్ ఇస్తూ గద్దర్ ను అభిమానిస్తాం కానీ ఆయన భావజాలాన్ని మాత్రమే వ్యతిరేకిస్తాం అని అన్నారు.దీనికి కాంగ్రెస్ శ్రేణులు సంజయ్ కుమార్ వాక్యాలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేశారు. కొన్ని చోట్ల సంజయ్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి ఆయన పై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. ఈ చర్యలను మేము ఖండిస్తూ, కాంగ్రెస్ గుండాలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని,మా నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగితే చూస్తూ ఊరుకోం తగిన విధంగా బుద్ధి చెబుతామని ,మీకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిపై మాట్లాడాలి మీ



ప్రభుత్వం ఈ 14 నెలల కాలంలో తెలంగాణ ప్రజలకు ఏం చేసిందో వివరించండి.ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. మీకు దమ్ముంటే మాతో బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ విసరడం జరిగిందన్నారు.మరొక మారు బండి సంజయ్ కుమార్ ని విమర్శించిన దిష్టిబొమ్మలను తగలబెట్టిన కాంగ్రెస్ నాయకులను రోడ్లమీద తిరగనివ్వం జాగ్రత్త అని హెచ్చరించడం జరిగిందని తెలిపారు.



# కుబేర ఆగమనానికి రంగం సిద్ధం..?


'లవ్‌స్టోరీ' తర్వాత శేఖర్ కమ్ముల ప్రకటించిన సినిమా 'కుబేర'.'ధనుష్ హీరోగా, అక్కినేని నాగార్జున కీలక పాత్రలో ఈసినిమా రూపొందుతున్నది' అనే ప్రకటన వెలువడిన మరుక్షణమే సినిమాపై బజ్ ఓ స్థాయిలో క్రియేటయ్యింది. ఈ సినిమా మొదలై దాదాపు రెండేళ్లు కావొస్తున్నది. షూటింగ్ కూడా నిదానంగా సాగుతున్నది. ఈ సినిమా ప్రకటించిన తర్వాత ధనుష్ నుంచి 'సార్','రాయన్' సినిమాలు విడుదలయ్యాయి. 'ఇడ్లీ కడై' కూడా ఏప్రిల్ 10న విడుదల కానున్నట్టు మేకర్స్ ప్రకటించారు. దాంతో 'కుబేర' రిలీజ్ ఎప్పుడవుతుంది? అనేది ప్రేక్షకులకు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. అయితే.. లేటెస్ట్ బజ్ ప్రకారం 'కుబేర' రిలీజ్ డేట్ లాక్ అయినట్టు తెలుస్తున్నది. ఈ ఏడాది జూన్ 20న ఈ సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సివుంది. సునీల్ నారంగ్, పుస్కూరు రామ్మోహన్‌లతో కలిసి శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడు.



## నయనతారకు మరో షాక్..?

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఈ డాక్యుమెంటరీ విషయంలో నయన్ న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ తమిళ స్టార్ ధనుష్ రూ.10 కోట్లకు దావా వేశారు. తాజాగా 'చంద్రముఖి' నిర్మాతలుకూడా నయన్‌కు లీగల్‌నోటీసులుఇచ్చారు. చంద్రముఖి చిత్రంలోని కొన్నిక్లిప్పింగ్స్‌ను అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో వాడుకున్నారంటూ చిత్రనిర్మాతలు నెట్‌ఫ్లిక్స్‌తోపాటు నయన్‌కు నోటీసులు జారీ చేశారు. రూ.5 కోట్లు పరిహారం కింద చెల్లించాలని అందులో డిమాండ్ చేశారు. ఈ నోటీసులపై నయన్ ఇంకా స్పందించలేదు.కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# సీఎం కావాలనుకుంటున్నా..



ఓ కథానాయిక ఇరవైఏండ్లకుపైగా స్టార్‌డమ్‌ను కాపాడుకోవడం నేటి తరంలో అంత సులభం కాదు. కానీ త్రిష ఆ ఘనతను సాధించింది. తన సమకాలీన నాయికలు చాలా మంది సినిమాలకు గుడ్‌బై చెప్పి వైవాహిక జీవితంలో స్థిరపడగా, త్రిష మాత్రం ఇప్పటికీ తిరుగులేని ఇమేజ్‌తో కెరీర్‌లో దూసుకుపోతున్నది. ప్రస్తుతం ఐదు భారీ చిత్రాల్లో నటిస్తుందంటే ఆమె క్రేజ్ ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఇదిలావుండగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమిళనాడు సీఎం కావాలన్నది తన బలమైన కోరికని త్రిష చెప్పింది. ప్రజాసేవతో పాటు సామాజిక మార్పులు రాజకీయాల వల్లే సాధ్యమని అభిప్రాయపడింది. ఆమె వ్యాఖ్యలు తమిళ రాజకీయ, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆ మాటల వెనక మతలబు ఏంటోనని చర్చ నడుస్తున్నది. త్రిష వంటి సూపర్‌స్టార్‌డమ్ ఉన్న కథానాయిక రాజకీయ కోణంలో చేసిన వ్యాఖ్యలను అంత ఈజీగా కొట్టి పారేయలేమని విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాట రాజకీయాలు, సినిమాలకు విడదీయరాని సంబంధం ఉన్న విషయం తెలిసిందే. అగ్ర హీరో దళపతి విజయ్ సైతం సినిమాల నుంచి తప్పుకొని సొంత పార్టీతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో త్రిష వ్యాఖ్యలు తమిళనాట ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# శ్రీదేవికి తగ్గ వారసురాళ్లు



అతిలోక సుందరి శ్రీదేవితోపాటు ఆమె కూతుళ్లకూ స్టయిలిస్ట్‌గా పనిచేయడం.. తన వృత్తిజీవితానికి పరిపూర్ణత తీసుకొచ్చిందని అంటున్నది బాలీవుడ్ టాప్ స్టయిలిస్ట్ తాన్య ఘావ్రీ! ఒకే కుటుంబానికి చెందిన రెండు తరాలను మరింత అందంగా చూపించడం.. తన కెరీర్‌లోనే గొప్ప విషయమని చెప్పుకొచ్చింది. శ్రీదేవికి స్టయిలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన తాన్య.. ఇప్పుడు జాన్వీకపూర్, ఖుషీకపూర్ కోసం కూడా పనిచేస్తున్నది. ఇటీవల ఓ యూట్యూబ్ చానెల్‌తో మాట్లాడుతూ.. శ్రీదేవి కుటుంబంతో తనకున్న అనుభవాలను పంచుకున్నది.'శ్రీదేవి దగ్గర స్టయిలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించినప్పుడు నేను చాలా చిన్నదాన్ని. ఆమె నన్ను చాలా ప్రేమగా చూసేవారు. ఫ్యాషన్‌రంగం, కెరీర్‌కు సంబంధించిన అనేక విషయాలను ఓపికగా చెప్పేవారు' అంటూ శ్రీదేవితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నది తాన్య. ఇక జాన్వీ-ఖుషీ గురించి చెబుతూ.. వారిద్దరి స్టయిల్ వారి తల్లినే పోలి ఉంటుందని చెప్పుకొచ్చింది. ఖుషీ చాలా ఇన్‌పుట్స్ ఇస్తే.. జాన్వీ సృజనాత్మకంగా ఆలోచిస్తుందనీ అంటున్నది. వయసులో చిన్నవారే అయినప్పటికీ.. ఫ్యాషన్‌రంగంపై వారికి మంచి పట్టుందనీ, తమ తల్లిలాగే అన్ని విషయాలపైనా శ్రద్ధ చూపుతారని చెబుతున్నది. ఇక, బాలీవుడ్‌లో టాప్ స్టయిలిస్ట్ అయిన తాన్య.. మాజీ టెస్ట్ క్రికెటర్ కర్షణ్ ఘావ్రీ కూతురు. ముంబయిలో పుట్టిపెరిగింది. న్యూయార్క్‌లో ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిగ్రీ చేసింది. భారత్‌కు తిరిగొచ్చాక బాలీవుడ్ సెలెబ్రిటీ స్టయిలిస్ట్‌గా కొనసాగుతున్నది.

## 12 ఏళ్లకు థియేటర్లలోకి

# విశాల్ సినిమా..



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్‌టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు.

అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగల్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదాపడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది.

జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్దం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

# నాన్న అలా అంటాడనుకోలేదు : కీర్తిసురేష్



హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# నిర్మల్ పట్టణంలో బండి సంజయ్ వాఖ్యలపై నిరసనగా దిష్టిబొమ్మ దహనం



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 30:–నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 30:– నిర్మల్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది, బండి సంజయ్ గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ కోరాలని బిజెపి ప్రభుత్వం బండి సంజయ్ ని పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకట స్వామి, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు మురళీధర్, ఈర్రోళ్ల పురుషోత్తం, సాధ విజయ్, ముత్యం, మామడ మండల అధ్యక్షులు దేవుళ్ళ మధు, ఆకుల రమేష్, సతీష్, భుమేష్, సేపురి అడెల్లు,గంగాధర్, రాజేందర్, నవీన్, రాజు, ప్రశాంత్, రవీందర్, గణేష్ , ప్రేమ్ కుమార్ సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలి



## -ఆర్ ఓ ఆర్ ద్వారా పట్టాలు ఇవ్వాలి

పాలకుర్తి,జనవరి 30(తెలంగాణ పత్రిక ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలుపరచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రజా సంఘాల జిల్లానాయకులు ఏదునూరి మదార్, మాసం పెళ్లి నాగయ్య లు అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం లో ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆర్ఓఆర్ చట్టం ప్రకారం ప్రతిపాదికగా వారసత్వ భూ రికార్డులు పరిశీలించాలని. గత ప్రభుత్వం ధరణి ద్వారా వారసత్వం కాస్తులో ఉన్న ఈ రెండింటిని రద్దు చేయడం వల్ల దరిణిలో అనేక లోపాలు జరిగాయని. దానివల్ల ఒకరి భూమి మరొకరి పేరు మీద. కబ్జాలో లేని వారు కూడా ధరణి ధార పట్టా పొంది వేలకు వేల రూపాయలు రైతుబంధు ద్వారా లబ్ధి పొందారని నిజమైన అర్హులు డబ్బు లేక పట్టాలు కాక ఇబ్బంది పడ్డారని. అలాంటి వారి భూమిని సవరణ చేసి పేరు మిస్ అయిన భూములను రెవెన్యూ అధికారులు పరిశీలించి నిజమైన హక్కుదారులకు తక్షణమే పట్టా చేయాలని అన్నారు. భూభారతి చట్టంలో ఎలాంటి పైరవకారులు లేకుండా అధికారులు పరిశీలించి చుట్టుపక్క రైతుల వాంగ్మూలం తీసుకొని అక్రమంగా పట్టా పొందిన వారిని తొలగించి నిజమైన హక్కుదారులకు పట్టా చేయాలని డిమాండ్ చేశారు. భూభారతి చట్టంలో ఎలాంటి అవకతవకలు జరిగిన రైతులను సమీకరించి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పోగుట్టుకున్న ఫోన్ అందజేసిన ఎస్సై అనూష



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 30. మండలంలోని ఎలగుర్తి రాకేష్ రెడ్‌మీ నోట్ 9, రూ:12000 విలువ గల మొబైల్ ఫోన్ ను 2022లో పోగొట్టుకున్నాడు. జూన్ 2024 లో చొప్పదండి పోలీసులకు పిర్యాదు చేయగా ,పోలీసులు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వార మొబైల్ ని కనిపెట్టి తేదీ :30-01-2025 గురువారం ఎలగుర్తి రాకేష్ కు అప్పగించినట్లు చొప్పదండి ఎస్ ఐ గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తెలిపారు.

# వారసత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రైస్ మిల్లర్స్ నేత...

**- ప్రశ్నించినందుకు తనపై దాడికి పాల్పడిన దయానంద్ గుప్తా పై చర్యలు తీసుకోవాలి.**

**- మీడియా సమావేశంలో బాధితురాలు తులసి ఆరోపణ..**

నిజామాబాద్( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 30వారసత్వంగా వస్తున్న తమ భూమిని అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా ప్రశ్నించిన తమపై దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచిన రైస్ మిల్లర్స్ నేత దయానంద్ గుప్తా పై చర్య తీసుకోవాలని బాధితురాలు గోపు తులసి ఆరోపించారు..గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.తమకు వంశపారంపర్యమైన అత్తమామల ఆస్తి భూమి సర్వే నెం3191/అ అందులో 32 గుంటల వ్యవసాయ భూమికి తాము సంపూర్ణ హక్కు దారులం అన్నారు.ఎంతో కాలం నుండి తమ భూమిని తామే సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని కానీ,న్యూ హౌసింగ్ బోర్డ్ గౌతమ్ నగర్ కు చెందిన ఎం.దయానంద్ గుప్తా అనే వ్యక్తి తమ యొక్క వ్యవసాయ భూమిని అక్రమంగా ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు.కబ్జా చేస్తున్న విషయం తెలుసుకొని తాము అక్కడికి వెళ్లి అతన్ని ప్రశ్నించగా,అతని అనుచరులతో తమ పైన దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచారని,వారు చేసిన దాడి వల్ల తనకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు సంబంధిత మూడవటౌన్ పోలీస్ స్టేషన్కు వెళితే తమ ఫిర్యాదును స్వీకరించకుండా దయానంద్ గుప్తా తన అధికారాన్ని ఉపయోగించారని ఆమె విమర్శించారు. దీంతో త్రీ టౌన్ పోలీసులు తమ ఫిర్యాదును స్వీకరించలేదన్నారు. పోలీసుల నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం అనడంతో చివరకు ఎస్సై స్పందించి గురువారం తమ ఫిర్యాదును స్వీకరించడం జరిగిందన్నారు..ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు




స్పందించి తమపై దౌర్జన్యంగా దాడి చేసిన దయానంద్ గుప్తా అతని అనుచరుల పై చర్య తీసుకోనీ తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో విజేత మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి, అనిత, సుజాత,పూజ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికను చదును చేయించిన కొమ్మాలు నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని పాకాల వాగు ఒడ్డున గల, స్మశాన వాటిక ఈత చెట్లతో, ముళ్ళ కంపలతో, చెట్లతో వివిధ రకాల చెట్లతో స్మశాన వాటిక ప్రదేశం మొత్తం మూసుకుపోవడంతో, గూడూరు గ్రామపంచాయతీ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా చాలా ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. గూడూరు గ్రామ పెద్దల అభ్యర్థన మేరకు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మనసు చెలించి, తన సొంత ఖర్చులతో స్మశాన వాటికను పరిశుభ్రంగా తయారు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, ప్రచార



కమిటీ అధ్యక్షులు ఎలామందల శ్రీనివాస్, టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుక...

పాలకుర్తి,జనవరి 30(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలో జనగామ రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహం వద్ద పాలకుర్తి మండల,పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన పాలకుర్తి మండల అధ్యక్షుడు చిదర జగదీశ్,పట్టణ అధ్యక్షుడు బోనగిరి రంగయ్య లు మాట్లాడుతూ మహాత్మ గాంధీ 1948 జనవరి 30న న్యూ ఢిల్లీలోని బిర్లా హౌస్ ప్రాంగణంలో హిందూ జాతీయవాది నాథూరామ్ గాడ్సే చేతిలో మహాత్మా గాంధీ హత్య చేయబడ్డారని,మహాత్మా గాంధీ అహింస ఉపదేశకుడుచంపారన్ సత్యాగ్రహం మహాత్మా గాంధీ నేతృత్వంలో జరిగిన మొదటి సత్యాగ్రహం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ సలహాదారులు రాపాక సత్యనారాయణ,జిల్లా జనగామ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాగమళ్ళ సోమేశ్వర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, సంఘం నాయకులు బజ్జూరి వేణుగోపాల్,రాపాక విజయ్, మాధం శెట్టి భాస్కర్, రాపాక సోమశేఖర్, దొడ్డ వెంకటేశ్వర్లు, నంగునూరి సోమేశ్వర్, మెతుకు రాజు, రాపాక రమేష్, పబ్బ సంతోష్, మెతుకు రమేష్, నంగునూరి మధు, ఆరూరి రవి, బోనగిరి విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు సంస్కారాన్ని పెంచుకోండి...

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

ధర్మసాగర్ జనవరి 30 (తెలంగాణ పత్రిక):విద్యార్థులు విద్యలో ఉన్నతంగా ఎదుగుతూనే చక్కటి సంస్కారాన్ని అలవరచుకోవాలని జిల్లాకలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం పెద్దపెండ్యాల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సీనియర్ సీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ హనుమకొండ ఉభయ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్కార వికాస శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే మంచి అలవాట్లను పెంచుకుంటూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను కృషి ఆత్మవిశ్వాసంతో సాధించవచ్చు అని అన్నారు. పెద్దపెండ్యాల పాఠశాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు వచ్చేవిధంగా విద్యార్థులు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న డి.ఈ.ఓ. వాసంతి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. జిల్లాసంక్షేమశాఖ అధికారి జయంతి ప్రసంగిస్తూ పిల్లల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ సి.డబ్ల్యూ.సి సభ్యులు కజాంపురం దామోదర్ విద్యార్థులు సమాజం హర్షించని ఏ తప్పుడు పద్ధతులకైనా నో' చెపుతూ ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ ఉన్నతంగా ఎదగాలని అన్నారు. బత్తిని రాజేందర్




గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి సి.ఎం.ఓ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ కార్యవర్గ సభ్యులు మార్క రవీందర్ గౌడ్ గంగారపు యాదగిరి తాడూరి లక్ష్మినారాయణ ఎం.ఈ.ఓ. రామ్ ధన్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బత్తిని మమత ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవి విరమణ ఘనంగా సన్మానం...

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి.30 ములుగు జిల్లా వెంకటాపురం మండలం వెంగళరావుపేట గ్రామంలో జిసిసి జూనియర్ అసిస్టెంట్ ఏటూర్ నాగారం గ్రామానికి చెందిన రావుల ఉపేందర్ 61 వ సంవత్సరం నాటికి పదవి విరమణ రిటైర్మెంట్ మరియు వారి యొక్క సతీమణి హైమ దంపతులు వెంగళ రావు పేట జిసిసి స్టోర్ ఎదుట ఊరు గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు ఇందులో భాగంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ సభ్యులు సాధనపల్లి చిట్టిబాబు మాజీ సర్పంచ్ సూరిబాబు, ఉప సర్పంచ్ రవి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాధన పల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ సీనియర్



నాయకులు వేల్పుల మల్లేష్, పంచాయతీ సెక్రటరీ రాజు,జి సిసి మెజరర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మ గాంధీకి ఘన నివాళులు



చొప్పదండి, తెలంగాణ పత్రిక, నవంబర్ 30.చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశానికి గాంధీ అహింస అనే ఆయుధంతో కూడా స్వాతంత్ర్యం సాదించుకోవచ్చని నిరూపించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. దేశంలో స్వేచ్ఛా వాయువులను ప్రసాదించిన గాంధీ భావితరాలకు వారి త్యాగాన్ని, వారి సందేశాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువరైతు కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల జనవరి 30( తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలం రామోజీ పేట గ్రామానికి చెందిన యువ రైతు ఇద్దం నవీన్ రెడ్డి పొలం దున్నుతుండగా ట్రాక్టర్ బోల్తాపడి మరణించిన నవీన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.

# అల్పాహారం సామాగ్రి అందజేత




జగిత్యాల జనవరి 30(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాస్–సారిక ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గంగుల సహృదయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సమయం కోసం అల్పాహారం సామాగ్రి 15 కిలోల అటుకులు, నూనెను ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిధర్, గంగారాజం, గంగుల సహృదయ్ ఫౌండేషన్ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, శివానీతి రమేష్, బూస రమేష్, వంగ ప్రశాంత్, గుగ్గిళ్ల గణేష్, పంచతి మహేష్, మాద నాగరాజు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో గుడ్ టచ్-బ్యాడ్ టచ్, బాల్య వివాహాలపై అవగాహన



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 30:– ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బేటి బచావో బేటి పడావో మాసోత్సవాల్లో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. వచ్చేనెల 1 వ తేదీ నుంచి, అధికారుల సమన్వయంతో ఈ అవగాహన కార్యక్రమాలను ప్రారంభించబోతున్నట్లు అదనపు కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# చెరువు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు-అక్రమ లేఅవుట్ల గుర్తింపు-అనుమతి లేని నిర్మాణాలను గుర్తించండి

### - ఇసుక అక్రమ రవాణాని అరికట్టాలి-అందుకు తప్పకుండా రెవెన్యూ సిబ్బంది పకడ్బందీగా పనిచేయాలి-కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 30:– బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో చెరువుల సంరక్షణ, ఇసుక, గంజాయి అక్రమ రవాణా నియంత్రణ, ఫోక్సో, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, మాదకద్రవ్యాల నియంత్రణ, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని చెరువుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెరువుల స్థితిగతులను పరిశీలిస్తూ వాటిని పరిరక్షించాలన్నారు. చెరువులు ఆక్రమణకు గురైనట్లు తెలిస్తే, వెంటనే అక్రమణలను తొలగించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులకు శాస్త్రీయంగా సరిహద్దులను గుర్తించి ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో అనుమతులు లేని భవనాలను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసిల్దార్ లు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అక్రమ లే అవుట్లను గుర్తించి, వాటి వివరాలను అందజేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు అన్ని మండలాలలో పట్టుబడిన ఇసుక అక్రమ రవాణా సంబంధించి వివరాలను తహసిల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ సంబంధ అవసరాల కోసం పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ ల నుండి సంబంధిత రుసుము చెల్లించడం ద్వారా టోకెన్లు పొందిన వారికి, భూగర్భజల అధికారుల పరిమితుల వరకు మాత్రమే ఇసుక తవ్వకాలని అనుమతించాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 లోపు మాత్రమే ఇసుక త్రవ్వకం, రవాణాను అనుమతి ఇవ్వాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసిన, అక్రమంగా ఇసుకను నిల్వ ఉంచిన జరిమానాలు విధించడం, లైసెన్సులను రద్దు చేయడం, ట్రాక్టర్లను, జెసిబిలను జప్తు చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ఆదేశించారు. మొరం అక్రమ రవాణాని అరికట్టాలన్నారు. జిల్లాలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో నమోదైన గంజాయి, మాదకద్రవ్యాల కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గంజాయిని వినియోగించిన, నిల్వ ఉంచిన, సాగు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ లను నిర్వహించి మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలన్నారు. అలాగే జిల్లాలో ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు పరిష్కారంలో అలసత్వం వహించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. కేసుల విషయంలో బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుల బహిష్కరణకు సంబంధించిన విషయాలలో వెంటనే స్పందించి కేసులు నమోదు చేయాలన్నారు. లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరమని తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు జరపకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన చట్టాలు, చట్టాలను ఉల్లంఘిస్తే విధించే శిక్షల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏ డి







రాథోడ్ సుదర్శన్, భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస బాబు, రెవెన్యూ, పోలీస్, వైద్య, మున్సిపల్, భూగర్భజల, నీటిపారుదల, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో మహాత్మా గాంధీ వర్ధంతి...



గుండాల, తెలంగాణ పత్రిక:గుండాల మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎం.డి.ఖలీల్ మాట్లాడుతూ నేటి కి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తయిన ఇప్పటివరకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు లో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం ప్రసాదించాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు మందడి రామకృష్ణారెడ్డి,బబ్బూరి సుధాకర్, గిరి కత్తుల శ్రీనివాస్,చెన్నారెడ్డి,ఆవుల శివ,అన్నపర్తి కిష్టయ్య,కోమటి వెంకటేష్, మాదరబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం...

నర్సంపేట జనవరి 30 (తెలంగాణ పత్రిక) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం.నర్సంపేట బిఆర్ ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చి రేవంత్ సర్కారుకు కనువిప్పు కలిగే విధంగా చూడాలని ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజి ఎంపిపి నల్ల మనోహర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అన్ని హామీలు అమలు పూర్తి చేస్తామని చెప్పి నేటికీ 420 రోజులు పూర్తయిన ఇచ్చిన 420 హామీలు అమలు కాలేదని అన్నారు.గాంధీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో , సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో మహాత్మక కార్యక్రమాలు కేసీఆర్ నాయకత్వంలో చేపట్టారు .అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా జనవరి 30న నేటికి 420 రోజులు పూర్తిచేసుకుంటోంది.మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు.ఇప్పటికైనా హామీలన్నీ హామలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి బండి రమేష్, మాజీ కౌన్సిలర్లు ఎండి పాషా, మండల శ్రీనివాస్, దేవోజు సదానందం, నాగిశెట్టి ప్రసాద్, రామసాయం సుధాకర్ రెడ్డి, బాణాల రాంబాబు, యువజన సంఘం పట్టణ కార్యదర్శి నాయని వేణు చందు, పైసా ప్రవీణ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి స్వామి, వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, సంపంగి సాలయ్య, మద్దెల సాంబయ్య, రచ్చ రఘు,



చుక్క అనిల్, మంద ప్రసాద్, పెండెం వెంకటేశ్వర్లు, విద్యార్థి విభాగము అధ్యక్షుడు దేవోజు హేమంత్ నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



భీమారం జనవరి 30(తెలంగాణ పత్రిక ): మండల కేంద్రంలో గురువారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు “సాయిని శ్రీకాంత్” జన్మదినం సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ... ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయు ఉండాలని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కాసిపేట రవి, గౌరవ అధ్యక్షులు పోగుల మల్లేష్, కోశాధికారి నంది శివ, జనరల్ సెక్రెటరీ గొల్లపల్లి మహేష్, జాయింట్ సెక్రెటరీ నూతి నాగరాజు , కార్యవర్గ సభ్యులు మంత్రి గజానంద్, నాంపల్లి చంద్రశేఖర్, కృష్ణమూర్తి, తదితరులు సభ్యులు పాల్గొన్నారు...

# పోస్ట్ ఆఫీస్‌లో ప్రమాద బీమా చెక్కు పంపిణీ...

నర్సంపేట జనవరి 30 (తెలంగాణ పత్రిక) ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి: సుచెందర్ ఐపి నర్సంపేట సబ్ డివిజన్.నర్సంపేట పోస్ట్ ఆఫీస్ లో సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ అధ్యక్షతన వివిధ రకాల పోస్టల్ ప్రమాద బీమాలకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చెన్నారావుపేట మండలానికి చెందిన నలమాస వెంకటేశ్వర్లు 520/– లతో 10 లక్షల పోస్టల్ ప్రమాద బీమా ను తీసుకోవడం జరిగింది.ప్రమాదవశాత్తు ఇటీవల జరిగిన ఒక యాక్సిడెంట్లో వెంకటేశ్వర్లు గాయాలపాలై 90% పక్షవాతానికి గురికావడం వలన అతనికి 9 లక్షల ప్రమాద బీమా ను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఐపి సుచెంధర్ ఐపీపీబి మేనేజర్ సంపత్ మాట్లాడుతూ



పోస్ట్ ఆఫీస్ లో ఐపీపీబి బ్యాంక్ ద్వారా వివిధ రకాల ప్రమాద బీమాలు (10లక్షలు,15 లక్షలు) ఉన్నాయని,పోస్టల్ ప్రమాద బీమా లను సద్వినియోగం చేసుకోవడం వలన అనుకోని ప్రమాదాలు ఏమైనా జరిగినపుడు కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉపయోగపడుతుందని,తక్కువ ప్రీమియం తో ఎక్కువ బెనిఫిట్ ఉంది అని తెలపడం జరిగింది.10 లక్షల బీమా ప్రీమియం 520/– 15 లక్షల ప్రీమియం 799/– వివిధ రకాల కంపెనీ లు తక్కువ ప్రీమియం తో ప్రమాద బీమా ని అందిస్తున్నాయి అని, ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.ప్రమాద బీమా కి సంబందించిన వివరాల కోసం దగ్గరలోని పోస్ట్ ఆఫీసును సందర్శించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ పోస్ట్ మాస్టర్ సురేష్ , ఐ పి పి బి స్టాఫ్ సునీత ,దివ్య ,పోస్టల్ అసిస్టెంట్స్ రాజన్ , కోటేశ్వర్ ,ఎం ఓ లు వీరభద్రయ్య ,అశోక్ పోస్టల్ సి

# స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళులు

మద్దూరు, జనవరి 30, (తెలంగాణ పత్రిక): భారతదేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సహితం ఉరి కంబాలను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు దేవ్ లు జాతిపిత మహాత్మా గాంధీల వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా భారత దేశము కొరకు ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆత్మకు శాంతి కలగాలని గురువారం స్వాతంత్రం కోసం అసువులు బాసిన అమరవీరులకు మద్దూరు మండలం రేబర్తి ఉన్నత పాఠశాలలో మౌనం పాటించారు.అదే విధంగా మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్ఠ వ్యాధి గురించి స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ప్రతిజ్ఞ చేశారు.

# కాంగ్రెస్ వారు డైవర్షన్ పాలిటిక్స్ ను విడనాడాలి....

### - మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి
### - నియోజకవర్గ వ్యాప్తంగా గాంధీజీ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేసిన - బిఆర్ఎస్ నాయకులు

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 30బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుల ఆదేశాలతో హుజూర్నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి సూచనలతో హుజూర్నగర్ నియోజకవర్గంలోని అన్ని మండల మరియు పట్టణ కేంద్రాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం మహనీయుడు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. పలు మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ మరియు రాష్ట్ర నాయకులు ప్రచారంలో భాగంగా అమలకు వీలుకానీ హామీలను ప్రజల్లోకి తీసుకువచ్చి గద్దెనెక్కి నేటికీ 420 రోజులు గడుస్తున్నప్పటికీ ఒక్క హామీని నెరవేర్చక పోగా రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపి రైతులు మరియు పేద వర్గాల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ నేతలను అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని, అయినప్పటికీ నాటి ఉద్యమ స్ఫూర్తితో అన్ని హామీలు నెరవేర్చే విధంగా మా పోరాటం ఆగదని వారి ఈసందర్భంగా మాట్లాడారుతదుపరి వారు కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలు ఇచ్చి 420 రోజులు గడుస్తున్న అమలు చేయట్లేదని, పేద బడుగు బలహీన వర్గాలు, మహిళలు, రైతులకు న్యాయం జరిగేలా, హామీలన్నీ నెరవేర్చే బుద్ధిని వారికి ఇవ్వాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఇట్టి కార్యక్రమాల్లో హుజూర్నగర్ నియోజకవర్గ స్థాయి నాయకులు అన్ని మండలాల అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్లు, ప్రధాన కార్యదర్శులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, డైరెక్టర్లు, అన్ని మండలాల కమిటీ నాయకులు, సభ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.





## కూడవెల్లి రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న - జిల్లా జడ్జి కె.సాయి రమాదేవి



దుబ్బాక ప్రతినిధి, జనవరి30(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం దక్షిణ కాశీగా పిలువబడే కూడవెల్లి రామలింగేశ్వర స్వామిని గురువారం సిద్దిపేట జిల్లా జడ్జి కె.సాయి రమాదేవి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జడ్జికి స్వాగతం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ ఊశయ్య గారి రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుద్దోజి ప్రభాకర్ చారి, వేల్పుల యాదయ్య, కమటం లత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యత జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 30:సూర్యాపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా నియమించబడిన జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు గురువారం మున్సిపల్ కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను మున్సిపల్ కమీషనర్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.పెద్దగట్టు జాతర పనులు, ఇంటిపన్నుల వసూలు వంటి అంశాలపై, మున్సిపాలిటీ కి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులపై, మున్సిపాలిటీ లో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఇఇ కిరణ్, డిఇ సత్యారావు, ఆర్వో కళ్యాణి, ఎస్ ఐ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుద్దిన్, యాదగిరి, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ , సిబ్బంది పాల్గొన్నారు..

## తహసీల్దార్ సుజాతను సన్మానించిన మాజీ సర్పంచ్ కిరణ్ చారి



కుకునూరుపల్లి, జనవరి 30,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సుజాతను మంగోలు మాజీ సర్పంచ్ కిరణ్ చారి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయనతో పాటు కొంతం రాజు, తిరుపతి రెడ్డి, కర్ణాకర్ చారి, శేఖర్ ఉన్నారు.

## కెనాల్ బౌండ్రి కబ్జా స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి30: కోటగిరి మండల కేంద్రంలోని కెనాల్ బౌండరీ కబ్జా స్థలాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో నిర్మాణం చేపడుతున్న షెడ్డును స్థలాన్ని పరిశీలించారు. కెనాల్ బౌండ్రి స్థలాలను ఎవరు ఆక్రమించిన తొలగిస్తామని హెచ్చరించారు కెనాల్ బౌండరీ 33 ఫీట్లు వదిలేసి నిర్మాణాలు చేపట్టుకోవాలని అక్రమ నిర్మాణదారులకు సూచించారు. సిపిఐ పార్టీ నిరంతర ఉద్యమాలు చేపట్టడంతో సబ్ కలెక్టర్ స్పందించి అక్రమ నిర్మాణ సెంటర్లను కెనాల్ బౌండరీలను సందర్శించారు. నిర్మాణాలు తొలగించని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అక్రమదారులకు హెచ్చరించారు. ఆయన వెంట కోటగిరి తహశీల్దార్ గంగాధర్ ఆర్ఐ సయ్యద్ హుస్సేన్ ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కంజార భూమయ్య సీపీఐ మండల కన్వీనర్ విట్టల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 30, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సంగుపల్లి గ్రామానికి చెందిన లింగనోళ్ళ సత్తమ్మ (60) గురువారం ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలో ఉన్న చెరువులో పడి మృతి మృతి చెందింది. సత్తమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతిచెందిన సత్తమ్మ అంత్యక్రియల నిమిత్తం తన వంతుగా ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా రాములుగౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు చెరువులో పడి సత్యమ్మ మృతి చెందడం బాధాకరమన్నారు. మృతురాలు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు

# నడిపించిన గొప్ప వ్యక్తి గాంధీ

### - తౌటం ఝాన్సీరాణి రవీందర్ - గాంధీజీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు అర్పించిన వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ- మౌనం పాటించి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( జనవరి30): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందంర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి జాతిపితను స్మరించుకోవడం జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి మాట్లాడుతూ శాంతి అహింస సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన భారత జాతి పితామహుడు ఆహింసమూర్తి మహాత్మా గాంధీ సేవలు తరతరాలకు ఆదర్శనీయమని కొనియాడరు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనగాని శివ కృష్ణ గట్టు శ్రీధర్ మిల్కూరి శ్రీనివాస్ కిన్నెర కృష్ణమూర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్ మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం రాజిరెడ్డి పుల్లూరు శ్రీనివాసరావు డాక్టర్ మౌటం కుమారస్వామి



కంభంపాటి ప్రసాద్ ఆన్ కార్ అశోక్ మస్న చంద్రశేఖర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు శనిగరపు రమేష్ కమలాపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లా రమేష్ పుల్ల సునీల్ మాట్ల రాజేష్ ఒస్కుల వెంకటేష్ వ్యవసాయ మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తపస్ సంవత్సర కాలమాని ఆవిష్కరణ....



నంగునూరు, జనవరి 30 (తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రాంత ఉపాధ్యా య సంఘం నూతన సంవత్సర కాలమానిని సిద్దిపేట జిల్లా నంగునూరు కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, నంగునూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ గురువారం ఆవిష్కరించారు.తపస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం విలువలతో కూడిన విద్యను అం దించాలని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేలా పాఠ్యపుస్తకాలను రూపొందించాలని కోరారు. తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షులు పయ్యావుల జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యా య సంఘం ఉపాధ్యాయుల సమస్యల సాధనకై పోరాటం చేస్తుందని, చట్టస భల్లో విద్యారంగ సమస్యల పరిష్కారానికై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డిని గెలిపించాలని కోరారు. తపస్ నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు మాట్లాడుతూ విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడి వెంటనే విద్యారంగ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డి.ఎ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తపస్ సిద్దిపేట జిల్లా డివిజనల్ సెక్రటరీ వీరేశం, శ్రీనివాస్ రెడ్డి,విజయ్ కుమార్, వెంకటేశం, కైలాసం వీరారెడ్డి, గోవర్ధన్ మరియు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ మోసపూరిత పాలనకు నిరసనగా

# గాంధీ విగ్రహానికి వినతి

నర్సంపేట జనవరి 30 (తెలంగాణ పత్రిక): నల్లబెల్లి మండలం రేలకుంట నందిగామ వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు .420 హామీలు 420 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనకు నిరసనగా,రేలకుంట నందిగామ గ్రామాలలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని తప్పుడు మాటలతో ప్రజలు నమ్మి ఓటేస్తే నటింట ముంచిన రేవంత్ రెడ్డి సర్కార్అని గత బిఆర్ ఎస్ పాలనలో 647479 మందికి నూతన రేషన్ కార్డులు ఇస్తే, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అబద్ధపు ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అని,అదేవిదంగా ఇందిరమ్మ రాజ్యం వస్తే రైతు భరోసా పేరుతో 15000 ఇస్తామని చెప్పి ఇప్పుడు12000 ఇస్తామని మళ్ళీ మాట మార్చి రైతులను మోసం చేయడం తగదని, రైతు కూలీలకు కూడా 12000 ఇస్తా మని చెప్పి ఇప్పటివరకు కూడా ఇవ్వలేదు, గతంలో అప్పుడు రైతు బంధు 10000 బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వడం లేదని,మీ అబద్ధపు హామీలను నమ్మిన ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.420 రోజుల్లో ప్రజల సమస్యలు ఏం నెరవేర్చారని ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.ఓటు



వేసి తప్పు చేశామన్న మనో భావన ప్రజలకు కలిగిందని రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ సర్కార్ కి, రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు జునూరి అశోక్ మండల ప్రచార కార్యదర్శి గండు శ్రీధర్ మాజీ సర్పంలు సిద్దూరి రత్నాకర్ రావు కందకట్ల వెంకటేశ్వర్లు మాజీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నాంపెల్లి కిరణ్ కుమార్ ఎంపీటీసీ గుగులోత్ సారయ్య మాజీ ఉప సర్పంచ్లు మేడిపెల్లి వెంకట్రాజ్యం కిష్టోజు బ్రహ్మాచారి పిఎసిఎస్ డైరెక్టర్ సిద్దూరి తిరుపతిరావు జంగిలి రాజు కొల్లూరి శంకరయ్య బోయినీ సదయ్య గాజులపాటి బిక్షపతి బిఆర్ఎస్ పార్టీ తదితరులు పాల్గొన్నారు

## గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం



నంగునూరు, జనవరి 30 (తెలంగాణ పత్రిక): అడ్డగోలుగా ఇచ్చిన హామీలతో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా... ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని నంగునూరు పిఎసిఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్ ఆరోపించారు.గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి గాంధీజీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు.బాపూజీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం కోల రమేశ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గాంధీజీ ఆశయాలను తుంగలో తొక్కి, ఇచ్చిన హామీలను మరచి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి వచ్చేలా చేసి.. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బాపూజీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేకులపల్లి వెంకట్ రెడ్డి, రచ్చ సిద్దు, దేవులపల్లి కనకయ్య, పాపిగారి నరేశ్, తుమ్మకోలు మహేందర్ రెడ్డి, దేవులపల్లి బాలరాజు, దాసరి రమేశ్, దేవులపల్లి రమేశ్, దేవులపల్లి హరిబాబు, ఎండి హుస్సేన్, రాగీరు పోచయ్య, పెర్మని యాదగిరి, గౌరబోయిన నర్సింలు, పోచయ్య, దేవులపల్లి చంద్రయ్య, కోల యాదగిరి తదితర పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడుల పంపిణీ కార్యక్రమం.

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- జనవరి 30. లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన రీజియన్ చైర్మన్ గుడిపూ రి వెంకటేశ్వరరావు సౌజన్యంతో జడ్పీహెచ్ఎస్ సోమ వరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పెన్నులు పంపిణీ రీజియన్ చైర్మన్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమం గురించి క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి రీజియన్ చైర్మన్ గుడిపూ రి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యారంగానికి సేవలు విరివిగా అందించడం జరుగుతుందని తెలియజేశారు లయన్స్ క్లబ్ సేవే మార్గంగా పేద పిల్లలకు ఇలా పరీక్ష ప్యాడ్ లను పెన్నులను అందించి బలహీన వర్గాల పిల్లలకు సహాయం చేయడం గర్వకారణమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రవీందర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ పటేల్




రమేష్ రెడ్డి నేరేడుచర్ల క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణ చంద్ర రెడ్డి చిత్రం విశ్వనాథ్ సరికొప్పుల నాగేశ్వరరావు పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఎం మంజుల ఉపాధ్యాయులు వినోద్ కుమార్ అశోక్ శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రాసిక్యూటర్ల క్యాలెండర్ ఆవిష్కరణ..



హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రా సిక్యూటర్స్ యూనిట్ 2025 క్యాలెండర్ ను గురువారం జిల్లా జడ్జి బి ప్రతిమ ఆవిష్కరించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ఈ క్యాలండర్ లో ఉమ్మడి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వివరాలతో పాటు 2025 సంవత్సరంకు సంబంధించి పని దినాలు,సెలవుల వివరాలను దీనిలో పొందుపరిచారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్, కరీంనగర్ యూనిట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, పబ్లిక్ ప్రా సిక్యూటర్ డి శరత్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జూలూరు శ్రీరాములు, ఆరెల్లి రాములు, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వీరస్వామి, రంజిత్ లు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళులు :జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 30:అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా అమరులైన వారి స్మృత్యర్థం 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్,జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమరులకు అంజలి ఘటించి మౌనం పాటించారు.

## కూలీల మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హరీశ్ రావు

నంగునూరు/ సిద్దిపేట, జనవరి 30 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో ఇద్దరు మహిళా కూలీలు ఉపాధి హామీ పనికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ సంఘట దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. కూలీల మృతి పట్ల సంతాపాన్ని తెలియజేసారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు తప్పనిసరిగా జీవిత భీమా వర్తించేలా చూడాలని, అ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల ఇండ్ల పరిశీలన

మునగాల - ప్రతినిధి, జనవరి 30, (తెలంగాణ పత్రిక):మునగాల మండలం తాడ్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారుల ఇండ్లను హౌసింగ్ ఏ ఈ మూర్తి తో కలిసి కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ గురువారం పరిశీలించారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, ఎంపీఓ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఉప్పల్ లో గాంధీ వర్ధంతి వేడుకలు.. హాజరైన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక): ఉప్పల్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను గురువారం నిర్వహించారు. ఉప్పల్ వార్డు ఆఫీస్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బజార్ జగన్నాథ గౌడ్,లూకాస్ ,ఈగ అంజనేయులు,లింగంపల్లి రామకృష్ణ తెల్కల మోహన్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి, భూసం రఘునాథరెడ్డి, భూత్కూర్ రాజు,మంద మురళీకృష్ణ రెడ్డి ,ప్రేమ్ ,జీవన్ ,ఆల్వాల్ భాస్కర్, జనగాం రామకృష్ణ,గండు భాస్కర్ రెడ్డి,నవీన్ యాదవ్ శ్రీరాములు. ప్రశాంత్ రెడ్డి.మెహన్ నాయక్, నాగారం వెంకటేష్, రాములు,నాగూర్ బాషా, తిరుపతి, బీరప్ప,నవీన్ యాదవ్,. జూపల్లి శ్రీధర్,భాస్కర్ రెడ్డి. మహం కాళి రాజు.వరకాల మధన్ గౌడ. గొరిగే మహేష్. నాగారం వెంకటేష్. తుమ్మల రాజేందర్ రెడ్డి. గొరిగే జహంగీర్.బోడిగే మల్లేష్,రామ్ రెడ్డి. కృష్ణారెడ్డి బజార్ నవీన్ గౌడ్. రంగుల శేఖర్ ముదిరాజ్ ,వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో విద్యుత్ సమస్యల

# పరిష్కారానికి 540 కోట్లు

## 37.73 కోట్లతో సబ్ స్టేషన్ల నిర్మాణం

**- డిమాండ్కు తగ్గట్టుగా నిరంతరం నాణ్యమైన విద్యుత్తు సరఫరా -రానున్న వేసవిలో ముందస్తు చర్యలు 540 కోట్లతో పక్క ప్రణాళిక,-నిరంతర సేవలకు 1912 టోల్ ఫ్రీ నెంబర్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక ):తెలం గాణ స్ పి డి సి ఎల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నోడల్ ఆఫీసర్ చీఫ్ ఇంజనీర్ కామేష్ బుధవారం అప్పిగూడలోని ఎస్సీ కార్యాలయంలో నోడల్ అధికారి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు, విద్యుత్ సమస్యలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసినట్టుగా తెలంగాణ ఎస్ పి డి సి ఎల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రూరల్ ఆఫీసర్ చీఫ్ ఇంజనీర్ కామేష్ వివరించారు ఈ సమావేశంలో ఇంజనీర్ బ్రహ్మం రవికుమార్ జి లక్ష్మణరాజు డివిజన్ విద్యుత్ అధికారులతో కలిపి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, బుధవారం హబ్సిగూడ లోని ఎస్ ఈ కార్యాలయంలో రానున్న వేసవిలో విద్యుత్ సమస్యలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసినట్టుగా ఎస్ పిడిసిఎల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నోడల్ ఆఫీసర్ చీఫ్ ఇంజనీర్ కామేష్ వివరించారు , డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తెలంగాణ ఎస్పీడీసీఎల్ చైర్మన్ ఎండి ముషారఫ్ అలీ ఫరక్ ఆదేశాల మేరకు వేసవికాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సత్వర చర్యలు తీసుకుంటూ మెరుగైన విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు, వేసవికాలంలో విద్యుత్ వినియోగంపై ముందుగానే అంచనా వేసి నిరంతరం విద్యుత్ సరఫరా కోసం 540 కోట్లతో సబ్ స్టేషన్ల మరమ్మతులు చేస్తున్నట్లు వివరించారు అవసరం మేరకు కొత్త నియంత్రణలు లైన్లో సమస్యను నియంత్రికల్లోనే రోడ్డు పెరిగే అవకాశం ఉన్న ఉపకేంద్రాలలో యంత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఏడాది గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ లో ట్రాన్స్ఫార్మర్ల డి టి ఆర్ పై భారం ఎంత ఉందన్న విషయం తెలుసుకొని అందుకు అనుకూలంగా సామర్థ్యాలు పెంచేలా ఏర్పాటు చేశామని సరఫరాలో అంతరాయం లేకుండా 33/11 కెవి




ఇంటర్ లింకింగ్ వ్యవస్థలు పటిష్టపరిచినట్లు తెలిపారు 33/11 కెవి ఉపకేంద్రానికి అత్యవసర పరిస్థితులను ప్రత్యామ్నాయ ద్వారా సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టినట్టు చెప్పారు లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు మానవ తప్పిదాల సమస్యతో పాటు ప్రకృతి వైపరీత్యాలను సైతం ఎదురుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు జిల్లాలోని బౌరంపేట షాపూర్ నగర్ మేడిపల్లి బిఎల్ నగర్ బోడుప్పల్ ఉప్పల్ బాగాయత్ క్రిటికల్ సబ్స్టేషన్లో మరమ్మత్తులు చేపట్టినట్టు వివరించారు అధికారులు సిబ్బంది 24 గంటలు రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటారని చీఫ్ ఇంజనీర్ కామేష్ చెప్పారు విద్యుత్ సమస్యలు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయాలని విని యోగదారులకు సూచించారు జిల్లాలోని హబ్సిగూడ మేడ్చల్ డివిజనల్ కార్యాలయం లో సమస్యలపై ఫిర్యాదుల స్పెషల్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్టు సూపరిండెంట్ ఇంజనీర్ బ్రహ్మం తెలిపారు హబ్సిగూడ ఫిర్యాదుల కౌంటర్ నెంబరు 9491039018 మేడ్చల్ సర్వీస్ ఆఫీస్ నెంబరు 7382818971 ఫిర్యాదు చేయాలని చెప్పారు ఈ సమావేశంలో జిల్లాలోని డివిజనల్ ఇంజనీర్ అసిస్టెంట్లు డివిజనల్ ఇంజనీర్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## యూనిటీ పీజీ కళాశాల

# ఆధ్వర్యంలో స్మార్ట్ ఫోన్ పై అవగాహనా

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 30: భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సు-స్మార్ట్ ఫోన్స్ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామీణ ప్రాంతం అయినా రాయగిరి వెళ్లి తాము తయారు చేసినటువంటి ప్రశ్నావళి పత్రంలో ఉన్న ప్రశ్నలు అడిగి సమాధానాలు సేకరించారు. ఈ ప్రశ్నల్లో భాగంగా వినియోగదారుని కొనుగోలు శక్తి,అభిరుచులు,ఆలోచన విధానాలు వివిధ రకాల బ్రాండ్లు వాటి ధరలు, తయారీ ల గురించి మరియు వినియోగదారుల హక్కుల గురించి స్మార్ట్ ఫోన్స్ వల్ల ప్రయోజనాలు వాటి వల్ల కలిగే ఆటంకాలను ఎలా అవరోధించాలి గురించి పరిజ్ఞానం కల్పిస్తూ వినియోగదారులను చైతన్యవంతులుగా నాణ్యమైనటువంటి వస్తువు సేవలు గురించి అద్భుతమైన సదస్సు విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి ఎంబీఏ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్



సరిత ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాస్ మరియు కళాశాల ఏఓ పి సునీత కళాశాల హెచ్వోడి జి సురేష్ మరియు అధ్యాపక బృందం వి రాధలతా సంపత్ భరత్ నాగరాణి యమునా నరేందర్ ఉమా క్రాంతి కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఏరియాలో అభివృద్ధిపై చర్చ, ఎంపీ, ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక): మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మిలిటరీ ఏరియాలో రోడ్డు డివైడర్ సంబంధిత సమ స్యలు , కంటోన్మెంట్ బోర్డ్ సమస్యలు అభివృద్ధి పనులపై కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్వి నంజుందేశ్వర ( బ్రీగాడిర్ యన్ వి నంజుందేశ్వరా ) తో బొల్లారంలోని కార్యాలయం లో సమావేశం జరిగింది.

ఈ సమావేశం లో కంటోన్మెంట్ సర్వీస్ ఛార్జుల విషయం పైన ,మౌలిక సదుపాయాల మీద అదేవిధంగా కొన్ని రోడ్డు విస్తరణ పనుల గురించి డిఫెన్స్ లాండ్స్ బదలు ప్రక్రియ లో రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన 300 కోట్లకి సంబంధించి వాటి పనుల గురించి, కొన్ని టెంపుల్స్ లో ఎంట్రీ ఇవ్వకపోవడం పైన ఆ గుడి కి సంబంధించిన విషయాలు పూర్తిస్థాయిలో మాట్లాడడం జరిగింది. అలాగే ఎలవెటెడ్ కారిడార్ లో బాగంగా మెట్రో పొడిగింపు (జూబ్లీ బస్టాండ్ నుండి శామీర్ పేట్ వరకు) అలాగే (సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు) జరిగే పనుల పైన చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ ,కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు నర్మదా మల్లికార్జున నాయకులు పాల్గొనటం జరిగింది.

# 420 హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్



కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్ జనవరి 30,తెలంగాణ పత్రిక: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటితో 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో...మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా. .లింగాపూర్ మండల కేంద్రంలో గాంధీ విగ్రహాలకు వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ నాయకులు,ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ జాటోత్ రాహుల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో వైఫల్యం చెందినది, అట్టి పథకాలను అమలు చెసి ప్రజలకు ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, ఇప్పటి వరకు ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు దళారుల చేత్తుల్లో మోసపోతున్నారు. తిరిగి దళారులతో వ్యవస్థకి తెరాలేపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇచ్చినా హామీలన్నీ వెంటనే పూర్తి చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరగుతుందని చెప్పడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు నుణావత్ కిషన్, బానోత్ కిషన్, ఆడే హోసిరం,జాధవ్ బాబులల్,జాధవ్ బాపూరావు, జాటోత్ నాందేవ్,మాజీ సర్పంచ్ దత్రు ,ఆడే అనిల్ కుమార్, జాధవ్ ఇందల్ మరియు యూత్ సభ్యులు జాధవ్ కైలాష్, చవాన్ కృష్ణ, రాథోడ్ రాజేష్, జాధవ్ మారుతి, జాటోత్ రాజ్ కుమార్,జాధవ్ అజేష్, జాధవ్ రంజిత్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల మృతిపట్ల మంత్రుల దిగ్భ్రాంతి

**- కలెక్టర్ తో మాట్లాడిన జిల్లా ఇన్చార్జీ మంత్రి కొండా సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 30 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని గోవర్ధనగిరిలో ఇద్దరు ఉపాధి హామీ కూలీలు తమ పనుల్లో నిమగ్నమై వుండగా ప్రమాదవశాత్తు గురువారం మరణించడంతో పాటు పలువురు గాయపడం పై ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జీ మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరితో ఫోన్ ద్వారా మాట్లాడి, దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఉపాధి హామీ పథకం కింద నిబంధనల ప్రకారం కూలీలకు అందించాల్సిన ఆర్థిక సహాయం, ఇతర సహకారాలపై కలెక్టర్ తో మంత్రి సురేఖ చర్చించారు. మృతులతో పాటు క్షతగాత్రులకు ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం, ఇతర వెసులబాట్లు త్వరగా అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షతగాత్రుల కోరిక మేరకు వారికి ఇష్టమున్న చోటే వైద్య సౌకర్యం పొందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తీవ్రంగా గాయపడి వరంగల్ జిల్లా ఎంజిఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న స్వరూప ఆరోగ్య పరిస్థితిని మంత్రి సురేఖ ఆరా తీశారు. ఎంజిఎం హాస్పిటల్ సూపరిండెంట్ కిశోర్ తో ఫోన్లో మాట్లాడి ఆమెకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా




కుదుటపడేవరకు చికిత్సను కొనసాగించాలని ఆదేశించారు. స్వరూపకు చికిత్స కొనసాగినన్ని రోజులు ఆమె భర్తకు ఆహారం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. ఉపాధి హామీలో ఇద్దరి మరణానికి కారణమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించారు. గాయపడిన మరో ఇద్దరికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. మరణించిన మరియు గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు.

## ఉపాధి హామి కూలీ కుటుంబాల మరణానికి

# ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**- అధికారులు కనీస పర్యవేక్షణ లేకపోవడంతోనే ప్రమాదం- వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ బాధితులను పరామర్శించాలి.- డిబిఎఫ్ జాతీయకార్యదర్శి పి.శంకర్**




సిద్ధిపేట, జనవరి30(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గొవర్ధనగిరిలో ఉపాధిహామి మాహిళ కూలీ కుటుంబాల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. అక్కన్న పేట మండలం గొవర్దనగిరి సంజివరాయిని గుట్ట కింద పని చేస్తున్న సమయంలో గురువారం జరిగిన ప్రమాద సంఘటనలో మరణించిన సరోజ, మమత తల్లి కూతురుల కుటుంబాలను, గాయపడి హుస్నాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీలను డిబిఎఫ్ బృందం పరామర్శించినది. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ ఉపాధి హమి పని ప్రదేశంలో, జరుగుతున్న పనులపై అధికారుల కనీస పర్యవేక్షణ లేకపోవడం వల్లనె ప్రమాదం జరిగి కూలీలు మరణించిన సంఘటనపై సంఘటన పై న్యాయ విచారణ వేయాలని డిమాండ్ చేశారు.

ఈ ప్రమాదం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగానిలు స్తుందన్నారు.ఇద్దరు మహిళ కూలీలు, అయిదుగురు కూలీలు గాయపడ్డప్ప టికి మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ లు సంఘట స్థలాన్ని సందర్శించకపొడం తగదన్నారు. మంత్రి, కలెక్టర్ వెంటనే బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన మహిళ కూలీకుటుం బాలకు 25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, మృతుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలని, మమత పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకొవాలన్నారు.గాయలపాలై వరంగల్ యంజియం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్వరూపకు 5 లక్షల నష్టపరిహారం, వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలన్నారు. గాయాల పాలైన మరో నాలుగు కుటుంబాలకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు.వారు పని చేయలేరు కాబట్టి వంద రోజుల వేతనం ఒకెసారి చెల్లించాలని కొరారు.రైతు భీమా లాగా కూలీలకు పది లక్షల భీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలన్నారు.ఇకనైన ఇందిరమ్మ ఆత్మీయ భరొసా పథకానికి ఉపాధి హమి షరతును ఎత్తివేయాలన్నారు. డిఆర్డిఓను కలిసి కుటుంబాన్ని అదుకొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి నేతలు సామాజిక వేత్త పొచబోయిన శ్రీహరి యాదవ్, ఐలయ్య, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఆధ్వర్యంలో పత్తి వేలం పాట..

**- రైతులు నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకురావాలి**

**- గ్రామాలలో దళారులను నమ్మి మోసపోవద్దు**

హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక):గురువారం రోజున జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డ్ లో నూతనంగా ఏర్పాటు ఐనటువంటి జమ్మికుంట మార్కెట్ కమిటి ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం మరియు వైస్ ఛైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి పాలకవర్గం సభ్యులు కామిడి శ్రీపతి రెడ్డి, నలగొని సతీష్ , మదాసి సునీల్ , నాయిని రాజేశ్వర్ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్, ఎగ్గెటి సదానందం, మనుపాటి సురేష్ , గడ్డం దీక్షిత్, ఉప్పు శ్రీనివాస్ రెడ్డి, యం. డి. రశీదు పాషా, కందాల తిరుపతి, దొడ్డే శ్యామ్, కటంగూరి శ్రీకాంత్ రెడ్డి, పి. ఎ.సి. ఎ స్ ఛైర్మెన్ ధర్మారం అందరూ పత్తి వేలం పాటలో పాల్గొని అధిక ధరను రైతులకు 7150 కల్పించారు. బుధవారం రోజుని ధర కంటే ఒక 100/- రూపాయలు ఎక్కువ పడినందున రైతులు చాలా సంతోషం వ్యక్తం చేసినారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకురావాలి అని గ్రామళ్ళల్లో దలారులను నమ్మి మోసపోకుండా నేరుగా మార్కెట్ యార్డ్ కి వచ్చి అమ్ముకోగలరని కొత్త పాలకవర్గం రైతులకు తెలపడం జరిగింది.అనంతరం



గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఇవాళ అర్పించి మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడ్తి మరియు పత్తి ఖరీదు దారులు, గుమస్తాలు, హమాలి మరియు దాడువై కార్మికులు పాల్గొన్నారు.

## వాహనదారులు సీట్ బెల్ట్,

# హెల్మెట్ తప్పక ధరించాలి

**ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసుల**

**సూచనలు పాటించి వాహనాలు నడపాలిగజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి**

కుకునూరుపల్లి, జనవరి 30 (తెలంగాణ పత్రిక):మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ప్రజల రక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసుల సలహాలు, సూచనలు పాటించి వాహనాలు నడపాలని, నాలుగు చక్రాల వాహనాలను తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, తల్లిదండ్రులు మైనర్ డ్రైవింగ్ ను ప్రోత్సహించవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కుకునూరుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, యువకులు, వివిధ వాహనాల డ్రైవర్లతో కలిసి కుకునూరు పల్లి మండల కేంద్రంలో గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు.. రోడ్డు నిబంధనల గురించి స్లొగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలిసి ఉంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికి నిబంధనలు తెలిసి ఉండాలని సూచించారు. మానవ తప్పిదం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. అధిక వేగానికి ప్రభుత్వం నిర్దేశించిన వేగానికి వ్యత్యాసము 10, 15 నిమిషాలు మాత్రమే ఉంటుందని అధిక వేగంతో ప్రయాణించి ప్రమాదాలకు గురై కుటుంబాలను శోకసముద్రంలో ముంచవద్దని తెలిపారు.




ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రాంగ్ సైడ్ వాహనాలు నడపవద్దని సూచించారు. అధిక వేగం చాలా ప్రమాదకరమని తెలిపారు. పరిమితికి మించి వాహనాలల్లో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, స్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్ భద్రతా మాసోత్సవాలు





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 30:జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా మన హుజూర్నగర్ కోదాడ రోడ్ నందు గల లారి ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణం నందు అవగాహన సదస్సు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్ రెడ్డి వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యము గ్రీన్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ మర్రెడ్డి,కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ కాకి శ్రీధర్ గౌడ్, శ్రీ చైతన్య స్కూల్ తరఫున ధీన్ ప్రేమ్ సాగర్ , ఎం డి అర్ స్కూల్ ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి , లారీ ఓనర్స్ అసోసి యేషన్ గౌరవ అధ్యక్షులు దొంతి రెడ్డి సంజీవరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఇంద్రారెడ్డి కోశాధికారి శ్రీనివాస రాజు ఉపాధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాస్ సత్యనారాయణ ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ చంద్రశేఖర్, కోశాధికారి కోడిమల లక్ష్మణ్, జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షులు పారాసాయి నాయుడు,ప్రధాన కార్యదర్శి పిల్లి శివశంకర్ డిఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ దగ్గుపాటి బాబురావు విచ్చేశారు. ఇటి కార్యక్రమానికి స్వచ్ఛందంగా విచ్చేసి సుమారు 30 మందికి హెల్మెట్లు అందజేసిన మాజీ 9వ వార్డు కౌన్సిలర్ బొల్లెద్దు జైలు దనమ్మ ముఖ్య అతిధులు, పట్టణ ప్రముఖులు ప్రశంసలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ భద్రతా చిన్నపాటి చిట్కాలను అనుసరించడం ,వాటిని అమలు చేయడం వలన మన రహదారులను సురక్షితంగా ప్రయాణం చేయడంలో సహాయపడుతుందని, ఎల్లప్పుడూ సురక్షితమైన వేగంతో డ్రైవ్ చేయడం శ్రేయస్కరం అని,సగటు వేగంలో ప్రతి 1% పెరుగుదలకు, ప్రాణాంతకమైన క్రాష్ ప్రమాదంలో 4% పెరుగుదల ఉందని గణాంకాలు సూచిస్తున్నయని అని, వాహనం నడుపుతున్నప్పుడు పట్టీ ఉన్న హెల్మెట్ (ప్రమాణం) ధరించడం వలన మంచి నాణ్యమైన హెల్మెట్ ధరించడం వల్ల మరణ ప్రమాదాన్ని 42% మరియు తీవ్రమైన గాయల నుండి సుమారు70%తగ్గించవచ్చు, ప్రమాదాలను నివారించడానికి సీటు బెల్ట్ (డ్రైవర్ మరియు ప్రయాణీకుడు ఇద్దరూ) ధరించాలి అని, సీటు బెల్ట్ ధరించడం వల్ల ఫ్రంట్ సీటులో ఉన్నవారిలో గాయాలు మరియు మరణాల ప్రమాదాన్ని 45-50% మరియు వెనుక సీటులో ఉన్నవారు 25-75% వరకు తగ్గిస్తుంది

అని, పిల్లలను ముందు సీట్లలో కూర్చోబెట్టకూడదు అని, నిర్బంధంలో పిల్లలను ఉంచడం వలన కనీసం 60% మరణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది, ముఖ్యంగా 4 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ముందు సీట్లో కూర్చోబెట్టరాదని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఏకాగ్రతకు భంగం కలిగించే మొబైల్ ఫోన్‌లు లేదా ఇతర గాడ్జెట్‌లను ఉపయోగించవద్దు అని, సంగీత సిస్టమ్‌ల వాయిస్ స్థాయి సురక్షితమైన వినగల పరిమితుల్లో వుండాలి అని, వాహనాలు గడిపేటప్పుడు ఇయర్ ఫోన్స్ పెట్టరాదు అని, ఇతర వాహన డ్రైవర్లు లేదా పాదచారుల దృష్టిని మరల్చే రహదారిపై అవాంఛిత హారన్‌లను మ్రోగించరాదు అని, వాహన నిర్వహణ ఫ్రీక్వెన్సీ ప్రకారం మీ వాహనం సరిగ్గా సర్వీస్ చేయ బడిందని నిర్ధారించుకున్న తరవాత వాహనలను నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని, డ్రింక్ మరియు డ్రైవింగ్ కంటే ఎక్కువ రక్త-ఆల్కహాల్ గాఢత కలిగి ఉన్నప్పుడు ప్రమాదాల ప్రమాదాన్ని పెంచుతుందని, సురక్షితంగా ఉండటానికి ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన ముఖ్యమైన భద్రతా చర్యలు తీసుకోవాలి అని అలాగే, మైనర్‌లకు వాహనాలు నడపడానికి ఇవ్వకూ దదని, పిల్లలకు చిన్నవయస్సులోనే ఈ భద్రతా చర్యలను నేర్పించడం చాలా ముఖ్యం అని,తద్వారా వారు భవిష్యత్తులో దురదృష్టకర సంఘట నలను నివారించవచ్చు అని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు,భారీ వాహనదారుల యజమానులు,డ్రైవర్లు, ద్విచక్ర షో రూం వారు, యాజమాన్యులు,ప్రైవేట్ ట్రావెల్స్ వారి తో పాటు పట్టణ ప్రజలు,పాత్రికేయ మిత్రులు, స్వచ్ఛంద సేవా సంస్థల వారు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సంఘ కమిటీ సభ్యులు ఈశ్వర చారి, గద్దం రాజు, అచ్చయ్య, సంఘ సభ్యులు, డీసీఎం అసోసియేషన్, ఆటో యూనియన్, వివిధ ట్రాన్స్పోర్ట్ యజమానులు, ఉద్యోగులు, షో రూమ్ యజమానులు..... ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు......

## గుర్తుతెలియని మహిళా మృతి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30. కామారెడ్డి పట్టణంలో రైల్వే స్టేషన్ ఎదురుగా గల ఇందిరా చౌక్ వద్ద, ఒక గుర్తుతెలియని ఆడ మనిషి, వయసు సుమారు 50-55 మధ్యగల ఆమె, గత కొన్ని రోజుల నుండి ఇక్కడే ఉంటూ, భిక్షాటన చేస్తూ నివసిస్తూ, తేదీ 29-1-2025 నాటి సాయంత్రం 4గం.ల సమయం,లో ఇంద్ర చౌక్ గద్దె పైన పడుకొని, పడుకున్న ప్రదేశంలోనే చనిపోయినట్లుగా తమకు సమాచారం వచ్చిందని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఆమె యొక్క మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగిందని, ఈమె పింకు రంగు గల జాకెట్ ను, ఆకుపచ్చ రంగు గల చీరను ధరించి ఉంది. చుట్టుపక్కల విచారణ చేయగా గత కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడే రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలలో తిరుగుతూ, భిక్షాటన చేస్తూ ఉండేదని తెలిసింది. ఈమె ఆచూకీ తెలిసిన ఎవరైనా కూడా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కామారెడ్డి టౌన్ 8712686145, 8712666242 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

### ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

### ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



కొత్తగూడెం టౌన్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక):జాతీయ రోడ్డు భద్ర తా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసులు వాహనదారులకు,విద్యార్థినీ,విద్యార్థులకు ముఖ్యంగా ఆటోడ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా భారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్నారు. ఎస్పీ పాటు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి,జిల్లా రవాణాధికారి వెంకట రమణలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందుగా విద్యార్థులతో కలిసి అక్కడ రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. వాహనదారులందరూ హెల్మెట్,సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు. ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 కు పైగా ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో సహా హాజరయ్యారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ సోదరులు కూడా ఖాకీ యూనిఫామ్ ధరించి ఈ కార్యక్రమానికి హాజరవడంతో ప్రకాశం స్టేడియం ప్రాంగణమంతా ఖాకీమయమైందని అన్నారు. ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని అన్నారు. పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మరియు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా కూడా మెలగాలని కోరారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు సంబంధించి పోలీస్ శాఖ తరపున తయారుచేసిన స్టిక్కర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్ల అందరూ కూడా తమ సమాచారంతో కూడిన స్టిక్కర్లను కచ్చితంగా అమర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం మరియు జిల్లా పౌరసంబంధాల శాఖ కళాకారుల చేత ట్రాఫిక్ అవగాహనపై పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్,మదార్ మరియు పట్టణ సీఐలు కరుణాకర్, రమేష్,శివ ప్రసాద్ మరియు జూలూరుపాడు సీఐ ఇంద్రశేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా పాలాభిషేకం..




హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక):ఇల్లంతకుంట మండలంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక లక్ష్మీనరసింహ ట్రేడర్స్ వద్ద మహాత్మా గాంధీ చిత్రపటనికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛభారత్ జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ అధ్యక్షుడు వంగల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుండా శ్రీనివాస్ కోశాధికారి కండెం వేణు, మరియు డి సి గుండా కేదారి, మాడిశెట్టి రాంబాబు, మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## కేంద్ర బడ్జెట్ లో కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలి

### సెంట్రల్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి



చుంచుపల్లి మండలం జనవరి 30 ( తెలంగాణ పత్రిక):కాజీపేట లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి వేలాదిమంది యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలి కరోనాలో రద్దు అయిన రైళ్ళను, కొల్హాపూర్ ఎక్స్ప్రెస్ ను తిరిగి తక్షణం పునరుద్ధరించాలి సెంటర్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ వై. శ్రీనివాసరెడ్డి 2025 సంవత్సరం ఫిబ్రవరి 1వ, తారీఖున కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టే బడ్జెట్ లో కొత్తగూడెం కేంద్రంగా నిర్మించే కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన తక్షణమే నిర్మాణం పూర్తి చేసి తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని సౌత్ సెంట్రల్ రైల్వే డి. ఆర్. యు. సి. సి. మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ కు మరియు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు మెయిల్స్ ద్వారా వినతి పత్రాలను పంపించడం జరిగింది అట్లాగే కరోనాలో రద్దయిన రైళ్లను, కొలహపూర్ ఎక్స్ప్రెస్ రైలును తిరిగి తక్షణం ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం నుండి డోర్నకల్ వరకు డబుల్ ట్రాక్ నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని, అమృత్ భారత్ నిధుల ద్వారా నిర్మిస్తున్న రైల్వేస్టేషన్లఆధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అదేవిధంగా పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శిరిడీకి కొత్తగూడెం నుండి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని భద్రాచలం రామాలయానికి భక్తుల సౌకర్యార్థం రైల్వే లైన్ తో పాటు ప్రత్యేక రైలును నడపాలని శ్రీనివాస్ రెడ్డి కేంద్ర మంత్రులకు సెంట్రల్ రైల్వే అధికారులకు విన్నవించారు.

## దళితుల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

### -చిన్నకోడూరు, సిద్దిపేట అర్బన్ మండలాల్లో పర్యటించిన హిమాచల్ ప్రదేశ్ అధ్యయన బృందం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 30 (తెలంగాణ పత్రిక): దేశంలో వివక్షత ఎదుర్కొంటున్న దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ సబ్ ప్లాన్ ఉద్యమకారులు సుక్దేవ్ విశ్వాస్, బిమ్లా విశ్వాస్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని చిన్నకోడూరు, సిద్దిపేట అర్బన్ మండలాలలో పర్యటించారు. ఎస్సీ సర్పంచుగా ఉత్తమ అవార్డు పొందిన అనంత సాగర్గ్రామాన్ని సందర్శించి ఎస్సీల జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. సబ్ ప్లాన్ నిధుల దార నిర్మించిన కుల సంఘం భవనం, అంగన్వాడి కేంద్రం, సిసి రోడ్లు పరిశీలించారు. చెల్కలపల్లిలో రొడ్డ జాకబ్ దళిత బంధు పథకం ద్వారా ఏర్పాటుచేసిన పాడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పరిశీలించారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి బాలికల గురుకుల పాఠశాల, డిగ్రీ కళాశాలను సందర్శించి ఎస్సీ సప్లై నిధులు సమకూర్చే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ అమలు కోసం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యమిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ సేకరించిన అంశాలను తమ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామంటూ వెల్లడించారు. వారి వెంట సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఫీల్డ్ ఆఫీసర్ దినేష్, ప్రోగ్రెసివ్ పేరెంట్ లీగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్ల శంకర్, ప్రతినిధులు గాజుల బాబు, పొన్నాల నర్సింలు, దప్పు దశరథం, భూపాల్, జమున, వనిత తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి అమరవీరుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా నిర్వహించారు



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- జనవరి 30:జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి అమరవీరుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.. అహింస ఆయుధంగా స్వాతంత్ర్యం కోసం గాంధీ అలుపెరగని పోరాటం చేశారని భిన్నత్వంలో ఏకత్వం తీసుకువచ్చి బ్రిటిష్ వారిపై పోరాటాన్ని ముందుండి నడిపించిన విధానమును కొనియాడారు,దేశం కోసం దేశ రక్షణకై ప్రాణత్యాగం చేస్తున్న రక్షణ వ్యవస్థ త్యాగాలను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు గాంధీ తన జీవితకాలం కలలు గన్న కుష్టివ్యాధి నిర్మూలన, కుష్టువ్యాది రహిత సమాజంకై వైద్య సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు ఇదే కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు కొణతం వెంకట రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు 5000 రూపాయలు వెచ్చించి స్టడీ మెటీరియల్ అందించారు గణితం మెరిట్ విద్యార్థులకు 10000 రూపాయల నగదు బహుమానం అందిస్తానని ప్రకటించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ చౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహ రావు మాధవి నాగమణి ఎన్ వి భానుమతి జానయ్య బికోజి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు వైద్య సిబ్బంది నరసయ్య లాల్ విజయలక్ష్మి సరస్వతి మరియు ఆశాలు పాల్గొన్నారు..

## ప్రజా ప్రభుత్వం పై బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

### కాంగ్రెస్ పార్టి నాయకుడు రిజ్వాన్



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:30 ( తెలంగాణ దినపత్రిక ) మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. 13 నెల కాలంలోనే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం హామీలు ఇచ్చిన పథకాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన అన్నారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. గృహనిగా ఉండే సునీత రెడ్డి ఎమ్మెల్యే చేసిన స్థాయి డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , వారి స్థాయి గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదు. నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ సైనికుడిగా పనిచేసే వ్యక్తి కానీ పదవుల కోసం పార్టీ మారే వ్యక్తి కాదు. నియోజకవర్గ ఇంచార్జ్ రాజిరెడ్డి ఓడినప్పటికీ ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తునారు. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే ముందు మాజీ సీఎం కేసీఆర్ మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత మీది, సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్ లేకుండా పేద ప్రజలకు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలని కృషి చేస్తున్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ రాజిరెడ్డి ఓడినప్పటికీ ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తునారు. సీఎం రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపిపి శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్,నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్,రషిద్, నర్సాపూర్ పి ఎ సి ఎస్ చైర్మెన్ రాజు యాదవ్, నర్సాపూర్ మండల్ ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్,నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అజ్మత్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివ ప్రసాద్ గౌడ్,నరేష్, ఐ ఎన్ టి యు సి (ఎఫ్) జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, సతీష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 30 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసులు వాహనదారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు ము ఖ్యంగా ఆటోడ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా భారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్నారు. ఎస్పీ తో పాటు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి, జిల్లా రవాణాధికారి వెంకట రమణలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందుగా విద్యార్థులతో కలిసి అక్కడ రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. వాహనదారులందరూ హెల్మెట్,సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు. ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 కు పైగా ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో సహా హాజరయ్యారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ సోదరులు కూడా ఖాకీ యూనిఫామ్ ధరించి ఈ కార్యక్రమానికి హాజరవడంతో ప్రకాశం స్టేడియం ప్రాంగణమంతా ఖాకీమయమైందని అన్నారు. ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని అన్నారు. పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మరియు అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా కూడా మెలగాలని కోరారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు సంబంధించి పోలీస్ శాఖ తరపున తయారుచేసిన స్టిక్కర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్ల అందరూ కూడా తమ సమాచారంతో కూడిన స్టిక్కర్లను కచ్చితంగా అమర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం మరియు జిల్లా పౌరసంబంధాల శాఖ కళాకారుల చేత ట్రాఫిక్ అవగాహనపై పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్,మదార్ మరియు పట్టణ సీఐలు కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్ మరియు జూలూరుపాడు సీఐ ఇంద్రశేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించారు.

## లక్ష డప్పులు వేల గొంతుకలు,కోట్లాది ప్రజల ఆకాంక్ష సూర్యాపేటలో జిల్లా సన్నాహక సదస్సును విజయవంతం చేయండి

### ఎం.జె.ఎఫ్. జిల్లా సహాయ కార్యదర్శి కాంపాటి సందీప్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 30 :ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదు లో జరిగే లక్షల డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా జరుగు తున్న సన్నాహక సదస్సు ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 31వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు లక్షల డప్పులు వేల గొంతులు నల్గొండ, సూర్యపేట రెండు జిల్లాల సంయుక్త సదస్సు విజయవంతం చేయాలని ఎం.జె ఎఫ్ . సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కాంపాటి మాదిగ పిలుపునిచ్చారు. ఈ సదస్సుకుముఖ్యఅతిథిగా శ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎంఆర్పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల జాతీయ, రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ,మండల నాయకులు తమ జిల్లా నియోజక వర్గ పరిధిలోని ప్రతి మండలము నుండి 50 నుండి 100 మందికి తగ్గకుండా వచ్చే విధంగా వాహనాలు సమకూర్చుకుని బాధ్యతాయుతంగా సూర్యాపేట చేరుకోగలరు. నాయకుల సొంత గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలించాలి. మీటింగ్ కు వచ్చి ఏ స్థాయి నాయకుడైన మీటింగులో పాల్గొనాలని ప్రతి ఒక్కరి దగ్గర సంకలో డప్పు ఉండాలి. ఉద్యమ సూత్రాన్ని ఎవరు ఎట్టి పరిస్థితుల్లో విస్మరించకూడదని తెలిపారు. ఇట్టి సమావేశంలో మఠంపల్లి గ్రామ ఉపాధ్యక్షులు ఆరాల అంజి. ప్రచార కార్యదర్శి తడిచిన విజయ్. ఎల్లయ్య. ఆరాల సైదులు. కాటేపల్లి రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి"మండల పరిషత్"ప్రారంభం..

# తొలి ఎంపీడీవో గా విధుల్లో చేరిన'హరిప్రసాద్'



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 30: ఎన్నో రోజులుగా ఎదురు చూ స్తోన్న మండల ప్రజల కల సాకారమయింది. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల పరిషత్ కార్యాలయం పాత హాస్టల్ భవనంలో గురువారం ప్రారంభమైంది. కలెక్టర్ ఆదేశాల మేరకు తొలి ఎంపీడీవో గా హరిప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. నూతన ఎంపీడీవోను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీకార్యదర్శులు, కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి,సీపీఎం ప్రజాసంఘాల నాయకులు,పౌరులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో మాట్లాడుతూ..కొత్తగా ఏర్పడిన మండలంలో సమస్యలు పరిష్కరించుకుం దామని,ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అన్ని పార్టీలతోపాటు ప్రజలు ఉద్యోగులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు దీకొండ వెంకన్న గౌడ్,గుండ వెంకన్న, ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము,పంచాయితీ కార్యదర్శులు లక్ష్మీకాంత్,బొమ్మెర వాణి,వేద రాజేశ్వర్,అనిల్ కుమార్,అశోక్,రాజేష్,వినోద్ కుమార్,వివిధ పార్టీల నాయకులు బైరుఅశోక్ గౌడ్,పింగిలి శ్రీనివాస్,చిన్నాల కట్టయ్య, సతీష్,బాబురావు,కదిర జగన్ గౌడ్,ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి,రావుల మల్లేశం,డా. వెంకన్న,కావటి నరసయ్య,కొట్టం చరణ్,వల్లంల మురళి తదితరులు పాల్గొన్నారు.

## పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం నగదు పంపిణీ..



హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మండలం లోని కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ తో పాటు నగదు అందజేశారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి గురువారం రోజున పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పుల్లూరి ఓదెలు కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు 2500 నగదు ను అందించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పింగిలి శ్రీకాంత్ కూతురు లక్కీ ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ ,గండి రంజిత్ కుమార్ గౌడ్ ,గిరవేన రాజయ్య, యాదవ్ గిరవేన బిక్షపతి యాదవ్, బండారి శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు



ఆమనగల్లు జనవరి 30 తెలంగాణ పత్రిక బాపూజీ అహింసా మార్గం అందరికీ అనుసరణీయమని మండల పార్టీ అధ్యక్షులు తెల్లమల్ల జగన్ అన్నారు. అహింస ,శాంతి సిద్ధాంతాల ద్వారా దేశ ప్రజలను ఏకం చేసి స్వాతంత్రాన్ని సాధించిన మహాత్మా గాంధీ చిరస్మరణీయుడని ఆయన కొనియాడారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు మానయ్య కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామ్ రెడ్డి, రమేష్ కసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఖాదర్, సురేష్, అలిమ్ జిల్లా కార్యదర్శీ ఫరీద్ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, మాజీ పి పి అనిత విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్రు నాజర్, మహేష్, ఖాదర్ ఖాద్రి శీను శ్రీధర్ రఫీ శీను కృష్ణ యాదవ్ శివ అంజత్, నరసింహ , మల్లేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

# పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 30 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలల ప్రిన్సిపల్ లు మరియు మునిసిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి మనుగడలోకి వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ స్థానాలతో పాటు వరంగల్ - ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీకానుండగా ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారని, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13వ తేదీ వరకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి మూడవ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫోటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్, పబ్లిక్ పార్క్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టికర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపివేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో

# చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 30:ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం రోజు యాదగిరిగుట్ట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలను,వంట చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థు లను ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఉత్తమ ఫలితాలు వచ్చేలా సాధన చేయించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. కిచెన్ షెడ్ లేకపోవడంతో,ఏఈ కి ఫోన్ చేసి కిచెన్ షెడ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు షీభా,జ్యోతి శంకరయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు అందడం లేదని

# ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత




పినపాక ఆర్ సి,, జనవరి 30,,తెలంగాణ పత్రిక :పినపాక మండలంలో గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది పనులు చేస్తున్నప్పటికీ గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు అందించకపోవడంతో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిరసన తెలుపుతూ ఎంపీడీఓ రామకృష్ణ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు ఏపీవో వీరభద్ర స్వామి తెలిపారు. అనంతరం ఏపీవో మాట్లాడుతూ రెండు, మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో అప్పులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న జీతాలతోపాటు ఇకపై ప్రతి నెలా సమయానికి జీతాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీఏ లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## కెనాల్ బౌండ్రి కబ్జా అక్రమాదారునికి

# అధికారుల ప్రజాప్రతినిధుల అండనా?

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమయ్య.



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 30: కోటగిరి మండల కేంద్రంలో గత 20 రోజుల నుండి నిజాంసాగర్ కెనాల్ బౌండ్రి 28/ 1/ 2 కబ్జా స్థలాన్ని వివిధ పార్టీల నాయకులు దళిత సంఘాల నాయకులు అఖిలపక్షం నాయకులు పార్టీలు ,రైతులకు మద్దతుగా అనేక రకాలుగా నిరసన కార్యక్రమం చేపట్టిన. సంబంధిత అధికారులు పట్టించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇరిగేషన్ ఏఈకి వినతి పత్రం...... సబ్ కలెక్టర్ కు రైతులు దరఖాస్తు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు దారితీస్తుందన్నారు., కోటగిరి బస్టాండ్ ప్రక్కన ఎత్తోండ గ్రామానికి వెళ్లే దారిలో లక్షలాది రూపాయల ఖరీదు చేసే కెనాల్ బౌండ్రి కబ్జా స్థలాన్ని రఫిక్ అనే వ్యక్తి దర్జాగా కబ్జా చేసి నిర్మా ణాలు చేపడితే ఎలాంటి పర్మిషన్ లేకుండా నిర్మాణం చేపడు తున్నారని గ్రామ కార్యదర్శి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. రైతులు తమ పంట పొలాలకు నీరు తీసుకుపోయే కాలువను పూర్తిగా కబ్జా చేసిన రఫిక్ పై చర్య తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి అధికారులపై చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకొని కెనాల్ కబ్జా స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు., ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, అడ్డికే రాజేశ్వర్ , జిల్లా ఉపాధ్యక్షులు రామ్ దాస్ , జిల్లా నాయకులు సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి , గంగాధర్ అట్లాగే సిపిఐ ,మండల కార్యదర్శి ,విఠల్ గౌడ్ ,సిపిఐ నాయకులు రాజు, మరియు, బిజెపి మండల అధ్యక్షులు వేముల నవీన్, ఆయకట్టు రైతులు దేశాయ్ గారు, పోశెట్టి , మారా సాయిలు, గంగారం ,ఉమాకాంత్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.జీఎన్.ఆర్.ఎస్ .నిధులనుండి ఏడు లక్షల రూపాయల సి.సి రోడ్డు పనులు ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- జనవరి 30:నేరేడుచర్ల మండలం జానలదిన్న నూతన గ్రామపంచాయతీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం. ఎం.జీ.ఎన్. ఆర్. ఎస్ . నిధుల నుండి 102 మీటర్లు పొడవు ఏడు లక్షల రూపాయలు నిధులతో సి.సి .రోడ్డు శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లసురేష్ రెడ్డి ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు , పంచాయతీ కార్యదర్శి వరియా నాయక్ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు పారేపల్లి సత్యనారాయణ ,నేరేడుచర్ల సహకార సంఘం డైరెక్టర్ దేవలపల్లి శంకరాచారి ,జానల్ దీన్న గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాడ వెంకటరెడ్డి, కుసుమ సోమిరెడ్డికాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యగారు, రమణా భట్టాచార్యులు గాదెవెంకటరెడ్డి ,చాడ వె%శీ%కటరెడ్డి , గ్రామ ప్రజలులంజపల్లి నాగార్జున, తక్కెళ్ల నాగార్జున, పుల్లయ్య,సుబ్బయ్య, అంకిరెడ్డి సైదులు రాజు సిహెచ్ శ్రీనివాస్, ఆంజనేయులు, నరసయ్య, కాంట్రాక్టర్ నాగు నాయక్ పాల్గొన్నారు

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 30:దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు.అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : జనవరి 30. తుంగతుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగమృతులను స్మరించుకుంటూ జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్ర మం లోజిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, కొండరాజు, మోర బిక్షం, గుండ గాని సుధాకర్, అక్కినేపల్లి నరేష్, మాచర్ల అనిల్, దేవరపు రమేష్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు మీద నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక)తాడిచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి వీరగోని రాములు గౌడ్ ( 55 ) అనే గీతా కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో జరిగింది. గ్రామస్తులు గీతా కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం రాములు గౌడ్ రోజువారి మాదిరిగానే తాడిచెట్టు పైకి ఎక్కి కళ్ళు తీస్తుండగా అదుపుతప్పి జారిపడ్డాడు. దీంతో అతడి వెన్నెముకకు చేతులు, కాళ్లకు, తీవ్ర గాయాలు కాగా గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే జమ్మికుంట లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గీతా వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న రాములు గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించి. మెరుగైన వైద్య సహాయం అందించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి కన్నుమూత..



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 30:చికిత్స పొందుతూ వ్యక్తి కన్నుమూసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన చల్లమల్ల గుట్ట స్వామి(54) ఈనెల 6న తన ఇంటి ముందు ఉన్న చెట్లను తొలగిస్తూ చదును చేస్తున్నాడు.ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన పెద్దూరి నర్సయ్య గుట్టయ్యను నెట్టి వేశాడు. దీంతో ఆయనకు దెబ్బలు తగిరాయి.ఆసుపత్రికి వెళ్ళినా నొప్పి తగ్గలేదు.తిరిగి మళ్లీ హాస్పిటల్కు వెళ్లాడు. కిడ్నీ,లివర్ డ్యామేజయిందని చెప్పడంతో ఎంజీఎం లో చికిత్స కోసం అడ్మిట్ చేశారు.చికిత్స పొందుతూ ఈనెల 29(బుధవారం) కన్నుమూశాడు.గతంలో గుట్టయ్యకు మద్యం అలవాటు ఉంది. నెట్టివేసిన దెబ్బ మూలంగానో,లేని పక్షంలో మద్యం తాగడం వలననో చనిపోయి ఉండవచ్చు.ఈ మేరకు గుట్టయ్య భార్య హైమ చేసిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## భారతదేశంలో అత్యధిక దేవాలయాలు ఉన్న రాష్ట్రాలు ఏవో తెలుసా..

భారతదేశంలో దేవాలయాల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది అనే విషయం మన అందరికీ తెలిసిందే. కొన్ని ప్రాంతాలలో మరీ ముఖ్యంగా ఎక్కువ దేవాలయాలు ఉంటూ ఉంటాయి. ఇక ఏదైనా ప్రసిద్ధి పొందిన దేవాలయం ఉంది అంటే దాని చుట్టు పక్కల కూడా పెద్ద ఎత్తున దేవాలయాలు ఉంటాయి. ఇకపోతే భారత దేశంలో అత్యధిక దేవాలయాలు కలిగిన టాప్ 7 రాష్ట్రాలు ఏవి ..? ఆ రాష్ట్రాలలో ఎన్ని దేవాలయాలు ఉన్నాయి అనే వివరాలను తెలుసుకుందాం.రాజస్థాన్ : రాజస్థాన్ రాష్ట్రం భారతదేశంలో ఎక్కువ దేవాలయాలు కలిగి ఉన్న లిస్ట్ లో ఏడవ స్థానంలో ఉంది. ఈ రాష్ట్రంలో 39000 దేవాలయాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ : భారతదేశంలో అత్యధిక దేవాలయాలు కలిగి ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 6 వ స్థానంలో ఉంది.

## ఘనంగా భవాని రామలింగేశ్వర దేవాలయంలో రుద్రాభిషేకం

# అన్న ప్రసాద వితరణ... జూలూరి సురేష్ దంపతులు

### రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు వీరభద్రేశ్వర స్వామికి అభిషేకం

ఆమనగల్లు జనవరి 30 తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణం అయ్యప్ప కొండ శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి శివాలయం లో గురువారం జూలూరి సురేష్ దంపతులు శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీ వీరభద్రేశ్వర స్వాముల వారికి గురుస్వామి బిట్టి సాయిలు ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణ దేవాలయ సభ్యులు ఘనంగా నిర్వహించారు. శివ స్వాములు అందరూ జూలూరు సురేష్ దంపతులను ఆశీర్వదించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జూలూరి సురేష్ మాట్లాడుతూ శివరాత్రి ఘడియల్లో స్వామివారికి రుద్రాభిషేకం చేయడం ఆనందంగా ఉందన్నారు. పార్వతి పరమేశ్వరులకు పూజా నిర్వహించడం మా పూర్వజన సుప్రతంగా భావిస్తున్నామన్నారు. అన్న శివ స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తూ చేస్తున్నామన్నారు.శ్రీశ్రీశ్రీ భవాని



రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పుష్యమాసా అమావాస్య సందర్భంగా శ్రీ వీరభద్రేశ్వర స్వాముల వారికి అభిషేకం ప్రత్యేక పూజలు గురు స్వామి బిట్టి సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ పూజారి మల్లికార్జున్, అయ్యప్ప స్వామి నాగిళ్ల అశోక్, గురు స్వాములు శీను, అశోక్, రాజశేఖర్, వెంకట్, గోవర్ధన్, గణేష్ , శ్రీనివాస్ రెడ్డి, రాజు, వెంకటేష్, మహేష్, స్వాములు, కన్నె స్వాములు, స్వాములు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతమైన జర్నలిస్టుల నిరసన...

## రోడ్డుపై బైఠాయింపు రాస్తారోకో, మాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం..




హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక)మా ఇల్లు మాకు కావాలంటూ హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలు ఉధృతమయ్యాయి. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు హుజురాబాద్ జర్నలిస్టులతో పాటు వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలతో ప్రెస్ క్లబ్ నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో బైఠాయించారు. అనంతరం రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పెడచెవిన పెట్టడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్ల స్థలాలలో జర్నలిస్టులు లక్షలు వెచ్చించి గృహ నిర్మాణాలు చేసుకున్నారని, వెంటనే వాటిని పూర్తిస్థాయిలో వారికి కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు ,ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యలే పరిష్కరించకుంటే ప్రజా ప్రభుత్వ మని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజల కష్టాలు ఎలా తీరుస్తుందని వారి ప్రశ్నించారు. వెంటనే నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని వారికి పూర్తిస్థాయిలో ఇళ్ళ నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారు చేపట్టే ప్రతి నిరసన కార్యక్రమంలో తమ పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని అన్నారు. జర్నలిస్టు సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జమ్మికుంట రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ లు కాయిత రాములు, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్ ,మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక, బిఆర్ఎస్ నాయకుడు గందే శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్ ,బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు , ప్రజాసంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, మార్త రవి, చందుపట్ల జనార్ధన్, మాజీ కౌన్సిలర్లు మారపల్లి సుశీల కళ్ళపల్లి రామాదేవి, ముత్యం రాజు తాళ్లపల్లి శ్రీనివాస్ , బిజెపి నాయకు తూర్పాటి రాజు ,లక్ష్మి,రాజు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 30 ఉదయం 6 గంటల సమయంలో పోచంపాడ్ ఆర్మూర్ రూట్ వాచ్ నిర్వహిస్తుండగా నేషనల్ హైవే44 (నిర్మల్ నుండి ఆర్మూర్ వైపు వస్తున్న ) వద్ద ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఎండు గంజాయిని సంచిలో అక్రమరవాణా చేస్తూ పట్టుబడ్డారు. నిందితుల వివరాలు.సబ్లె ప్రకాష్ తండ్రి పేరు: రంజిత్ సింగ్ లింగట్ల (వి)నేరేడుగొండ (మ) బరదవల్ గవస్కర్, లింగట్ల (వి) నేరేడుగొండ (మ)తో కలిసి ఇట్టి ఎండు గంజాయిని ఎక్కడి నుండి తీసుకొస్తున్నారు అని విచారించగా నేరేడుగొండ ( ఆదిలాబాద్ జిల్లా) నుండి గుర్తు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు పోచంపాడ్ లో యువకులకు విక్రయిస్తున్నాము అని తెలిపినారు. గంజాయిని అక్రమంగా రవాణా చేయడం అమ్మడం నేరమని తెలిపి వారి వద్దనుండి (1.300) కిలో ల ఎండు గంజాయిని, ఒక బజాజ్ పల్సర్150 బైక్ మరియు రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని సబ్లె ప్రకాష్, బర్దావల్ గవస్కర్ లను చట్టపరమైన చర్యల కొరకు ఆర్మూర్ కోర్టు నందు హాజరు పరచడం జరిగింది. ఆదిలాబాద్ నుండి ఎండు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నేరస్థులపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది . యువత ఎండు గంజాయిని సేవిస్తూ



దురలవాట్లకు బానిస కాకూడదని, అక్రమంగా ఎండు గంజాయిని రవాణా చేయడం కానీ,కలిగి ఉండడం కానీ నేరమని అట్టి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కె .స్టీవెన్సన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టరు ఆర్మూర్ తెలపడం జరిగింది. ఈ దాడిలో పాల్గొన్న వారు కె. స్టీవెన్సన్ సీఐ బి. చంద్రమౌళి ఎస్సై సాయిలు,వికాస్ గౌడ్,సందీప్,నరేష్, ధర్మేందేర్,శ్రీనివాస్,సాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిపోయిన ఇస్లావత్ చరణ్ జాడ

# తెలిపిన వారికి తగిన పారితోషికం

### గూడూరు సబ్ ఇన్స్పెక్టర్ గిరిధర్ రెడ్డి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండల పరిధిలోని, కోమటిపల్లి తండా గ్రామానికి చెందిన, ఇస్లావత్ నరసింహా %ా/శీ% జగ్మాల్ కుమారుడైన, ఇస్లావత్ చరణ్, 13 సంవత్సరాలు, సీతానగరం లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో చదువుతున్నాడు. సంక్రాంతి పండుగ సెలవుల తర్వాత, జనవరి నెల 23/ 2025 గురువారం రోజున, మధ్యాహ్నం 1:30 గంటలకు తన కొడుకుకి సామాన్లు కొనిచ్చి, హాస్టల్ ముందు దించి, లోపలికి వెళ్ళమని చెప్పి,గూడూరుకు తన కూతురునీ దించడానికి వచ్చినాడు. తర్వాత రోజు అనగా, జనవరి 30/ 2025 రోజున ఉదయం 7:00కి తన గ్రామానికి చెందిన, ఇస్లావత్ వికాస్అనే అబ్బాయి వార్డెన్ఫోన్ ద్వారా ఫోన్ చేసి చరణ్ ఇంకా రాలేదని, ఎప్పుడు పంపుతున్నారని అడగగా, తను 23 వ తారీఖున బుధవారం రోజుననే పంపించి వచ్చినా నని చెప్పగా, తను ఇక్కడలేదని వారు చెప్పగా, అతని కోసం అన్ని దిక్కుల వెతికిన, ఎక్కడ తగిన ఆచూకీ తెలియ రాలేదు. ఇట్టి విషయంపై గూడూరు పిఎస్ లో



కేసు నమోదు చేశారు. ఎవరైనాఈ అబ్బాయి వివరాలు తెలియపరిస్తే 10,000/- పారితోషకం ఇవ్వబడును. సమాచారం కోసం ఈ ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వండి. అబ్బాయి తండ్రి ఫోన్: 9666574633, పోలీస్ స్టేషన్ గూడూర్: 87126 56963, ఎస్సై గూడూర్: 87126 56962, సీఐ గూడూరు: 8712656 960 ఫోన్ నెంబర్లకు సమాచారం గూడూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేత



పాలకుర్తి జనవరి 30(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని అంగడి కాలనీకి చెందిన మామిండ్ల (కోళ్ళ)ఎల్లమ్మ అనారోగ్యంతో ఈ నెల 21 వ తేదీన మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య బుధవారం రాత్రి పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు. ఇదే స్ఫూర్తితో పాలకుర్తి మండల పార్టీ సీనియర్ నాయకులు పన్నీరు వెంకన్న మృతురాలి కుటుంబానికి వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు కోడలు సోమలక్ష్మి, మనవడు సాంబరాజు, ఎడవెల్లి సునీల్ మహాజన్, ఎడవెల్లి వెంకన్న, అంగడి సోమనర్సయ్య, మామిండ్ల యాకయ్య, మామిండ్ల లక్ష్మణ్, బొమ్మిశెట్టి ఎల్లేష్, జీడి సోమన్న,జంపాల కృష్ణ, నరసింహ,ఎడవెల్లి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి:ఎస్బి డిఎస్పీ.రమేష్



తెలంగాణ పత్రిక,నల్గొండ జనవరి 30:స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను,పోరాటాలనుజాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచనల మేరకు ఎస్బి డిఎస్పీ రమేష్ పోలిస్ సిబ్బందితో కలిసి అమరులకు నివాళులర్పించి మౌనం పాటించారు చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో ప్రాణాలు త్యాగం చేశారు.స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను, ప్రజలకు సేవలు అందించారని అన్నారు.గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో, ఏవో శ్రీనివాస్, శ్రీను నాయక్, ఆర్ ఐ సంతోష్, సూరప్ప నాయుడు, ఆర్.ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళు లర్పించిన గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఓబీసీ కన్వీనర్ గరిక సుధాకర్ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు

## స్వాతంత్ర అమరవీరులకు ఘనంగా నివాళి



కొత్తగూడెం టౌన్ జనవరి 30( తెలంగాణ పత్రిక):ఐ డి ఓ సి కార్యాలయం అమరవీరుల సమావేశ మందిరంలో గాంధీ వర్ధంతి మరియు అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మరియు జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది.లి

## మహాత్మాగాంధీకి టీసీసీ అధ్యక్షులు, మంత్రులు శ్రీధర్ బాబు ,పొన్నం, ఎంపీఆర్ నివాళులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 30 ( తెలంగాణ పత్రిక): మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మినిస్టర్ క్వాటర్స్ లో గాంధీ చిత్రపటానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముని ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో అంతా నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## నైట్రోజన్ గ్యాస్, కంప్రెస్డ్ ఎయిర్.. కారు టైర్లలో ఏది నింపడం మంచిది..?



దీపావళి, వీకెండ్ కలిసి వస్తున్న క్రమంలో చాలా మంది హాలిడే ట్రిప్‌కి ప్లాన్ చేస్తున్నారు. ఇందుకోసం ముందుగానే వాహనాలను రెడీ చేసుకోవాల్సి ఉంటుంది. లాంగ్ జర్నీలో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ఇంజిన్ పనితీరు, టైర్ల స్టేటస్ వెరిఫై చేసుకోవాలి. అయితే, దూర ప్రయాణాల్లో కొన్నిసార్లు టైర్లు పగిలిపోతుంటాయి. టైరులో ఎయిర్ ప్రెజర్ పెరిగితే బరస్ట్ అవుతుంది. దీంతో పెద్ద ప్రమాదాలు జరగవచ్చు. ఇంతకీ టైర్లలో నైట్రోజన్ గ్యాస్ ఫిల్ చేయించాలా? లేక కంప్రెస్డ్ ఎయిర్‌తో నింపాలా? అనే కన్ఫ్యూజన్ చాలామందిలో ఉంటుంది.

# మార్కెట్ ధరకు అనుకూలంగా పరిహారం చెల్లిస్తేనే భూములు ఇస్తాం

**- సుందరగిరిలో ఎల్21 కాలువ నిర్మాణం వద్దంటూ ఆర్ డి ఓ కు వేడుకోలు..**
**- బాధిత రైతుల విజ్ఞప్తి మేరకు మోకపై ఆర్డీవో పరిశీలన..**



**చిగురుమామిడి,జనవరి30(తెలంగాణ పత్రిక):**గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న బాధిత రైతులకు నష్టపరిహారం కింద ప్రస్తుతం మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలని,లేనిపక్షంలో తమ భూములు ఇచ్చే పరిస్థితి లేదని సుందరగిరి,నవాబుపేట గ్రామాల బాధిత రైతులు అధికారుల ముందు గురువారం జరిగిన గ్రామసభల్లో సంబంధిత అధికారులకు తేల్చి చెప్పారు. నవాబుపేట గ్రామంలో ఒక్క ఎకరాకు 45లక్షల నుండి 55లక్షల వరకు మార్కెట్ ధర ఉందని,ఆ రేటు అనుగుణంగా తమకు పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని నవాబుపేట రైతులు రాతపూర్వకంగా సంతకాలు చేసి అధికారులకు అందజేసినట్లు రైతు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.సుందరగిరిలో ఎల్ 21మైనర్ కాలువ నిర్మాణంతో చిన్న సన్నకారు రైతులం సర్వస్వం కోల్పోతున్నామని సుందరగిరి గ్రామ రైతులు జీలసంపత్, జీల సమ్మయ్య, మంతెన శ్రీనివాస్,మంతెన మహేందర్,మంతెన బాబు,కక్కెర్ల వెంకటేశం గౌడ్ అను భూ నిర్వాసితులు కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ తో తమ గోడు వెళ్ళబోసుకున్నారు.

రైతులకు ఎలాంటి ఉపయోగం లేని మైనర్ కాల్వ అలైన్మెంట్ మార్చాలని ఇరిగేషన్ డిఈఈ కి పలుమార్లు విన్నపించిన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వారు వాపోయారు.కాలువ నిర్మాణం జరిగితే తమ పరిస్థితి దారుణంగా ఉంటుందని అధికారుల ముందు గోడు వెళ్ళబోసుకున్నారు.రైతుల సమస్యలను విన్న ఆర్డీవో మహేశ్వర్ జిల్లా కలెక్టర్,మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.రైతులు ఎవరు అధైర్యపడవద్దని బాధిత రైతులకు తప్పకుండా న్యాయం చేస్తుందని వారు ధైర్యం చెప్పారు.ఆర్డీవో వెంట తహసిల్దార్ ముద్దసాని రమేష్,రెవెన్యూ పరిశీలకులు అరుణ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 30:-** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణ, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులు, గ్రామస్తులతో గురువారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కడ్తాల్ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన జాతీయ రహదారి పై ప్రమాదాల నియంత్రణకు వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలపై గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకై అధికారులందరితో ఇప్పటికే పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన సంబంధిత అధికారులందరితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించిందన్నారు. సంబంధిత అధికారుల నుంచి వై జంక్షన్ సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరాలను తెలుసుకున్నారు. త్వరితగతిన గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్తుల నుంచి సమస్య పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ప్రసన్న, ఆర్ టి ఓ దుర్గా ప్రసాద్, సోన్ తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, కడ్తాల్ గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామి ఘనంగా వేడుకలు

**శతాబ్దాల నుండిఆనవాయితీగా వస్తున్న పుష్య అమావాస్య ముని అమావాస్య**



**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, 29**మండలంలోనిరాచర్ల గొల్లపల్లి గ్రామంలో కొన్ని శతాబ్దాల కాలం నుండి ఆనవాయితీగా వస్తున్న గాలం గుట్టశ్రీ ఆంజనేయస్వామి భక్తి రఘురాం శర్మ ఆధ్వర్యంలోశ్రద్ధలతో స్వామి చేసిన రాముడికి సీతమ్మ తల్లికి వారధిగా నిలిచిన ఆంజనేయ స్వామి గురించి భజన కార్యక్రమం చేయడం జరిగిందిప్రతి సంవత్సరం జనవరిలో జరిగే మనం కోరుకున్న మొక్కులు గ్రామంలో పాడి పరిశ్రమ ఊరు కుల మతం భేదం లేకుండా బాగుండాలని ప్రతి ఒక్కరు శ్రీ ఆంజనేయస్వామి ని దర్శించుకొని తమ మనసులో ఉన్న ప్రజలు అందరూకోరికలు దేవునికి కోరుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గాలం గుట్ట గుడి చైర్మన్ పొన్నవిని రాజు యాదవ్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ గ్రామ కార్యదర్శి రామకృష్ణ గోగురి రాజిరెడ్డి ఆలయ కమిటీ వైస్ చైర్మ నుసభ్యులు పిట్ల శంకర్ చాతాని మల్ రెడ్డిఅన్నదాన కార్యక్రమం నిర్వహించిన పాతూరి పుష్పలత మల్లారెడ్డి సొంత ఖర్చులతో కోడలు పాతూరి లావణ్య కొడుకు పాతూరి నరసింహారెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం వివిధ గ్రామాల ప్రజలు వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదం తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమ మనసులో ఉన్న కోరికలను బాధలను చెప్పుకోవడం జరిగింది చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# నేరస్తునికి 20 యేండ్ల జైలు శిక్ష,, రూ.50వేలు జరిమానా

**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 30 (తెలంగాణ పత్రిక):** నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడ్డప్పుడే బాధితులకు సరైన న్యాయం జరిగినట్లుగా ఉంటుందని, నేరం చేసిన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ తెలిపారు. గో గ్రీన్ గ్రాండ్ ఇంటిగ్రేటెడ్ అపార్ట్మెంట్ పొన్నాల నందు వాచ్ మెన్ పనిచేస్తున్న వ్యక్తి తనయొక్క మూడేళ్ల మనమరాలుతో ఆడుకుంటున్నట్టు చెప్పి 2024 ఆగస్టు 19 మధ్యాహ్నం అజయ్ అనే వ్యక్తి తన రూములకు తీసుకువెళ్లి మానభంగం చేసినాడని ఫిర్యాదు చేయగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన నిందితుడు అజయ్ (30) ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖాన్పూర్ జిల్లా రసులాపూర్ నివాసిగా గుర్తించి కోర్టులో విచారణ జరిపగా.. డిస్టిక్ ప్రిన్సిపల్ %d% సెషన్స్ జడ్జి సాయి రమాదేవ నేరం రుజువైన నందున నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.50 జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మాట్లాడుతూ కేసు ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులను పబ్లిక్



ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని అభినందించారు. త్వరలో సన్మానించి నగదు పురస్కారం అందజేస్తామని తెలిపారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన-ఆర్జేడీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 30:-** మున్సిపల్ చైర్మన్లు వారి పదవి కాలం కౌన్సిలర్ల పదవీకాలం ముగియడం వల్ల అడిషనల్ కలెక్టర్ గా ఉన్న ఫైజాన్ అహ్మద్ జిల్లాలోని మున్సిపాలిటీలకు బాధ్యత వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రతిరోజు విధులకు హాజరయ్యే ఉద్యోగుల పనితీరు ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే అందులో భాగంగా ఒక వైపు మున్సిపల్ కమిషనర్ల బదిలీలు మరోవైపు పదవి కాలం ముగిసిన మున్సిపల్ చైర్మన్ ల విషయంలో ఉద్యోగుల పనితీరు కాస్త మందగిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు ఎందుకంటే అందరూ ఉన్నప్పుడే ఒక పని జరగాలంటే నెలలు సంవత్సరాలు పట్టేది ఇప్పుడు ఎలా ఉండబోతోంది అనే కోణంలోనే ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలుస్తోంది. నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం మున్సిపల్ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ షహి మసూద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి డిపార్ట్మెంటు పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అధికారులు సమయపాలన పాటించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయన వెంట మున్సిపాలిటీ డీఈ హరి భవన్ కార్యాలయ ఉద్యోగులుఉన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులకు ఇసుక అందుబాటులో ఉంచాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**వంగమర్తి ఇసుక రీచ్ లో ఇసుక తవ్వకాన్ని మరో ఆరు నెలలు గడువు పొడిగింపు**



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 30:**ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ప్రస్తుతం ఉన్న వంగమర్తి ఇసుక రీచ్ లో ఇసుక తవ్వకాన్ని మరో ఆరు నెలలు పోడగిస్తు కమిటీ తీర్మానించింది.వంగమర్తి ఇసుక రీచ్ నుండి 3,66,613 క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆమోదిస్తూ ఇక్కడి నుండి తీసిన ఇసుకను నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులైన ఉదయ సముద్రం, ఎస్ ఎల్ బి సి, మున్సిపల్ పనులు, వైటిపిఎస్, కకిష్టరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులకు ఉపయోగించాలని తీర్మానించింది. అంతేకాక మూసి ఎగువన కొత్తగా గుర్తించిన ప్రాంతంలో 70980 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకానికి కమిటీ అనుమతిస్తూ ఇందుకు సంబంధించి మూడు నెలల్లో మైనింగ్ అనుమతుల ప్రణాళిక సమర్పించాలని ఆదేశించింది.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు శామ్యూల్ జాకబ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, భూగర్భ జలవనరుల శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఉగిలే సుధాకర్ ఆధ్వర్యంలో

**- కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం**

**కరీంనగర్.తెలంగాణ పత్రిక.జనవరి 30.**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఉగిలే సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ స్థానిక 40 వ డివిజన్ లో డి మార్ట్ సమీపంలో , బిజెపి కార్యకర్తలతో కలసి ఎంపీ కేంద్ర హోం మంత్రి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉగిలే సుధాకర్ పటేల్ మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కౌంటర్ ఇస్తూ గద్దర్ ను అభిమానిస్తాం కానీ ఆయన భావజాలాన్ని మాత్రమే వ్యతిరేకిస్తాం అని అన్నారు.దీనికి కాంగ్రెస్ శ్రేణులు సంజయ్ కుమార్ వాక్యాలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేశారు. కొన్ని చోట్ల సంజయ్ కుమార్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి ఆయన పై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. ఈ చర్యలను మేము ఖండిస్తూ, కాంగ్రెస్ గుండాలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని,మా నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగితే చూస్తూ ఊరుకోం తగిన విధంగా బుద్ధి చెబుతామని ,మీకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిపై మాట్లాడాలి మీ ప్రభుత్వం ఈ 14 నెలల కాలంలో తెలంగాణ ప్రజలకు ఏం చేసిందో వివరించండి.ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. మీకు దమ్ముంటే మాతో బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ విసరడం జరిగిందన్నారు.మరొక మారు బండి సంజయ్ కుమార్ ని విమర్శించిన దిష్టిబొమ్మలను తగలబెట్టిన కాంగ్రెస్ నాయకులను రోడ్లమీద తిరగనివ్వం జాగ్రత్త అని హెచ్చరించడం జరిగిందని తెలిపారు.

# వీలైనంత తొందరగా పునరావాస గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 30:-** గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కడెం మండలంలోని కొత్త మద్దిపడగ పునరావాస గ్రామాలు మైసంపేట్, రాంపూర్ ప్రజలకు కల్పిస్తున్న వసతులపై గ్రామస్తులు, అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పునరావాసం పొందిన ప్రజలకు కేటాయించిన వ్యవసాయ భూములను సాగుకు యోగ్యంగా మార్చాలని ఆదేశించారు. పనులకు సంబందించిన సమాచారాన్ని శాఖల వారీగా సమీక్షించారు. గ్రామంలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామస్తులకు కల్పిస్తున్న అన్ని మౌలిక వసతులను అత్యంత నాణ్యవంతంగా చేపట్టాలన్నారు. గ్రామస్థుల పంట భూములకు సంబంధించి రెవెన్యూ పట్టాల కోసం ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, రెవెన్యూ, ఇంజనీరింగ్, అటవీ శాఖ అధికారులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ మున్సిపల్ కమిషనర్ గా జగదీశ గౌడ్ బాధ్యతల స్వీకరణ



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 30:- జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీల చైర్మన్ ల పదవి కాలం ముగిసిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి అందులో భాగంగానే నిర్మల్ మున్సిపల్ కమిషనర్ గా జగదీష్ గౌడ్ గురువారం సాయంత్రం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహించిన మొహమ్మద్ ఖమర్ అహ్మద్ రాయికల్ కు బదిలీపై వెళ్లారు. జగిత్యాల జిల్లా రాయికల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న జగదీష్ గౌడ్ ను ప్రభుత్వం ఇటీవల నిర్మల్ కమిషనర్ గా బదిలీ చేసింది. కమిషనర్ జగదీష్ గౌడ్ కు మేనేజర్ షమీం అహ్మద్, డిఈ హరి భువన్, ఆర్ వో అనుఫ్ కుమార్, అహ్మద్ ఖాన్ తదితరులు స్వాగతం పలికారు.

# ప్రయాగ్ రాజ్ లో అర్వింద్, ధన్ పాల్ ఫ్లెక్సీలకు జలాభిషేకం



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి30**ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త ఫ్లెక్సీలకు 27వ డివిజన్ బీజేవైఎం నాయకులు సుంకరి రాజశేఖర్ ఆధ్వర్యంలో యువకులు జలాభిషేకం చేశారు. ఇందూరు రైతులకు పసుపు బోర్డు హామీ నిలబెట్టుకున్న ఎంపీ అర్వింద్, నిజామాబాద్ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, పసుపు బోర్డు చైర్మన్ గా నియామకమైన పల్లె గంగారెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరి రంజిత్, కార్తీక్, దిలీప్, సుధాకర్ లు పాల్గొన్నారు.

# బదనకల్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో కాకి కిడ్స్ ప్రోగ్రాం




**ముస్తాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో బదనకల్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల యందు డబ్ల్యుపిసి స్వాపూర్వా మహిళలతో పాటు పోలీస్ కానిస్టేబుల్ లు ఖాకీ కిడ్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఇట్టి ప్రోగ్రాంలో విద్యార్థులకు సైబర్ మోసాల గురించి, ఆన్లైన్ లో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించారు మరియు మొబైల్ ఒటిపి, లింకుల ద్వారా జరుగుతున్న మోసాల గురించి వివరించారు. 1930 ప్రాధాన్యత వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూబకాసురుడు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి** 3013ఎకరాల అసైన్డ్ భూముల కబ్జాఅంకాపూర్ లో రూ.100 కోట్ల కుంభకోణంఆర్మూర్ ఎమ్మెల్యే భూభాగోతం పై మండి పడుతున్న ప్రజలుచర్యలు తీసు కోవాలని బాధితుల ఫిర్యాదుఅసైన్డ్ భూముల సర్వే, 3ఎకరాల ట్రెంచ్‌పూర్తి నివేదిక బయట పెట్టని రెవెన్యూశాఖతన గుట్టు విప్పవద్దని రాకేష్ రెడ్డి వత్తిడినోరు మెదపని ఆర్డీవో, ఎటూ తేల్చుకోలేకపోతున్న కలెక్టర్అధికారుల తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆగ్రహంనిఘా వర్గాల ద్వారా సీఎం వద్దకు చేరిన అంకాపూర్ అసైన్డ్ కుంభకోణంఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి భూబకాసురుడి అవతారమెత్తారు.ఆదర్శ గ్రామమైన అంకాపూర్ లో 10 ఎకరాలు, పక్కనే ఉన్న మునిపల్లి గ్రామానికి చెందిన మరో మూడు ఎకరాలు కలుపుకొని మొత్తం 13ఎకరాల అసైన్డ్ భూములు మింగిన ఘనుడుగా ప్రజాగ్రహాన్ని చవిచూస్తున్నారు.ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి రూ.100 కోట్లకు పైగా విలువైన భూకుంభ కోణానికి పాల్పడ్డట్లు వెలుగుచూసిన విషయాలు వెల్లడిస్తున్నాయి. గత ప్రభుత్వాల హయాంలో అంకాపూర్ గ్రామానికి చెందిన రజక వర్గం లబ్ధిదారులకు అంకాపూర్ లోని డబుల్ బెడ్ రూం ఇళ్ల పక్కనే ఉన్న 493/17, 493/1/1, 493/1/2, 493/10, 493/1, 493/12, 493/4 సర్వే నెంబర్లలో గల 10 ఎకరాల అసైన్డ్ భూమిని పంపిణీ చేశారు. కాగా ఆ భూమిపై ఎమ్మెల్యేరాకేష్ రెడ్డి కన్నుపడిందే తడవుగా అట్టి అసైన్డ్ భూహక్కు దారుల ను మాయచేసి కారుచౌక కు కొనుగోలు చేసాడు. ఇదే కాకుండా అంకాపూర్ గ్రామం పక్కనే ఉన్న మునిపల్లి గ్రామానికి చెందిన మరో మూడు ఎకరాల అసైన్డ్ భూమిని కూడా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కలిపేసుకున్నారు. ఈ మొత్తం 13 ఎకరాల అసైన్డ్ భూదందా పూర్తిగా చట్ట విరుద్ధంగా సాగింది.పీవోటీ చట్టం ఏం చెప్తోంది?అసైన్డ్ భూములను ఇతరులకు అమ్మడం, తాకట్టు పెట్టడం, కౌలుకు ఇవ్వడం దానం చేయడం, మరే విధంగానైనా అన్యా క్రాంతం చేయకూడదని అసైన్డ్ భూముల బదలాయింపు నిషేధిత చట్టం (1977) పేర్కొంటుంది. ఈ చట్టాన్ని పీవోటీ చట్టం లేదా 9/77 చట్టం అని అంటారు. దీని ప్రకారం అసైన్డ్ భూములను వారసత్వంగా మాత్రమే అనుభవించాలి. ఎవరైనా కొనుగోలు చేసిన ఆ లావాదేవీ చెల్లదు. చట్ట ప్రకారం ఆ భూములను స్వాధీనం చేసుకొని అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.ఇదిలావుండగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సాగించిన భూభాగోతంపై ప్రజలు మండి పడుతున్నారు. తమకు చెందాల్సిన కోట్ల రూపాయల విలువైన భూములను కొట్టేసిన రాకేష్ రెడ్డి పై చర్యలు తీసు కోవాలని కోరుతూ బాధితులు, ప్రధానంగా మునిపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో 13 ఎకరాల అసైన్డ్ భూముల వ్యవహారంపై రెవెన్యూశాఖ సర్వే నిర్వహించి అందులో మూడు ఎకరాలను ట్రెంచ్ చేసింది. అయితే దీనిపై రెవెన్యూశాఖ పూర్తి నివేదికను వెల్లడించకపోవడం పలు అనుమానా లకు తావిస్తోంది. తన భూదందా గుట్టు విప్పవద్దని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వత్తిడి తెస్తున్న నేపథ్యంలో ఈ భాగోతంపై ఆర్డీవో నోరు విప్పడం లేదని సమాచారం. కలెక్టర్ కూడాఎటూ తేల్చు కోలేకపోతున్నారు. అధికారుల తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. 13 ఎకరాల అసైన్డ్ భూకబ్జా వ్యవహారం నిగ్గుతేల్చి



ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై చర్యలు చేపట్టాలని పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా అధికార యంత్రాంగం సరైన రీతిలో స్పందించడం లేదని భూపతిరెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగానిఘా వర్గాల ద్వారా ఇప్పటికే అంకాపూర్ అసైన్డ్ భూముల కుంభకోణం వ్యవహారం సీఎం వద్దకు చేరినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికైనా బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అసైన్డ్ భూముల కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించా లని, సంబంధిత భూములను లబ్ధిదారులకు తిరిగి స్వాధీనం చేయాలని, చట్టవిరుద్ధంగా 10ఎకరాల అసైన్డ్ భూమిని కొనుగోలు చేసి, మునిపల్లి గ్రామానికి చెందిన మరో మూడు ఎకరాలను కలిపేసుకున్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంకాపూర్, మునిపల్లి గ్రామాల ప్రజలు కోరుతు న్నారు.

## దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు రిమాండ్ కు తరలింపు

**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక,30**ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని ఈనెల 28 తారీఖున ఇంట్లో దొంగతనం జరగగా ఇతని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం వంగల లక్ష్మారెడ్డి తండ్రి మోహన్ రెడ్డి 24/01/205 రోజున క్యాన్సర్ వ్యాధితో చనిపోయాడు. కుమారుడు లక్ష్మారెడ్డి అప్పటినుంచి ఆ ఇంటిని వదిలిపెట్టి వేరే అద్దెకు ఉన్న ఇంట్లో ఉంటున్నాడు. ఈనెల 28వ తారీఖు లక్ష్మారెడ్డి తన ఇంటికి వెళ్లి చూడగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇల్లు తాళం పగలగొట్టి బీరువాలో నుంచి పదివేల రూపాయలు దొంగలించారని ఫిర్యాదు చేశాడు. రైతుని ఫిర్యాదు మేరకు దర్యాప్తుల భాగంగా అదే గ్రామానికి చెందిన అక్క పెల్లి సంజీవ్, పెద్దల మనోజ్ అనే ఇద్దరు వ్యక్తులు అదుపులోకి తీసుకొని విచారించగా జల్సా లకు అలవాటు పడి ఈనెల 27వ తారీఖున రాత్రి సుమారు 11:30 నిమిషాలకు సతీష్, మనోజ్ ఇద్దరు కలిసి మొదట ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి బీరువాలోని ఉన్న 10000 రూపాయల నగదును దోచుకెళ్ళినట్లు విచారణలో తెలిపారు. వీరి వద్ద 4000 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## జూనియర్ అసిస్టెంట్ మృతదేహం లభ్యం

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 30**:మిర్యాలగూడ ఎమ్మార్వో ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా కొత్తగా విధుల్లో చేరిన నూనె ప్రవీణ్ కుమార్ (30)బెజ్జికల్ గ్రామం, త్రిపురారం మండలం, నల్లగొండ జిల్లా నివాసి కనిపించడం లేదని తేదీ జనవరి 29 తేదీన సుమారు 2 గంటల సమయంలో అతని తండ్రి నూనె రాములు దరఖాస్తు ఇవ్వగా మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేయనైనది.నూనె ప్రవీణ్ కుమార్ 30 తేదీ మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో



మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామ శివారులోని ఎన్ఎస్పి కెనాల్ లో శవమైతేలి కొట్టుకొని వస్తుండగా, అది గమనించిన గ్రామస్తులు అతన్ని బయటకు తీసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్సై ఎ.సైదిరెడ్డి వారి సిబ్బందితో యుక్తముగా సంఘటన స్థలానికి వెళ్లి అట్టి శవాన్ని నూనె ప్రవీణ్ కుమార్ గా ధ్రువీకరించుకొని మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అతని తల్లిదండ్రులకు అప్పగించారు.ఇట్టి కేసులో ధర్యాప్తు కొనసాగుతుంది వనటౌన్ ఎస్ఐ. సైదిరెడ్డి వివరాలు తెలిపారు.

# జిల్లాలో ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమలు

**ఎన్నికల నియమావళి తూ...చా తప్పకుండా అమలు చేయాలి**
**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు ఆదేశం**
**ఎన్నికల నిబంధనల ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)**



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 30**:కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియామవళి వెంటనే అమలులోకి వచ్చిందని నల్గొండ జిల్లా కలెక్టర్,వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి గురువారం ఆమె తన ఛాంబర్ లో వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను బుధవారం విడుదల చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు.వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3 న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10 నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ అని,ఫిబ్రవరి 11 న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.ఫిబ్రవరి 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని,మార్చి 3 న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, మార్చ్ 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 30, 2024న ప్రచురించిన తుది ఓటరు జాబితా ప్రకారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో 200 పోలింగ్ కేంద్రాలు, 24905 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో 4483 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా, తూ.చా తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే రాజకీయ పార్టీలు సైతం ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని కోరారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే అమలులోకి వచ్చినందున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్లు, కటౌట్లు, పోస్టర్ల వంటివి వెంటనే తొలగించాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా 24 గంటలు, 48 గంటలు, 72 గంటల్లో చేయాల్సిన పనులపై ఆమె ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంటు ఎన్నికలు, అసెంబ్లీ



ఎన్నికల మాదిరిగానే ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల సక్రమ నిర్వహణకు గాను వివిధ నోడల్ టీమ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ,ఇదివరకు విధులు నిర్వర్తించినట్లే ఇప్పుడు కూడా ఆయా నోడల్ కమిటీలు విధులను నిర్వర్తించాలని ఆమె చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను నియోజకవర్గ పరిధిలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని కమిటీలు సవ్యంగా పనిచేయాలని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి కొత్త పనులు మంజూరు చేయడం, లేదా పనుల గ్రౌండ్ చేయడం వంటివి చేయకూడదని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘిస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పాటించాల్సిన నియమ, నిబంధనలు, తీసుకోవాల్సిన అనుమతులు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ భారత రాష్ట్ర సమితి, భారత కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో బీడీ కార్మికురాలు మృతి



దుబ్బాక ప్రతినిధి, జనవరి30(తెలంగాణ పత్రిక):ఆర్థిక ఇబ్బందులు భరించలేక బీడీ కార్మికురాలకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్బర్ పేట భూంపల్లి మండల పరిధి మోతే గ్రామంలో చోటుచేసుకుంది. భూంపల్లి ఎస్సై హరీష్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మోతే గ్రామానికి చెందిన గోత్రాల జ్యోతి(36) బీడి కార్మికురాలు. 2022 సంవత్సరంలో హార్ట్ ఎటాక్ రాగా స్టంట్ వేసినారు. అప్పటి నుండి ఆర్థికంగా ఇబ్బందులు మొదలయ్యాయి. అదే విషయం మనసులో పెట్టుకొని తన కుటుంబ సభ్యులకు చెప్పుకుంటూ తరచుగా బాధపడుతూ ఉండేదని... ఈక్రమంలో బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో తనకు తానుగా చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి కుమారుడు, కూతురు ఉన్నారని.. మృతురాలి అన్న గోత్రాల సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కులాంతర వివాహాలు సరే..! మరి ప్రోత్సాహక నిధులు ఎక్కడ..!?

**సంవత్సరాలుగా నిర్మల్ జిల్లావ్యాప్తంగా అందని ద్రాక్షగా మిగిలిపోయిన పథకం డబ్బులు సంవత్సరాల తరబడి చెప్పులరిగేలా తిరుగుతున్న జంటలు**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 30:-** కులాంతర వివాహాలు చేసుకునే జంటలు ఇప్పటికీ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. కులాంతర వివాహాలు చేసుకునే జంటలు దాడులకు గురవుతున్నాయి. హత్యలూ జరుగుతున్నాయి. ఇ?లాంటి పరిస్థితుల్లో ఇతర కులాల వారిని పెళ్లాడిన దళితులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు, వారికి ఆర్థిక భరోసా కూడా కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం ఇది. కేంద్ర ప్రభుత్వంలోని సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ ద్వారా 2013లో ఈ పథకం మొదలైంది. మళ్ళీ కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో 2019 వ సంవత్సరాన్ని కటాఫ్ తేదీగా ఉంచింది. అలా దళిత సామాజికవర్గాలకు


Scheduled Caste Development Department
Government of Telangana
INTERCASTE MARRIAGE INCENTIVE AWARD APPL

చెందిన అమ్మాయి లేదా అబ్బాయి ఎవరైనా సరే ఇతర కులాలకు చెందిన వారిని వివాహం చేసుకుంటే వారికి కేంద్ర ప్రభుత్వం రెండు విడతలుగా మొత్తం రూ. 2.50 లక్షలు అందజేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తోంది. ఆయా రాష్ట్రాలలోని సామాజిక న్యాయం, సాంఘిక సంక్షేమ శాఖలు ఈ పథకం అమలు బాధ్యత చూసుకుంటున్నాయి. కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అక్కడ వారు అమలు చేసే వివాహ పథకాలను దీంతో మేళవించి అర్హులకు లబ్ధి చేకూరుస్తున్నాయి. కానీ మన నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 2020 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఏ ఒక్క లబ్ధిదారునికి ఈ పథకపు నిధులు అందిన దాఖలాలు లేవు. ఇదే విషయమై అనేక జంటలు కులాంతర వివాహాలు చేసుకుని తమ జీవనాన్ని కొనసాగిద్దాం అనుకున్నటువంటి వారికి ప్రభుత్వం తరఫు నుండి ఎలాంటి ప్రోత్సాహకం అందకపోగా సంవత్సరాల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతూ అధికారులను ఎంత బ్రతిమాలినా వారి వంక చూసే పరిస్థితి కనిపించడం లేదంటు అనేక జంటలు వాపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు సత్వరమే చర్యలు తీసుకుని వెంటనే నిధులు మంజూరు చేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-ఫాదర్ మార్టిన్ పసల విచారణ గురువులు శుభవార్త దేవాలయం**



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 30సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని కానుక మాత



దేవాలయ 26వ వార్షికోత్సవ సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మరియు గ్రామస్థాయి ముగ్గుల పోటీల కరపత్రాలు ఫాదర్ మార్టిన్ పసల గ్రామ నాయకులు ప్రారంభించి ఆవిష్కరించారు ఇట్టి కార్యక్రమంలో ఫాదర్ మార్టిన్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు కానుక మాత యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు రిమాండ్ కు తరలింపు

**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక,30**ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని ఈనెల 28 తారీఖున ఇంట్లో దొంగతనం జరగగా ఇతని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం వంగల లక్ష్మారెడ్డి తండ్రి మోహన్ రెడ్డి 24/01/205 రోజున క్యాన్సర్ వ్యాధితో చనిపోయాడు. కుమారుడు లక్ష్మారెడ్డి అప్పటినుంచి ఆ ఇంటిని వదిలిపెట్టి వేరే అద్దెకు ఉన్న ఇంట్లో ఉంటున్నాడు. ఈనెల 28వ తారీఖు లక్ష్మారెడ్డి తన ఇంటికి వెళ్లి చూడగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇల్లు తాళం పగలగొట్టి బీరువాలో నుంచి పదివేల రూపాయలు దొంగలించారని ఫిర్యాదు చేశాడు. రైతుని ఫిర్యాదు మేరకు దర్యాప్తుల భాగంగా అదే గ్రామానికి చెందిన అక్క పెల్లి సంజీవ్, పెద్దల మనోజ్ అనే ఇద్దరు వ్యక్తులు అదుపులోకి తీసుకొని విచారించగా జల్సా లకు అలవాటు పడి ఈనెల 27వ తారీఖున రాత్రి సుమారు 11:30 నిమిషాలకు సతీష్, మనోజ్ ఇద్దరు కలిసి మొదట ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి బీరువాలోని ఉన్న 10000 రూపాయల నగదును దోచుకెళ్ళినట్లు విచారణలో తెలిపారు. వీరి వద్ద 4000 రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# మీ..నమ్మకాన్ని వమ్ము చేయను..

**- ఎమ్మార్పీఎస్ వెంకన్న**

**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 30:** ఎమ్మార్పీఎస్ నెల్లికుదురు మండల అధ్యక్షులుగా వరుసగా తనను మూడుమార్లు ఎన్నుకున్న మాదిగ సామాజిక వర్గం నమ్మకాన్ని వమ్ము చేయనని అధ్యక్షులు తుల్ల వెంకన్న అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వర్గీకరణ పోరులోనూ,సామాజిక వర్గానికి జరిగే అన్యాయం పైన గతంలో తరహా అందరి సహకారంతో ముందుకు సాగుతాననన్నారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.పి జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య,మండల ఇన్చార్జి పులి సోమయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర,జిల్లా, మండల,వివిధ గ్రామాల నాయకులకు, కుల సామాజిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.




# కారుకొండ గుట్టలో అక్రమ మైనింగ్

**గుట్ట తవ్వకాలలో ఎలాంటి అనుమతులు లేవు**
**లక్ష్మీదేవి పల్లి మండల తాసిల్దార్ ప్రసాద్**



**కొత్తగూడెం ఆర్సి జనవరి 30 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని కారుకొండ గుట్ట లో అక్రమ మైనింగ్ తవ్వకాలు



జరుగుతున్నాయి. అక్రమంగా మైనింగ్ తవ్వకాలు జరిగితే వారిపై కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరిస్తున్నారు. ఇకనుంచి ఎలాంటి తవ్వకాలు జరిపిన మట్టి మాఫియా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు సూచించారు. రాత్రింబవులు తేడా లేకుండా మట్టి మాఫియా జరుగుతుంది రెవిన్యూ వాళ్లు మైనింగ్ అధికారులు స్పందించి ఈ మట్టి మాఫియా ను ఆపాలని ప్రభుత్వ ఖజానాలను గండి కొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# దమ్మపేటజి-100రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని

దమ్మపేట తెలంగాణ పత్రిక జనవరి 30చెప్పి..420రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది లిఎన్నికల్లో గెలిచిన రోజు నుంచి హామీల అమలు పక్కన పెట్టి...డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారుగ్రామాల్లో ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారుకెసిఆర్ ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశారంరాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ మోసం చేసిన కాంగ్రెస్కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420రోజులు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు అమలు చేసే బుద్ధిని రేవంత్ రెడ్డికి ఇవ్వాలని మహాత్మా గాంధీ గారికి వినతి పత్రాన్ని సమర్పించిన మాజీ ఎమ్మెల్యేమెచ్చా నాగేశ్వరరావుతెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బి ఆర్ ఎస్పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ స్పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు సూచనలతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి 420రోజులైనా హామీలు అమలు చేయకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎన్నికల్లో ఇచ్చిన 420హామీలు అమలు చేసే బుద్ధిని ఇవ్వాలని అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గా%శీ%ధీ విగ్రహానికి లిఅశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్పార్టీ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లి స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,నియోజకవర్గ నాయకులు దారా



యుగంధర్,మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,అబ్దుల్ జిన్నా,పాకనాటి శ్రీను,నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను,బలుసు గోపి,ఉయ్యాల లక్ష్మీనారాయణ,ఆళ్ల జంగం, తోలేం మల్లేష్,తాళ్ళ వెంకటేశ్వరరావు,నాగరాజు,చీకటి రామయ్య,దొడ్డ శ్రీనివాస్ రావు,బండారుపల్లె ప్రసాద్,నాగేశ్వరరావు,రెడ్డిమల్ల నాగయ్య,శ్రీరాముల చక్రధర్ రావు,యలమంచి చంద్ర శేఖర్ రావు,దొడ్డకుల రామ్ కృష్ణ,కనకం రంగయ్య,గుర్రం సునీల్,రత్నాకర్ రావు, కోర్స వెంకటేశ్,బండారు ప్రసాద్,లాలు,రూపా రాంబాబు,తదితరులు ఉన్నారు.

# పదవీకాలం ముగించుకున్న 19 వార్డు కౌన్సిలర్ నాగరాజ్ గౌడ్ కు సన్మాన కార్యక్రమం


**( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 30)** సదాశివపేట పట్టణంలోని 19వ వార్డులో శ్రీరాంసేన యూత్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ నాగరాజు గౌడ్ కు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు గౌడ్ మాట్లాడుతూ 19వ వార్డు నుండి నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ మీ ఆశీర్వాదంతో ఐదు సంవత్సరాల దిగ్విజయంగా పూర్తిచేసుకుని మన వార్డు ప్రజల మన్ననలు పొంది మన వార్డును అభివృద్ధి చేసుకోవడం జరిగింది. అలాగే నాకు ఈ అవకాశం కల్పించిన పెద్దలు, మా నాయకుడు తూర్పు జయ ప్రకాష్ రెడ్డి గారికి నాకు సహకరించిన వాడు పెద్దలకు అధికారులకు వార్డు ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సాయి కుమార్



పోలా, రాము, శీను, విష్ణు, శివ, రాజు, సాయిరాం, అంబదాస్, తదితరులు పాల్గొన్నారు

# నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ని మహాత్మా గాంధీ విగ్రహానికి ఘన నివాళి

**నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- జనవరి 30**.మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా గౌరవ మాజీ మంత్రి వర్యులు బిఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి ఆర్ గారి పిలుపు మేరకు గౌరవ మాజీ మంత్రి సూర్యాపేట
జిల్లా అభివృద్ధి ప్రదాత జగదీశ్వర్ రెడ్డి గారి సూచనల మేరకుహుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీనేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం లోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి,డూప్లికేట్ ఢిల్లీ గాంధీలకు 420 హామీలను అమలు చేసే బుద్ధి ఇవ్వాలని మహాత్మా గాంధీకి విజ్ఞప్తి చేసిన బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ నాయకులు ఇంజమూరి రాజేష్.



# కాంగ్రెస్ 6 గ్యారంటీలు 420 హామీలు 420 రోజులైనా నెరవేర్చలేదు

## -బి ఆర్ఎస్ కంటెస్టెడ్ ఎం ఎల్ సి ఏనుగుల రాకేష్ రెడ్డి

**ధర్మసాగర్ జనవరి 30 (తెలంగాణ పత్రిక)**: కాంగ్రెస్ 6 గ్యారెంటీలు 420 హామీలు సంవత్సరం దాటినా కూడా నెరవేర్చలేదని బిఆర్ఎస్ పార్టీ కంటెస్టెడ్ ఎం ఎల్ సి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మండల ఇంచార్జ్ కర్ర సోమిరెడ్డి అధ్యక్షతన మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ హామీలు పాలన ప్రజల సమస్యలపై వినతి పత్రం అందించే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎం ఎల్ సి ఏనుగుల రాకేశ్ రెడ్డి విచ్చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఆయన విగ్రహం ముందు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ఇటలీ పాలన నడుస్తోందని ప్రజలు వారి పాలనతో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆఫర్లన్నీ హామీలన్నీ ఆషాడం ఆమేజాన్ ఆఫర్లలా ఉన్నాయి.కాంగ్రెస్ హామీలన్నీ చైనా వస్తువుల వలె మన్నిక లేకుండా ఉన్నాయని ఇది చాలా దురదృష్టకరమని సంవత్సరం గడుస్తున్న సర్పంచులు లేకుండా గ్రామసభ నిర్వహించడం విడ్డూరమని గ్రామాలలో గ్రామ సభలు పోలీసుల బందోబస్తులో



చేస్తున్నారని ఇది చాలా దారుణమని అన్నారు. కాంగ్రెస్ పాలనకు నిరసనగా గాంధీజీకి వినతి పత్రం సమర్పిస్తున్నామని ఇలానైనా ప్రజల బాధలు తెలుస్తాయని కాంగ్రెస్ ఇకనైనా ప్రజల హామీలు నెరవేర్చేలా పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు బొడ్డు ప్రభుదాస్ నియోజకవర్గ మైనార్టీ నాయకులు లాల్ మహమ్మద్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు విజయ్ కుమార్ బొడ్డు ప్రతాప్ బొడ్డు రమణాకర్ లక్క శ్రీనివాస్ బొడ్డు రమణాకర్ బేరే మధుకర్ వసీం బొడ్డు భగత్ ప్రేమ్ శాత బోయిన రమేష్ నాగవెల్లి విజయ్ నక్క నవీన్ తోకల అశోక్ రెడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బడుల బలోపేతం దిశగా..



మానుకోట: హైదరాబాద్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో ఈ నెల 29న మండల విద్యాశాఖాధికారులకు విద్యావిషయక, పరిపాలనా అంశాలకు సంబంధించి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ శిక్షణ నిర్వహించనుంది. విద్యాశాఖకు సంబంధించిన అన్ని కార్యక్రమాలపై సమగ్రశిక్ష పథకాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తారు. కొన్నేళ్లుగా జిల్లాలో కేవలం ముగ్గురు రెగ్యులర్ ఎంఈఓలతో మాత్రమే నడుస్తోంది. గత నెలాఖరులో మండలాల్లోని సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకే ఎంఈఓలుగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పజెపుతూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు జిల్లాలో 18 మండలాలకు ఎంఈఓలు నియమితులయ్యారు. అన్ని మండలాలకు విద్యాశాఖాధికారులు రావడంతో బడులు బలోపేతం కావడానికి ఆస్కారం ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఎంఈఓలు నియమితులయ్యారు. వీరిలో చాలా మంది కొత్తవారు బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఎంఈవోలందరికీ శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. మండల విద్యావ్యవస్థలో ఎంఈఓలు నిర్వహించే బాధ్యత కీలకం. విద్యాశాఖ ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టే నూతన విద్యాపథకాల సక్రమ అమలుకు వీరి పర్యవేక్షణ ప్రధానం. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు పేరిట 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందిచేందుకు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలవుతోంది. ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం లిప్ కార్యక్రమం జరుగుతోంది. త్వరలో జాతీయ సాధన సర్వే (నాస్)ను నిర్వహించనున్నారు. ఇంకా పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ లాంటి పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో విద్యాప్రమాణాల పెంపుదల, సక్రమ పరిపాలనపై ఎంఈఓలకు ఇచ్చే ఈ శిక్షణ బడుల బలోపేతానికి దోహదపడగలదని భావిస్తున్నారు.

# 420 హామీలు వెంటనే అమలుపర్చలని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30**.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ఆదేశానుసారం కామారెడ్డి పట్టణంలోని గాంధీ గంజ్ ఆవరణలో గల గాంధీజీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ 420 హామీలిచ్చి ఇచ్చిన హామీలను అమలుపర్చక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కుంబాల రవి యాదవ్, మాజీ కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మీనారాయణ,



పోలీస్ కృష్ణాజీరావ్, రైతు బంధు కమిటీ మండల అధ్యక్ష్యులు నిట్టు లింగా రావు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్‌కు మోక్షం ఎప్పుడో?

మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రూ.5.61 కోట్లతో నిర్మించిన మోడల్ మార్కెట్(సమీకృత శాకాహార, మాంసాహార దుకాణ సముదాయ భవనం) ప్రారంభోత్సవానికి మోక్షం లభించడం లేదు. 2021లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ భవన సముదాయానికి పలు పథకాల కింద రూ. 5.61 కోట్లు మంజూరు చేసింది. స్థల సేకరణ సమస్య, వ్యాపారుల మధ్య విభేదాలతో సకాలంలో పనులు ప్రారంభం కాలేదు. గాంధీపార్కులో తాత్కాలికంగా కూరగాయల మార్కెట్ నిర్వహిస్తున్నారు. సభలు, వాకింగ్, క్రీడలు, ఇతర కార్యక్రమాలకు వినియో గించాల్సిన గాంధీ పార్కును ఖాళీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నా రు. సుమారు లక్షకు పైగా జనాభా కలిగిన పట్టణంలో వివిధ ప్రాంతాల వారికి సౌకర్యంగా ఉండేందుకు కొత్త బజార్‌లో మూడు బ్లాకుల్లో ఈ సమీకృత భవన నిర్మాణం చేపట్టారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం, పట్టణ ప్రగతి, 14వ ఆర్థిక సంఘం, పురపాలక సాధారణ నిధులు, ఎస్‌డీఎఫ్ పథకాల నుంచి రూ.5.61 కోట్లు నిధులు మంజూరయ్యాయి. సకాలంలో విడుదల కాకపోవడంతో గుత్తేదారు ఆలస్యంగా పనులు ప్రారంభించారు. చేసిన పనులకు బిల్లులు రానందున గుత్తేదారు నిర్మాణ పనులను నిలిపివేశారు. ఇతర పథకాల ద్వారా గుత్తేదారుకు నిధులు చెల్లించినా, సరిపోవడం లేదంటూ 20 శాతం పనులను వదిలివెళ్లారు. పూర్తిగా పనులు కాకముందే 2023 మే 30న అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హడావుడిగా భవనాన్ని ప్రారంభించి వెళ్లారు. ఆ ఒక్కే రోజు వ్యాపారం జరిగింది. మళ్లీ ఆ భవన సముదాయం ఖాళీగా ఉండడంతో మద్యపాన ప్రియులకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. ఆ సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్తు పరికరాలను, ఇతర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. అప్పటి నుంచి ఆ భవనం నిరుపయోగంగానే ఉంటోంది. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే




మురళీనాయక్ ఆ భవనాన్ని సందర్శించి అసంపూర్తిగా ఉన్న కొన్ని పనులతోపాటు దుకాణ సముదాయంలోకి కోతులు జొరబడకుండా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్‌డీఎఫ్ నుంచి రూ. 90 లక్షలు మంజూరు చేశారు. ఆ పనులు పూర్తయిన తర్వాత కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య వివాదంతో భవనం ప్రారంభం కావడం లేదు. దుకాణాల కేటాయింపులో అనుకూలమైన గదులు కేటాయిస్తామని కొందరు దళారులు వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉండడంతో ముఖ్య ప్రజాప్రతినిధి సంబంధిత అధికారులపై ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. అందరి సమక్షంలో డ్రా పద్ధతిన దుకాణాలు కేటాయిస్తే వివాదాలు ఉండవని స్థానికులు సూచిస్తున్నారు. ఇటీవల ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి ఆ భవనాన్ని వారం రోజుల్లో ప్రారంభించకుంటే తాము ఆక్రమించుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో భవన ప్రారంభం వివాదం చర్చనీయాంశంగా మారింది. కాగా సమీకృత మార్కెట్ భవన సముదాయాన్ని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రవీందర్ తెలిపారు.

# 'మెగా జాబ్ మేళా' కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక )** జనవరి 30యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..ప్రపంచంలో అన్ని దేశాలకేల్లా ఎక్కువ మంది యువత భారత దేశంలో ఉందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చింది ఈరోజు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. మీ అందరికీ ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా ఆలేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వారి కళాశాల గురించి




తెలిపిన సమస్యలల్లో బస్సు సౌకర్యం,అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని,అదేవిధంగా ఆరో ప్లాంట్ అతి తొందరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# కొనుగోళ్లలో జాప్యం..దళారుల ఇష్టారాజ్యం!



జనగామ:ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులకు కొనుగోలు ప్రక్రియలోఎదురు చూపులు తప్పడం లేదు. వరి కోతలు పూర్తయి, ధాన్యాన్ని ఆరబోసి అమ్మకాలకు సిద్ధం చేసినా, క్రయవిక్రయాలు ఎప్పుడు జరుగుతాయోనని రైతులు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో 30 శాతం మాత్రమే ప్రారంభం కావడంతో, అన్నదాతలు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. జిల్లాలో సాగు పరిస్థితులు ఇలా..: రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పోలిస్తే జనగామలో వాతావరణ, వనరుల దృష్ట్యా విభిన్నమైన సాగు కొనసాగుతోంది. ఇతర జిల్లాలతో పోలిస్తే 30-45 రోజుల ముందస్తుగానే సాగు పనులు ప్రారంభమవు తాయి. దీంతో వరి కోతలు సెప్టెంబరు చివరి నుంచే ప్రారంభం కావడంతో ధాన్యం దిగుబడి వస్తోంది. అధికారులు ఇందుకు అనుగుణంగా కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించకపోవడంతో ప్రైవేటులో దళారులు తక్కువకే కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో వానాకాలంలో 2.06 లక్షల ఎకరాల్లో సన్న, దొడ్డు రకాల వరి సాగు కాగా 4.20 లక్షల మె.ట ధాన్యం దిగుబడి రానుందని అధికారులు అంచనా. ఇందుకు తగ్గట్లుగానే కేంద్రాల నిర్వహణ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నా, క్షేత్ర స్థాయిలో మాత్రం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా సాగుతున్నాయి.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి

## తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి: షేక్ జానీ

తెలంగాణ పత్రిక జనవరి 30.తుంగతుర్తి పట్టణంలో ఆర్య వైశ్యులు గాంధీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. తుంగతుర్తి మండలంలో మహాత్మా గాంధీ వర్ధంతిని ఆర్యవైశ్యులు వాసవి క్లబ్ సభ్యులు మహాత్మా గాంధీ కి జోహార్లు అర్పించారు వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా నాయకులు తాడికొండ సీతయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం కోసం అహర్నిశలు కృషి చేసి స్వాతంత్ర సమరయోధునిగా దేశానికి ఎన్నో సేవలు చేసి అమరులయ్యారు వారి త్యాగ ఫలమే మన దేశ స్వతంత్రం. మన దేశ స్వతంత్రం కోసం ఉప్పు సత్యాగ్రహాన్ని కూడా స్థాపించి ఆనాడు ఎన్నో ఉద్యమాలతో స్వాతంత్రం తెచ్చిన యోధులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా నాయకులు బండారు దయాకర్,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగడ్డ



శ్రీను, సంతోష్, ఈగ నాగన్న, వెంకన్న,తల్లాడ కేదారి, శ్రీహరి, సత్యనారాయణ, టి సోమన్న, ఓరుగంటి సుభాష్, రాజేంద్రప్రసాద్, బండారు నాగన్న, పలువురు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు